Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 57 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 23-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

## కోహ్లీ 100 నాటౌట్...

## పాక్ పై భారత్ చిరస్మరణీయ విజయం




- ఐసీసీ ఈవెంట్లలో పాక్ పై ఆధిపత్యాన్ని నిలుపుకున్న భారత్
- ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో ఘనవిజయం
- 6 వికెట్ల తేడాతో పాక్ ను ఓడించిన టీమిండియా
- 111 బంతుల్లో 100 పరుగులు చేసిన కోహ్లీ
- రాణించిన శ్రేయాస్ అయ్యర్, శుభ్ మన్ గిల్

**దుబాయ్ :** ఐసీసీ మేజర్ ఈవెంట్లలో పాకిస్థాన్ పై తన ఆధిపత్యాన్ని భారత్ మరోసారి ఘనంగా చాటుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-ఏలో నేడు జరిగిన లీగ్ మ్యాచ్ లో భారత్ చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించిన వేళ... టీమిండియా 6 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది. దుబాయ్‌లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాక్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్లు విజృంభించడంతో పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం, 242 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియా సునాయాసంగా విజయాన్ని అందుకుంది. కేవలం 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో 244 పరుగులు చేసింది.

## వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించండి..

## ఊబకాయంపై ప్రధాని మోదీ ఆందోళన



**న్యూఢిల్లీ:** ఊబకాయం సమస్యపై అంతా దృష్టి పెట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఊబకాయం కారణమవుతోందని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చంటూ పేర్కొన్నారు. దేశంలో తలెత్తుతున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఊబకాయం (స్థూలకాయం) అని.. దీనిపై ఇప్పటినుంచి అందరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ సూచించారు. ఊబకాయం సమస్యపై అంతా దృష్టి పెట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఊబకాయం కారణమవుతోందని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చంటూ పేర్కొన్నారు. దేశంలో తలెత్తుతున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఊబకాయం (స్థూలకాయం) అని.. దీనిపై ఇప్పటినుంచి అందరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ సూచించారు. దీనికోసం ప్రతి నెల వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని.. వంట నూనె కొనుగోలు చేసే సమయంలో 10 శాతం తక్కువగా కొనుగోలు చేయాలని మోదీ సూచించారు. ఆల్ ఇండియా రేడియో నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' (Mann Ki Baat 119th Episode) తాజా ఎపిసోడ్‌లో.. ప్రధాని మోదీ ఊబకాయం గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.. ఈ సందర్భంగా

మిగతా 2లో

## ఎరువుల కొరత కేంద్రం పాపం.!



2లో

- కేంద్రం నుంచి తగ్గిన ఎరువుల సరఫరా
- 8.54 లక్షల మెట్రిక్ టన్నలకు గాను 6.73 లక్షల సరఫరా
- సాంకేతిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రామగుండం ఫెర్టిలైజర్స్ ప్లాంట్
- 25 రోజుల పాటు నిలిచిన యూరియా ఉత్పత్తి

## అప్పుడు రేవంత్ రెడ్డి బిజెపిలో చేరుతారు: కెటిఆర్




2

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం...

## ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది



2

- నిన్న ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 14వ కి.మీ వద్ద ప్రమాదం
- కూలిన టన్నెల్ పైకప్పు... చిక్కుకుపోయిన 8 మంది
- ముమ్మరంగా సహాయక చర్యలు... అయినా కనిపించని పురోగతి
- ఆ ఎనిమిది ఇంకా సజీవంగానే ఉన్నారా? అంటూ సందేహాలు




## భారత్‌లో 7 ప్రాజెక్టులకు యుఎస్ ఎయిడ్ నిధులు

- అవి 'వోటర్ల సంఖ్య పెంపుదల'తో సంబంధం లేనివి
- ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక

**న్యూఢిల్లీ :** భారతీయ ఎన్నికలపై ప్రభావంలో యుఎస్ ఎయిడ్ పాత్ర ఉందనే ఆరోపణలతో రాజకీయ వివాదం రేగుతున్న నేపథ్యంలో ఆ సంస్థ 202324లో 750 మిలియన్ డాలర్లు విలువ మేరకు ఏడు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తాజా వార్షిక నివేదిక వెల్లడించింది. 202324కు సంబంధించిన ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం, 'ప్రస్తుతం భారత ప్రభుత్వంతో భాగస్వామ్యంలో యుఎస్ ఎయిడ్ మొత్తం 750 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో ఏడు ప్రాజెక్టులను అమలు చేస్తోంది'. 202324 ఆర్థిక సంవత్సరం కోసం ఏడు ప్రాజెక్టుల కింద యుఎస్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎస్ ఎయిడ్) మొత్తం రూ. 97 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 825 కోట్లు) మేరకు బాధ్యత తీసుకుందని ఆ నివేదిక తెలియజేసింది. ద్వైపాక్షిక ఆర్థిక సహాయ పథకాలకు సంబంధించిన నోడల్ విభాగమైన ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఆ నివేదికలో 202324లో నిధులు సమకూర్చిన ప్రాజెక్టుల వివరాలు కూడా పంచుకున్నది. ఆ సంవత్సరం వోటర్ల సంఖ్య పెంపుదల కోసం ఏవిధమైన నిధులూ సమకూర్చలేదు. కానీ వ్యవసాయ, ఆహార భద్రత కార్యక్రమం, నీరు, పారిశుద్ధం, హైజీన్ (వాష్), పునర్వినియోగ ఇంధన శక్తి, విపత్తు నిర్వహణ, ఆరోగ్య రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేశారు.

ఎలాన్ మస్క్ సారథ్యంలోని డోజ్ (ప్రభుత్వ సామర్థ విభాగం) తాము 'వోటర్ల సంఖ్య' పెంపుదల కోసం భారత్‌కు 21 మిలియన్ డాలర్ల గ్రాంట్‌ను రద్దు చేశామని ప్రకటించిన తరువాత ఈ నెల ప్రథమార్ధంలో రాజకీయ వివాదం రేగింది.

## వరి వద్దంటే.. కాంగ్రెస్ కూడ వద్దు..

- కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్




**హైదరాబాద్ :** తెలంగాణలో వరిపంట వేయొద్దని కాంగ్రెస్ చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ వచ్చిన బండి సంజయ్ వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ ఓటర్లతో సమావేశమయ్యారు. వర్షాలు పుష్కలంగా పడి నదుల్లో నీళ్లున్నా... కాంగ్రెస్ చేతగానితనం వల్ల ఆ..నీళ్లు వాడుకోలేకపోయారని మండిపడ్డారు. క్రిష్ణా నీటిని ఏపీకి కట్టబెట్టడంవల్ల దక్షిణ తెలంగాణ, కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేయడంవల్ల నీళ్లు లేక ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతోందన్నారు. కాంగ్రెస్ వల్ల

మిగతా 2లో

## కాంగ్రెస్ అభయ హస్తం... మొండి హస్తంలా మారింది: కిషన్ రెడ్డి

- తెలంగాణ సర్కారుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు
- రోజుకో ప్రకటన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని వ్యాఖ్యలు
- 14 నెలలకే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారని వెల్లడి



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ అభయ హస్తం... మొండి హస్తంలా మారిందని అన్నారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని ఆరోపించారు. నిరుద్యోగులు, టీచర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకో ప్రకటన తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. "రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించే పరిస్థితి కనిపించడం లేదు. కేవలం 14 నెలల పాలనలోనే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా అని తెలంగాణ ప్రజలంతా ఎదురుచూస్తున్నారు" అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించండి..

# ఊబకాయంపై ప్రధాని మోదీ ఆందోళన

ఒక పరిశోధనను ఉదహరించారు.. నేడు ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి కేసులు రెట్టింపు అయ్యాయని అన్నారు. “పిల్లలలో ఊబకాయం సమస్య నాలుగు రెట్లు పెరగడం మరింత ఆందోళన కలిగించే విషయం” అని ఆయన అన్నారు. %ఔనూ% డేటా ప్రకారం, 2022లో, ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారని.. వివరించారు. ఈ క్రమంలో ప్రతి నెలా ఆహారంలో 10 శాతం తక్కువ నూనెను ఉపయోగించాలని సూచించారు. ఇది సవాలుగా తీసుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారా.. వారు మరో 10 మందికి ఇలాంటి సవాలు విసరగలరంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒలింపిక్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా, బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్ సహా మరికొందరు ప్రముఖుల ఆడియో సందేశాలను కూడా ప్రధానమంత్రి వినిపించారు.. ఊబకాయాన్ని తగ్గించడానికి లేదా నివారించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు.

“ఆహారంలో నూనెను తక్కువగా ఉపయోగించడం.. ఊబకాయంతో పోరాడటం అనేది కేవలం వ్యక్తిగత ఎంపిక మాత్రమే కాదు.. కుటుంబం పట్ల మన బాధ్యత కూడా” అని ప్రధాని మోదీ అన్నారు. ఆహారంలో నూనెను అధికంగా వాడటం వల్ల గుండె జబ్బులు, మధుమేహం, అధిక ఒత్తిడి వంటి అనేక వ్యాధులు వస్తాయి. మన ఆహారపు అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా, మన భవిష్యత్తును బలంగా, ఆరోగ్యంగా, వ్యాధి రహితంగా మార్చుకోవచ్చు%ౖ% అంటూ మోదీ సూచించారు.

**కార్బోహైడ్రేట్ల వాడకాన్ని తగ్గించండి..**

దేశంలోని ప్రఖ్యాత డాక్టర్ దేవి శెట్టి మాట్లాడుతూ.. దేశంలోని తీవ్రమైన ఆరోగ్య సమస్యలలో స్థూలకాయం ఒకటి. భారతదేశ యువత కూడా ఇప్పుడు దీనికి బలైపోతున్నారు. దీని వెనుక ప్రధాన కారణం ఒకరి జీవనశైలిలో చెడు ఆహారపు అలవాట్లను చేర్చడమేనని ఆయన అన్నారు. కార్బోహైడ్రేట్లను అధికంగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుందని ఆయన అన్నారు.

మీ ఆహారంలో బియ్యం, బ్రెడ్, చక్కెరను అధిక మొత్తంలో తీసుకోవడం.. దీనితో పాటు, ఆహారంలో అధిక నూనె వాడటం వల్ల కూడా ఊబకాయం సమస్య వస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, బిపి, ఫ్యాటీ లివర్ వంటి తీవ్రమైన వ్యాధులు తలెత్తుతాయి. దీనికోసం, అందరు యువత తమ ఆహారాన్ని నియంత్రించుకోవాలి.. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.. అని సూచించారు.

# ఎరువుల కొరత కేంద్రం పాపం !

**హైదరాబాద్:** రైతన్నలు ఎరువుల కోసం తండ్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ మేరకు ఎరువులు అందుబాటులో లేవు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన మేరకు ఎరువుల సరఫరా కాకపోవడమే ఇందుకు కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అవసరాల మేరకు ఎరువులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించకపోగా ఆశించిన ఎరువుల సరఫరాలో నిరాశే ఎదురవుతున్నది. ఎరువుల కోసం రైతులు క్యూ కడుతున్నారు. సకాలంలో ఎరువులు అందక పంట దిగుబడులపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వెంటాడుతున్న కొరత తీవ్రత..**

రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన ఎరువుల కేటాయింపులు తగ్గుముఖం పట్టడం ప్రస్తుత కొరతకు కారణమని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

వాస్తవానికి కేంద్రం నుంచి అక్టోబర్ ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు కేంద్రం నుంచి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు ఇచ్చింది. అయితే కేవలం 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం నుంచి సరఫరా అయ్యింది.

**తగ్గిన రామగుండం ఉత్పత్తి...**

కేంద్రం నుంచి ఎరువుల దిగుబడి తగ్గుముఖం పట్టడానికి రాష్ట్రంలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారం ఉత్పత్తి గత పది నెలలుగా గణనీయంగా తగ్గడమే ప్రధాన కారణమనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. కేంద్రం నిర్లక్షం కారణంగా రామగుండం ఫెర్టిలైజర్స్ తరచుగా సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల తరచుగా ప్లాంట్ షట్ డౌన్ అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. గ్యాస్ పైప్ లైన్ల లీకేజీల వల్ల దాదాపు నెల రోజుల పాటు రామగుండం ఫెర్టిలైజర్స్ ప్లాంట్ షట్ డౌన్ చేసినట్లు తెలిసింది. గ్యాస్ లీకేజి సమస్య కారణంగా ఎరువుల ఉత్పత్తికి అంతరాయం కలిగి ప్లాంట్ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం చేరుకోలేకపోతున్నట్లు తెలుస్తున్నది.

**వినతులు పట్టించుకోని కేంద్రం...**

ఎరువుల కొరతపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తరచూ విజ్ఞప్తి చేస్తోంది. సీజన్ ఆరంభములో కేంద్రం దృష్టికి తీసుకువెళ్లగా రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం భరోసా ఇస్తూ వస్తున్నది. అయినప్పటికీ ప్రస్తుత ఫిబ్రవరి నెలలోనే రావాల్సిన ఎరువుల కోటాలో 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా సరఫరా కావడం గమనార్హం.

# అప్పుడు రేవంత్ రెడ్డి బిజెపిలో చేరుతారు: కెటిఆర్

- కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికిబిజెపి రక్షణ కవచంగా నిలిచింది
- గతంలో కాళేశ్వరం ప్రమాదంపైన అఘామేగాలపై స్పందించిన కేంద్రం..సుంకిశాల,ఎస్ఎల్‌బిసి
- టన్నెల్ ప్రమాదంపై స్పందించడం లేదు - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సరైన సమయంలో రేవంత్ రెడ్డి బిజెపిలో చేరతారు
- ఆ హామీ వల్లనే కేంద్రం అయనను కాపాడుతుంది - అనుమానం వ్యక్తం చేసిన కెటిఆర్

**హైదరాబాద్ :** ఢిల్లీలోని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా నిలబడుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డిని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి ఎందుకు కాపాడుతుందో అన్న అంశం మిలియన్ డాలర్ ప్రశ్నగా మారిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సరైన సమయంలో బిజెపిలో చేరుతానని హామీ ఇచ్చి లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లనే తెలంగాణ కేంద్ర మంత్రులతో సహా మొత్తం బిజెపి నాయకులు రేవంత్ రెడ్డిని కాపాడుతూ రక్షణ కవచంగా నిలుస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఢిల్లీలో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్ని రకాల రక్షణలను కల్పిస్తూ కాపుకాస్తుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దాదాపు 15 నెలల కాలంలో ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అనేక స్కామ్‌లకు పాల్పడుతున్నా, కేంద్ర ప్రభుత్వం కనీసం ఇప్పటిదాకా స్పందించలేదని అన్నారు. ఒకప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదంపైన ఆగమేఘాల మీద స్పందించి కేంద్ర ప్రభుత్వ సంస్థలను రంగంలోకి దించి, విచారణల పేరుతో వేధింపులకు పాల్పడిన బిజెపి ప్రభుత్వం ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సుంకిశాల ప్రాజెక్టులో రిటైనింగ్ వాల్ కూలిన ప్రమాదంతో పాటు తాజాగా ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన పెను ప్రమాదాలపైన కనీసం స్పందించడం లేదని చెప్పారు.

గతంలో ఎన్‌డిఎస్ఎ, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలు కేంద్రం ఆదేశాల మేరకు స్పందించిన విధంగానే కనీసం జరిగిన ప్రమాదాలపైన విచారణ చేసి, కారణాలు కనుక్కొని ప్రజలకి వివరిస్తాయా..లేదా..?.. ఎప్పటిలాగానే ఇక్కడి కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కాపాడేందుకు ప్రయత్నం చేస్తాయా..? అన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

**సాక్ష్యాదారాలతో ఫిర్యాదు చేసినా కేంద్రం మౌనం వహిస్తున్నది**

దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బిజెపిపైన విమర్శలు చేస్తూ పోరాటం చేస్తున్నానని చెప్పుకొని తిరుగుతుంటే, ఆశ్చర్యంగా ఇక్కడ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి పనిచేస్తున్న విషయం అనేకసార్లు స్పష్టమైందని కెటిఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం యొక్క 1337 కోట్ల కేంద్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ నిధులను రేవంత్ రెడ్డి తన సొంత బావమరిదికి అప్పనంగా కట్టబెట్టి, అమృత్ పథకంలో చేసిన స్కాం తాలూకు పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి స్వయంగా వెళ్లి అందజేశామని, అయితే సాక్ష్యాలు అందించినా.. ఇప్పటిదాకా కనీసం కేంద్రం స్పందించకుండా రేవంత్ రెడ్డిని కాపాడుతుందని ఆరోపించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ నిర్మాణరంగ సంస్థల నుంచి చదరపు అడుగుకి 150 రూపాయల చొప్పున రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఆర్ఆర్ టాక్స్ పేరిట పన్నును వసూలు చేస్తుందని చెప్పిన అంశం పైన ఇప్పటిదాకా బిజెపి ఒక్క మాట కూడా మాట్లాడలేదు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రి పొంగులేటిపైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేసి, భారీగా నగదుతో పాటు ఆస్తులను గుర్తించినట్లుగా వార్తలు వచ్చి ఐదు నెలలు దాటిన ఇప్పటిదాకా కనీసం ప్రకటన కూడా చేయలేదు అన్నారు. తాను చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అవినీతి పైన, అరాచకాల పైన వెంటనే స్పందించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఎండోమెంట్ భూములు వేరే రాష్ట్రాల్లో..?

- 4 రాష్ట్రాల్లో సుమారుగా 6 వేల ఎకరాల భూములు
- దేవాదాయ శాఖ రికార్డుల్లో నమోదు
- త్వరలో ఆయా భూముల్లో సోలార్ ఫలకలు
- ఆలయాల భూముల రక్షణ కోసం దేవాదాయ శాఖ పకడ్బందీ చర్యలు
- భూములకు జియోట్యాగింగ్, టాస్క్‌ఫోర్స్ టీంల ఏర్పాటు



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధితో పాటు వాటి పరిధిలోని భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ఆలయ భూముల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయడంతోపాటు జియోట్యా గింగ్ చేపడుతోంది. అయితే, భూములు తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతుండటంతో దేవాదాయ శాఖ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే దీనిపై ఆ శాఖ అధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపారు. అందులో 25 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలోఉన్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో భూములు యథేచ్ఛగా ఆక్రమణకు గురయ్యాయి. ఇందులో భాగంగానే భూములను జియో ట్యాగింగ్ చేస్తూనే మరోవైపు టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రతి జిల్లాకు టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రస్థాయిలో భూములపై అవగాహన ఉన్నవారితో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో, జిల్లాలో రెండు వేర్వేరుగా ఈ టీమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

**ఎపి, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల పరిధిలో తెలంగాణ ఎండోమెంట్ భూములు**

ఇప్పటికే మనరాష్ట్రంతో పాటు వేరే రాష్ట్రాల్లోనూ తెలంగాణ దేవాదాయ శాఖకు చెందిన భూములు భారీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాల పరిధిలో మొత్తం 91,827 ఎకరాల భూమి ఉండగా, అందులో 25 వేల ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు దేవాదాయ శాఖ గుర్తించింది. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలో ఉన్నట్లుగా ఆ శాఖ అధికారులు నివేదిక రూపొందించారు.

ఎపి, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల పరిధిలో తెలంగాణ దేవాదాయ శాఖకు సంబంధించిన 6 వేల ఎకరాల భూములు ఉన్నట్లు ఎండోమెంట్ రికార్డుల్లో నమోదయ్యింది. ఈ 6 వేల ఎకరాల్లోనూ 3 వేల ఎకరాలకు పైగా భూములు మఠాలకు సంబంధించినవని. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి 1,052.07 ఎకరాల భూమి ఉంది.

ఈ భూములు ఎపిలోని గుంటూరు, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో ఉన్నాయని దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు. జనగామ జిల్లా లింగాల ఘన్‌పూర్‌లోని రామచంద్రస్వామి ఆలయానికి 12.19 ఎకరాల భూమి ఉండగా అది ఎపిలోని గుంటూరు జిల్లా వట్టి చెరుకు మండలం కొర్నెపాడు గ్రామంలో ఉన్నట్లు ఎండోమెంట్ రికార్డుల్లో ఉంది. వరంగల్ పరిధిలోని రంగశాయిపేట సీతారామచంద్రస్వామి ఆలయానికి 8 ఎకరాల భూమి ఉండగా ఆ భూమి ఎపిలోని కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో ఉన్నట్లు తేలింది. మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ బాల బ్రహ్మేశ్వరస్వామి అన్నదాన సత్రానికి 20.17 ఎకరాలు ఉండగా ఆ భూములు ఎపిలోని కర్నూల్ జిల్లా జి.సింగవరం పరిధి కల్లూరు గ్రామంలో ఉన్నట్లుగా దేవాదాయ శాఖ రికార్డుల్లో నమోదయ్యింది.

**సీతారాంభాగ్ సీతారామచంద్రస్వామి భూములు మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో...**

నారాయణపేట జిల్లా నేరేడ్గం మండలం మగనూరులోని సిద్ధిలింగేశ్వరస్వామి ఆలయానికి 1,137 ఎకరాల దేవాదాయ భూమి ఉండగా ఆ భూమి కర్ణాటక రాష్ట్రంలో ఉంది. ఆదిలాబాద్ శ్రీరామచంద్ర గోపాల కృష్ణమఠానికి మొత్తం 1,280.38 ఎకరాల భూమి ఉండగా ఆ భూమి మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా ఖేలాపూర్ తాలుకా గోప్కి గ్రామంలో ఉన్నట్లు రికార్డుల్లో నమోదయ్యింది. హైదరాబాద్ ఆసిఫ్‌నగర్ మల్లేపల్లిలోని సీతారాంభాగ్ సీతారామచంద్రస్వామి ఆలయానికి 2,492.17 ఎకరాల దేవాదాయ భూమి ఉండగా అది కూడా మహారాష్ట్రలోని అమరావతి, రాజస్థాన్ రాష్ట్రం పుష్కర్లో ఉన్నట్టు రికార్డుల్లో గుర్తించారు. నాలుగు రాష్ట్రాల్లో తెలంగాణ ఎండోమెంట్‌కు 6,018 వేల ఎకరాల భూమి ఉండగా, ఒక్క మహారాష్ట్రలోనే 3,709.55 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత కర్ణాటకలో 1,137 ఎకరాలు, ఎపిలో 1,092.43 ఎకరాల భూమి ఉన్నట్లు తేలింది.

**సరిహద్దులు, నక్షలు లేవు...**

అయితే ఈ భూములకు సరైన సరిహద్దులు, నక్ష వంటివి లేవు. దీంతో చాలా వరకు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ భూములను ఎలా స్వాధీనం చేసుకోవాలన్న దానిపై ప్రభుత్వం సందిగ్ధంలో పడింది. ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవటమా..? లేక అమ్మకానికి పెట్టి వచ్చిన ఆదాయంతో తెలంగాణలోని ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చలు జరుగుతున్నాయి.

ఒకవేళ అమ్మకానికి ఇబ్బందులు ఏర్పడితే వాటికి రక్షణ గోడలు ఏర్పాటు చేసి, ఫెన్సింగ్ వేయాలని దేవాదాయ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆయా భూములకు సంబంధించి ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు జియోట్యా గింగ్ చేయాలని దేవాదాయ శాఖ నిర్ణయించినట్టుగా సమాచారం. దీంతోపాటు ఆయా భూముల్లో సోలార్ ఫలకలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను విక్రయించి వచ్చిన సొమ్ముతో ఆలయాలను అభివృద్ధి చేయాలని దేవాదాయ శాఖ భావిస్తున్నట్టుగా తెలిసింది.

# కోహ్లీ 100 నాటౌట్....

## పాక్ పై భారత్

## చిరస్మరణీయ విజయం

టీమిండియా ఇన్నింగ్స్ కు వెన్నెముకలా నిలిచిన కోహ్లీ 111 బంతుల్లో సరిగ్గా 100 పరుగులు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు ఉన్నాయి. విన్నింగ్ షాట్ ఫోర్ కొట్టిన కోహ్లీ అటు సెంచరీ పూర్తి చేసుకోవడమే కాకుండా, ఇటు జట్టుకు విజయాన్ని అందించాడు. కోహ్లీకిది వన్డేల్లో 51వ సెంచరీ కాగా, పాకిస్థాన్ పై నాలుగోది.

అంతకుముందు, కెప్టెన్ రోహిత్ శర్మ 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ తో 20 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 46, శ్రేయాస్ అయ్యర్ 56 పరుగులు చేశారు. హార్దిక్ పాండ్యా 8 పరుగులకే వెనుదిరిగినా... అక్షర్ పటేల్ (3 నాటౌట్) తో కలిసి కోహ్లీ మిగతా పని పూర్తి చేశాడు. పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది 2, అబ్రార్ అహ్మద్ 1, కుష్ దిల్ షా 1 వికెట్ తీశారు.

ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశలో టీమిండియాకు ఇది వరుసగా రెండో విజయం కాగా... పాకిస్థాన్ కు వరుసగా రెండో ఓటమి. ఈ ఓటమితో పాక్ సెమీస్ అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి. గ్రూప్-ఏలో తాను ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలతో టీమిండియా టాప్ లో ఉంది. పాక్ అట్టడుగున ఉంది. రెండో స్థానంలో న్యూజిలాండ్, మూడో స్థానంలో బంగ్లాదేశ్ ఉన్నాయి. టీమిండియా తన చివరి లీగ్ మ్యాచ్ ను న్యూజిలాండ్ తో మార్చి 2న ఆడనుంది.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం...

## ఇంకా బయటపడని

## ఆ ఎనిమిది మంది

**నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనుల్లో నిన్న ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టన్నెల్ లోని 14వ కిలోమీటరు వద్ద పైకప్పు కూలిపోవడంతో 8 మంది చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉండగా... వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సాయంత్రానికి కూడా, టన్నెల్ లో వారి పరిస్థితి ఏమిటన్నది తెలియరాలేదు. వారు సజీవంగానే ఉన్నారా? అనే సందేహాలు కూడా వెలువడుతున్నాయి.

కాగా, టన్నెల్ లో 14వ కిలోమీటరు వద్ద 100 మీటర్ల మేర భారీగా బురద ఉన్నట్టు గుర్తించారు. టన్నెల్ లో బురదను దాటి వెళ్లేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫిషింగ్ బోటు, టైర్లు, చెక్కబల్లలు వేసి... వాటి మీదుగా బురదను దాటి వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 100 మీటర్ల మేర ఉన్న బురదను దాటి వెళితేనే ప్రమాద స్థలికి చేరుకుంటారు.

ఇప్పటివరకు సొరంగ మార్గంలో 13.5వ కిలోమీటరు వరకు రెస్క్యూ టీమ్ లు వెళ్లగలిగాయి. మరో అర కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీరు, బురద అడ్డంకిగా మారాయి.

# వరి వద్దంటే..

# కాంగ్రెస్ కూడ వద్దు..

నష్టపోతున్న రాష్ట్ర రైతులంతా.. వరి పంట వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తమకొద్దు అని నినదిస్తున్నారని చెప్పారు. మేధావులైన గ్రాడ్యుయేట్, టీచర్ ఓట్లర్లంతా ప్రజలు పడుతున్న బాధలను అర్థం చేసుకుని కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కు దొరకక బయటి నుండి అరువు తెచ్చుకున్న వ్యక్తిని పోటీలో నిలిపింది. మరో ఇండిపెండెంట్ అభ్యర్థిని కూడా బరిలో దించింది. ఎవరు గెలిచినా కాంగ్రెస్ లోకి తీసుకుంటారు.

కాబట్టి ఓటేసే ముందు టీచర్లు, ఉద్యోగ, పట్టభద్ర ఓటర్లను కోరేదొక్కటే. గ్రాడ్యుయేట్, టీచర్స్, ఎంప్లాయీస్ పక్షాన శాసనమండలిలో గళం విన్పించడంతోపాటు ఆయా సమస్యలపై పోరాడే పార్టీలను మాత్రమే గెలిపించాలని కోరుతున్నా. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ అభ్యర్థిగా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి.

ఎండాకాలం ఇంకా స్టార్ట్ కాలేదు. అప్పుడే రెండో పంటకు వరి వేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెబుతోంది. వరి పంట వేయొద్దంటే మరి ఏ పంట వేయాలి? గంజాయి ఏమైనా పండించాలా?... ఏ పంట వేయాలనే దానిపై ప్రణాళిక ఉందా? అదేమీ లేకుండా వరి వేయొద్దంటే ఎట్లా? అట్లయితే కాంగ్రెస్ పార్టీ కూడా రైతులకొద్దు. ఇప్పటికే రైతులు అల్లాడుతున్నరు. పంట వేస్తే చేతికొచ్చేదాకా తిప్పలు పడుతున్నరు. ఇంత టెన్షన్ లో ఉన్న రైతులను వరి పంట వేయొద్దంటే ఎట్లా? నీళ్లు లేవని చెప్పడం బాధేస్తోంది. రాష్ట్రంలో ఈసారి పుష్కలంగా వర్షాలు కురిసినయ్. నదులన్నీ నిండా కళకళలాడినయ్. అట్లాంటప్పుడు సరైన ప్లాన్ తో రెండు పంటలకు నీరివ్వాల్సింది పోయి... నీళ్లులేవని చెప్పడమేంది? నీళ్లు లేవని చెప్పడం కాంగ్రెస్ చేతగానితనమే. క్రిష్ణా నదిలో పుష్కలంగా నీళ్లుంటే.. అప్పనంగా ఏపీకి కట్టబెట్టిర్రు. ఆనాడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి అదే పనిచేస్తున్నరు. ఇంకా నీళ్లు దోచి పెడుతూనే ఉన్నరు. ఇగ గోదావరి విషయానికొస్తే... కాళేశ్వరం ప్రాజెక్టును 50 శాతం కేసీఆర్ నాశనం చేస్తే... మిగిలిన 50 శాతం కాంగ్రెసోళ్లు చేస్తున్నరు. పంపులతో నీళ్లు తోడే అవకాశం లేకుండా చేశారు. వీళ్లవల్ల అటు దక్షిణ తెలంగాణ, ఇటు ఉత్తర తెలంగాణ నీళ్ళు లేక ఎడారిగా మారుతోంది.

ఎండాకాలం రానేలేదు. ఇప్పటికే వేసిన వరి పైరు ఎండిపోయింది. దాదాపు 7 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఇగ ఎండాకాలమొస్తే... పరిస్థితి ఎట్లుంటుదో అర్థం కాలేదు... అటు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండబెడుతూ, ఇటు వరి వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ సర్కార్ కు బుద్ది చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. యూరియా అందక ఇబ్బంది పడుతున్నారు. ఇదేందని అడిగితే యూరియా పుష్కలంగా ఉంది అని అధికారులు చెబుతున్నారు. పుష్కలంగా యూరియా ఉంటే రైతులు క్యూలో నిలబడి, ఆధార్ కార్డులు, చెప్పులు లైన్లో ఉంచుతూ, గంటల తరబడి వేచి చూస్తూ యూరియా స్టాక్ లేదని షాపుల యజమానులు చెబితే వెనుదిరిగి ఎందుకు పోతారు?

ఫీజు రీయింబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు గోస పడుతున్నరు. చిన్న చిన్న కాలేజీలు అడుక్కునే పరిస్థితి ఉంది. అప్పులు చేసి విద్యా సంస్థలు నడిపే దుస్తితి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ మొత్తాన్ని చెల్లిస్తామని చెప్పిన నాయకులు... అదికారంలోకి రాగానే హామీలకు గాలికొదిలేస్తున్నరు. 15 శాతం కమీషన్ ఇస్తే... ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని కొందరు కాంగ్రెస్ నేతలు చెప్పడం సిగ్గు చేటు...

ప్రజల కోసం కొట్లాడింది బీజేపీ. లాఠీదెబ్బలు తిన్నది బీజేపీ. రక్తం చిందించి కాళ్లు చేతులు విరగ్గొట్టుకుంది బీజేపీ. ప్రజల కోసం పోరాడిన బీజేపీని కాదని, ఏనాడూ ఒక్క ఉద్యమం కూడా చేయని కాంగ్రెస్ కు ఓటేయడం వల్ల ఏం ఒరిగిందో ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్ మోసాలతో అల్లాడుతున్న ప్రజల బాధలను, బీజేపీ కార్యకర్తల పోరాటాలను ఒక్కసారి గుర్తు చేసుకోండి. ఆసరా పెన్షన్ల పెంపు లేదు. రైతు భరోసా లేదు. రుణమాఫీ అరకొరే చేశారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు. టీచర్ల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నయ్. విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. చాక్ పీసులు కొనడానికి కూడా డబ్బుల్లేవ్. ఆఖరిరి ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇవ్వకుండా వేధిస్తోంది. గతేడాది 8 వేల మంది రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలి. పైసల్లేవంటున్నరు. డబ్బులిచ్చే పరిస్థితి లేక ఉద్యోగుల వయోపరిమితిని 65 ఏళ్లు చేయబోతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే... ఆయా సమస్యలపై ముందుండి పోరాడే బాధ్యత మేం తీసుకుంటాం. నేను సూటిగా అడుగుతున్నా. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే 14 నెలల పాలనలో మీకు ఏమిచ్చింది? 6గ్యారంటీలను అమలు చేయలేదు. కొత్త రేషన్ కార్డు లేదు. ఒక్క ఇల్లు ఇయ్యలే. ఒక్క కొత్త పెన్షన్ ఇయ్యలే. ఒక్క సమస్యను పరిష్కరించలేదు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతున్నామని కాంగ్రెస్ కు తెలిసిపోయింది. ఏ సర్వే చూసినా విజయం బీజేపీదేనని తేల్చడంతో ఖంగుతిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తానే స్వయంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో దిగి పైసలు పంచేందుకు సిద్ధమైండు. రేవంత్ కాదు కదా... రాహుల్ గాంధీ వచ్చి ప్రచారం చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదు. బీజేపీ విజయం ఖాయమైందని సంజయ్ అన్నారు.

## లిస్ట్ లో పేరు ఉన్న గురుకుల ఎగ్జామ్ కు అనుమతించని అదికారులు.



CET2025 2010060932

Common entrance test for admission in Residential Educational Institutions for the academic year 2025-26

HALLTICKET

HALL TICKET NO 5252805000364

Applied For : 5th Class
Name of the Candidate : RAMAVATH MOUNIKA
Father's Name : RAMAVATH RAVINDER
Date of Birth : 23/10/2015
Parent Mobile Number : 9959252505
Caste : ST
Gender : Girl

| Test Date & Time | Test Center Name & Code number |
| --- | --- |
| 23-FEB-2025 (SUNDAY) & 11.00 AM TO 01.00 PM | 252805 & TGSWRS/JC(B) SHIVAREDDYPET,D RAMADEVI PRINCIPAL TGSWRS/JC(B) SHIVAREDDYPET AT ANANATHAGIRIPALLY BUGGA RAMESHWARAM TEMPLE ROAD VIKARABAD -501101 CELL NO: 7995010645 & 9502745455 |

Convenor

Verification code(for office use only) : 510201322390600102

అభ్యర్థులకు ముఖ్య సూచనలు:



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.** ఆదివారంగురుకుల ఎంట్రెన్స్ ఎగ్జామ్ కోసం ఎగ్జామ్ కు ప్రిపేర్ అయ్యి విద్యార్థిని తమ హాల్ టికెట్ను తీసుకొని తమకు కేటాయించిన ఎగ్జామ్స్ సెంటర్ కు వెళ్ళింది... తీరా చూస్తే లిస్టులో ఈ పేరు లేదు అని చెప్పి పంపించారు... ఇప్పుడు ఆ విద్యార్థి పరిస్థితి ఏంటి.....? వికారాబాద్ మునిసిపల్ పరిది అనంతగిరిపల్లి గురుకుల పాఠశాల లో జరిగింది.

ఈ తప్పిదం ఎవరిది అనుకోవాలి... అధికారుల దా, విద్యార్థిని తల్లిదండ్రులదా, విద్యార్థిని దా.....?

**నష్టపోయేది మాత్రం ఆ విద్యార్థిని.....?**

అధికారులు చేసిన తప్పుకు ఆ విద్యార్థిని ఎగ్జామ్ రాయకుండా వెను తిరగడం చూసి ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన తో మా పిల్లలు సీట్ సాధించడానికి కష్టపడి చదివి ఎగ్జామ్ రాయడానికి వస్తే తీరా చూస్తే సెంటర్లో మీ పేరు లేదు అని ఎగ్జామ్స్ సెంటర్ లోకి అనుమతించకపోవడంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... విషయము జిల్లా అధికారులు కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ .



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.శంకర్ పల్లి మండలం మోకిలా లోని పి ఆర్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన మల్శెట్పల్లి తండా రమేష్ నాయక్ గారి సోదరుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి . గడ్డం ప్రసాద్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు పుస్తె మెట్టెలు పంపిణీ ఏవిఆర్ ఫౌండేషన్



**సత్యమేవ జయతే/హత్నూర:**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలని కాసాల గ్రామానికి చెందిన చాకలి జయమ్మ,ఆముదయ్య, కుమార్తె వివాహానికి ఏ వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అందోల్ శరత్ చంద్ర, ఆదివారం నూతన వధువుకు పుస్తె మెట్టెలు అందించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ మా పూర్వీకుల జ్ఞాపకార్థం పుస్తే మెట్టెలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అంతేగాకుండా గ్రామంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేందర్ గౌడ్, సాకలి బాగయ్య, ఆశయ్య,అందోల్ ఆంజనేయులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**పాలకులు మారినా దళితుల బతుకులు మారట్లేదు**

**మార్చి 22న మెదక్ లో డిహెచ్ పిఎస్ జిల్లా మహాసభలు**

**సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి**



**సత్యమేవ జయతే:మెదక్** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని సీపీఐ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి విమర్శించారు.మార్చి 22న మెదక్ లోని టిఎన్జీవో భవన్ లో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పిఎస్ ) జిల్లా మూడో మహాసభలకు సంబందించిన కరపత్రాలను ఆదివారం మెదక్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రాజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76ఏండ్లు గడిచిన నేటికీ జిల్లా లో కులవివక్ష, అంటరానితం, రెండుగ్లాసుల పద్దతి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు బడ్జెట్ లో వాటాగా కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. దళితులు ఆర్థికంగా ఎదుగేందుకు ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.ప్రయివేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని అయన డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సామాజిక న్యాయం,కులనిర్మూలన కాగితాలకే పరిమితమైందని అయన వాపోయారు.దళితులను పాలకులు జెండాలు మోసే కూలీలుగా, ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని అయన విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఇతర సంక్షేమ పథకాల్లో దళితులకు ప్రత్యేకంగా వాటా కేటాయించాలని అయన డిమాండ్ చేశారు.దళితుల హక్కుల పరిరక్షణ కోసం దళిత హక్కుల పోరాట సమితి నిరంతరం ఉద్యమిస్తుందన్నారు.జిల్లా కేంద్రంలో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే పునరుద్దరించాలని అయన డిమాండ్ చేశారు. మెదక్ లో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం పాలకులు చర్యలు చేపట్టాలన్నారు.మార్చి 22న మెదక్ లోని టిఎన్జీవో భవన్ లో డిహెచ్పిఎస్ జిల్లా మూడవ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ముఖ్య అతిధిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యేసు రత్నం అనిల్ కుమార్ లు హాజరువుతున్నట్లు తెలిపారు. మహాసభలు విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమం లో దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు సంగమేశ్వర్, సంతోష, లక్ష్మణ్,కిషన్, గౌతమ్,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల గొంతుకగా పనిచేస్తా

**టీచర్ల గొంతుకగా పనిచేస్తా**

**ఎమ్మెల్సీ గా గెలిస్తే మహిళా టీచర్లకు ఎలక్ట్రిక్ వెహికిల్ ఫ్రీ**

**కార్పొరేట్, రియల్ వ్యాపారులకు ప్రభుత్వ టీచర్ల గోడు పట్టదు**

**డబ్బులకు లొంగి టీచర్ల ప్రతిష్ట దిగదార్చొవద్దు**

**టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి**





**సత్యమేవజయతే:మెదక్** ఉపాధ్యాయులు ఆశీర్వదించి శాసనమండలికి పంపిస్తే వారి గొంతుకగా పనిచేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ లో ఏర్పాటుచేసిన విలేకర్లతో మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తే మూడోస్థానంలో నిలిచానని, ఈ సారి కూడా ఆశీర్వదించాలని కోరారు.తనను ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఆరు నెలల్లో మహిళా టీచర్లందరికి ఫ్రీ గా ఎలక్ట్రిక్ వెహికిల్స్ అందజేస్తానని స్పష్టం చేశారు. కార్పొరేట్, రియల్ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ప్రధాన పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలుస్తున్నారని, వారికి ఓటేస్తే ఫోన్ కూడా ఎత్తే పరిస్థితి ఉండదన్నారు.అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ కు కామన్ స్కూల్ విధానం వర్తింపజేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, టీచర్ల ఇబ్బందులు కార్పొరేట్ శక్తులకు తెలియవన్నారు. ఉపాధ్యాయ లోకాన్ని సమాజం గమనిస్తుందని, డబ్బులు తీసుకోని ఓటేస్తే ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. లాభియింగ్ తో సమస్యలు పరిష్కరిస్తామని కొందరు అభ్యర్థులు చెబుతున్నారని, పోరాటాల తోనే హక్కులు సాదించుకోవచ్చునన్నారు. సీపీఎస్ సాధన కోసం తన టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా గురుకులాల్లో పనిచేసే టీచర్లకు రెండో శనివారం, ఆదివారం సాధారణ సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే టీచర్లకు ఏం చేస్తానో బాండ్ పేపర్ రాసిస్తున్నట్లు తెలిపారు. టీచర్లకు పోస్ట్ ద్వారా బాండ్ పేపర్లు పంపానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల గొంతునొక్కేందుకే కార్పొరేట్ పెట్టుబడులు వస్తున్నారని, టీచర్లంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. టీచర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు నవీన్, సాయిచరణ్ తదితరులు ఉన్నారు.

# నడిగడ్డలో పదివేల మందితో అంబేద్కర్ ఆలోచన పండుగ

**- వచ్చే ఏప్రిల్ 12వ తారీఖున అంబేద్కర్ ఆలోచన పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు ,అంబేద్కర్ గారికి ఘనమైన నివాళి, జోహార్లు అర్పించేందుకు, సన్నాధం కావాలి**

**- మాచర్ల ప్రకాష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు**



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల : మాచర్ల ప్రకాష్ గారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం జరిగే అంబేద్కర్ ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 12వ తారీఖున అంబేద్కర్ ఆలోచన పండుగ భారీ ర్యాలీ, సభ ఈసారి పదివేల మందితో జరుపుకునేందుకు సిద్ధపడాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ అన్నారు దళిత, బహుజనుల తరతరాల బానిసత్వం నుండి విముక్తి చేసి కోట్లమంది తలరాతలు మార్చి,స్వేచ్ఛ సమానత్వాన్ని, సంక్షేమాన్ని ప్రసాధించిన భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డా, భీమ్ రావ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని, ఆశయాలను తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ప్రతిఒక్కరు అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలని ప్రతి ఒక్కరికి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు గ్రామ గ్రామాన తిరిగి అంబేద్కర్ ఆశయాలను, ఆలోచన విధానాన్ని ప్రజలకు చేరవేస్తామని తెలియజేశారు పదివేల మందింటో జరిగే అంబేద్కర్ ఆలోచన పండుగకు భారీ ర్యాలీకి, సభకు సన్నాధం కావాలని విలేకరుల సమావేశంలో అన్నారు.



సత్యమేవ జయతే కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామ శివారులో ఎన్ హేచ్ 65 జాతీయ రహదారి నియర్ బై (భారత్ పెట్రోల్ పంప్ పెద్దపూర్ ప్రక్కన) న్యూ కింగ్స్ ఫ్యామిలీ దాబా ను మాజీ కౌన్సిలర్ షఫీ హఫీజ్ సాబ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. నిర్వాహకులు సయ్యద్ రహమత్ మాట్లాడుతూ నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ, టిఫిన్ గానీ, బెకర్స్, ప్రజలకు అందిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు గిర్మాపురం మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ , ప్రశాంత్ గౌడ్, రాజు, మధు, కంది మాజీ ఉప సర్పంచ్ ఖాజా ఖురేషి, మహబూబ్,మహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ సిరాజోద్దీన్, మహమ్మద్ రహీమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.సత్యమేవ జయతే కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామ శివారులో ఎన్ హేచ్ 65 జాతీయ రహదారి నియర్ బై (భారత్ పెట్రోల్ పంప్ పెద్దపూర్ ప్రక్కన) న్యూ కింగ్స్ ఫ్యామిలీ దాబా ను మాజీ కౌన్సిలర్ షఫీ హఫీజ్ సాబ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. నిర్వాహకులు సయ్యద్ రహమత్ మాట్లాడుతూ నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ, టిఫిన్ గానీ, బెకర్స్, ప్రజలకు అందిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు గిర్మాపురం మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ , ప్రశాంత్ గౌడ్, రాజు, మధు, కంది మాజీ ఉప సర్పంచ్ ఖాజా ఖురేషి, మహబూబ్,మహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ సిరాజోద్దీన్, మహమ్మద్ రహీమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

సోమవారం 24 ఫిబ్రవరి 2025

# దళితుల ను బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్ పార్టీ

## - రాష్ట్రంలో ఎక్కడ లేని రాజకీయ అణచివేత,కుల వివక్షత నారాయణఖేడ్ లో తీవ్రంగా ఉంది

**- ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ డిమాండ్.**



సత్యమేవ జయతే – నారాయణఖేడ్ నారాయణఖేడ్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ%శీ%లో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సి సామాజిక వర్గానికి రిజర్వు అయినా కారణంగానే ఏండ్లు గడుస్తున్నా భర్తీ చేయడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ ఆవేదన వ్యక్తం చేశారు . ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి లకు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వీళ్ళ పక్కన కూర్చోవడం వీరికి ఇష్టం లేదు.ఎస్సి కులాన్ని ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచాలనే కుల వివక్షత. నియోజకవర్గం లో దళితుల ను రాజకీయంగా అణచివేయడ%శీ% వివక్షత లో భాగమే కాబట్టి, దళితులపై కుల వివక్ష చూపిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే లపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర%శీ% లో అన్ని నియోజకవర్గలలో మార్కెట్ కమిటీ చైర్మన్ లను నియమిస్తే నారాయణఖేడ్ లో మాత్రం నియమించలేదు.జనాభా దమాషా ప్రకారం మాదిగ సామాజిక వర్గం జనాభా దాదాపు యాభై వేలు ఉన్నది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రాబోయే స్థానిక ఎన్నికలలో మాదిగల సత్తా కాంగ్రెస్ పార్టీ కి రుచి చూపిస్తామని అలిగే జీవన్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

# తెలంగాణలో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్.. ఎందుకో తెలుసా..?



సత్యమేవజయతే–హైదరాబాద్ హైదరాబాద్ : మందు బాబులకు బ్యాడ్ న్యూస్. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు వైన్ షాపులు మూసి ఉండనున్నాయి. మద్యం దుకాణాలతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా బంద్ కానున్నాయి. వరంగల్ %–% ఖమ్మం %–% నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ %–% నిజామాబాద్ %–% ఆదిలాబాద్ %–% కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. మెదక్ %–% నిజామాబాద్ %–% ఆదిలాబాద్ %–% కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి కూడా అదే రోజు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయనున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# నిజామాబాద్ జిల్లాలో దారుణం.. అక్కాచెల్లెళ్లపై సామూహిక లైంగిక దాడి

సత్యమేవ జయతే – నిజామాబాద్

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని దుబ్బాక ధనంబండ తండా అటవీ ప్రాంతంలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు సామూహిక లైంగిక దాడికి గురయ్యారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని దుబ్బాక ధనంబండ తండా అటవీ ప్రాంతంలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు సామూహిక లైంగిక దాడికి గురయ్యారు.

ధర్పల్లి ఎస్సై జాడి రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన నలుగురు యువకులు నిజామాబాద్ పరిసర ప్రాంతానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెలును పరిచయం చేసుకుని ధనంబండ తండా నల్లగొండ నరసింహస్వామి ఆలయ సమీపానికి తీసుకొచ్చారు. వారిలో చెల్లెలుకు మద్యం తాగించి అఘాయిత్యానికి ఒడిగట్టారు. అక్క వారిని ప్రతిఘటించి అక్కడి నుంచి పరుగున రోడ్డుమీదకు వచ్చి కేకలు వేసింది. రోడ్డు వెంట వెళ్తున్న స్థానికులు గమనించి గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ



దవాఖానకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. బాధిత మహిళలు పూర్తిగా కోలుకున్న తరువాత వివరాలు తెలుస్తాయని ఎస్సై వెల్లడించారు. కాగా నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ విద్య కు 15% శాతం కేటాయించాలి

సత్యమేవ జయతేజోగులాంబ గద్వాల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించేందుకు అలాగే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను కల్పించేందుకు సంకల్పించింది అయితే గత పది సంవత్సరాల లో విద్యకు రాష్ట్ర బడ్జెట్లో సగటున కేవలం 6.6% నిధులు మాత్రమే కేటాయించారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 15% బడ్జెట్ను విద్యకు కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ 2004-25 తొలి బడ్జెట్ లో కేవలం 7.6% మాత్రమే కేటాయించింది ఈ ఈ కేటాయింపులు వివిధ విద్య కమిషన్ లను సిఫారసులు చేసిన 20 శాతం నిధులకు చాలా తక్కువ

తక్కువ నిధులు కేటాయించిన కారణంగా విద్య ప్రమాణాలను మరింత దిగజారుతున్నాయి

కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు కూడా బోధన మరియు బోధనేతర సిబ్బంది కొరత మౌలిక వసతుల కొరత పరిశోధన నిధుల కొరత వంటి సమస్యలను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి తగిన నిధులతో నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ చట్టబద్ధ బాధ్యత తెలంగాణలో విద్యా వ్యవస్థ దుస్థితిని గుర్తించి విద్యను అభివృద్ధి మార్గంలో పెట్టేందుకు రాష్ట్ర బడ్జెట్లో 15% విద్యుత్ కేటాయించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం



# ఎర్ర మట్టి అక్రమ రవాణా పైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు. . ప్రశాంత్ వర్ధన్, ఎస్ఐ

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు మోమిన్ పేట్ మరియి నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్స్ పరిధిలలో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు, మూడు టిప్పర్ లారీలు మరియు ఎర్రమట్టిని త్రావ్వుతున్న రెండు జేసీబీ లను సిజ్ చేసి ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చెయ్యడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ తెలియజేయడం జరిగింది. అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరం పల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ఎర్ర మట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు , ఒక జేసీబీ ని సిజ్ చేసి మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్కతల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి మూడు ఎర్రమట్టి తరలిస్తున్నా టిప్పర్ లారీలను, ఒక జేసీబీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఎస్ఐ తెలిపారు




## స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే భార్య బాబా గారి జయంతి నివాళులు సింగూరు పాండు




సత్యమేవ జయతే – హైదరాబాద్

– ఈ సందర్భంగా గాడ్గే బాబా స్వచ్ఛ భారత్ కు చేసిన కృషినీ అలాగే వారిని స్మరించుకుంటూ సింగూరు పాండు గారు మాట్లాడుతూ: హైదరాబాద్ : గొప్ప సంఘసంస్కర్త సంత్ గాడ్గే బాబా మహారాజ్ గారు దేవుడు రాతి విగ్రహాలలో లేడని మానవులలోనే ఉన్నాడని గాడ్గే బాగా సామాన్యుల మనసులో ముద్ర వేయడానికి ప్రయత్నించే వారు, సమాజ పరిశుభ్రతను పెంపొందించడానికి మరియు సమాజం నుండి మూఢనమ్మకాలను నిర్మూలించడానికి అయిన నిరంతరం కృషి చేశారు. సామాజిక సేవ అయిన మతం ఆయన ఆచారాల సాంప్రదాయాలకు దూరంగా ఉండేవారనీ అని అన్నారు.

అంతకుముందు రాజేష్ పాశ్వాన్ గారు అంబేద్కర్ మహనీయునికి జ్ఞానమాల వేసి జ్ఞాన జ్యోతిని వెలిగించి బుద్ధ వందనం చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న దాసరి ఉష గారు



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : ఆదివారం రోజు సుల్తానాబాద్ యశోద నరహరి ఎ/సి కన్వెన్షన్ లో పోత్కపల్లి ఎఎస్ఐ అనుమండ్ల కిషన్ శారద గార్ల కుమార్తె విశ్వశ్రీ , దినేష్ గార్ల వివాహ వేడుకలో పాల్గొని వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మద్దెల శ్రీనివాస్, దాసరి సతీష్, బొల్లం శ్రీధర్, ఆముదల అరుణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## : దహెగామ్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ఆరే సంక్షేమ సంఘం నాయకులతో సమావేశమయ్యారు.



సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్నగర్ సిర్పూర్ కాగజ్నగర్ : స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు సంబధిత అధికారులతో మాట్లాడారు.బిసి–డి లో ఉన్న ఆరే కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలని స్థానికులు తెలిపారు, అదేవిధంగా ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చట్టిపల్లి శివాజీ గారితో మాట్లాడి సమస్య తీవ్రతను లోతుగా తెలుసుకునే ప్రయత్నం చేశారు.ఓబిసి జాబితాలో కలపడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు

ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు తుమ్మిడే నారాయణ, గ్రామ అధ్యక్షులు చప్పిడే తిరుపతి, ఆరే కులస్తులు పాల్గొన్నారు.

## డిప్యుటేషన్ పేరుతో కొనసాగుతున్న బదిలీలపై రేపు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేస్తాం : నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్



నాగర్ కర్నూల్ : సత్యమేవ జయతే – నాగర్ కర్నూల్ తెలకపల్లి మండల కేంద్రంలో గత కొద్దిరోజుల నుండి డిప్యుటేషన్ పేరుతో గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ చేసిన విషయంపై స్వేరోస్ నాయకులు గత వారం రోజుల క్రితమే ఎంపీడీవో గారికి వినతిపత్రం అందజేశారు.. ఎంపీడీవో కార్యాలయం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో జిల్లా స్వేరోస్ నాయకులు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ 12 మంది పంచాయతీ కార్యదర్శులు డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేయడంపై ప్రజలందరికీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలియజేశారు,తెలకపల్లి మండల పంచాయతీ అధికారి వెంకటయ్య గారు గత సాధారణ బదిలీ ద్వారా పెద్దకొత్త మండలానికి వెళ్లి,2 నెలలు తిరిగేసరికి తెలకపల్లి మండలానికి డిప్యూటేషన్ పై బదిలీ కావడం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు? ఆ వెంటనే తెలకపల్లి మండలం సంబంధించిన 12 మంది పంచాయతీ కార్యదర్శులు బదిలీ జరగడం, వెనకాల రాజకీయ కుట్ర దాగి ఉందని తెలియజేశారు,స్థానిక ఎన్నికలు ఏకగ్రీవం చేయాలనే ఉద్దేశంతోనే గౌరవ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు ఇలా బదిలీలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ విషయంపై రేపు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ సంపత్ కుమార్, కొమ్మ అఖిల్, కవి కుమార్, రా

సత్యమేవ జయతే





సత్యమేవ జయతే కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామ శివారులో ఎన్ హేచ్ 65 జాతీయ రహదారి నియర్ బై (భారత్ పెట్రోల్ పంప్ పెద్దపూర్ ప్రక్కన) న్యూ కింగ్స్ ఫ్యామిలీ దాబా ను మాజీ కౌన్సిలర్ షఫీ హఫీజ్ సాబ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. నిర్వాహకులు సయ్యద్ రహమత్ మాట్లాడుతూ నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ, టిఫిన్ గానీ, బెకర్స్, ప్రజలకు అందిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు గిర్మాపురం మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ , ప్రశాంత్ గౌడ్, రాజు, మధు, కంది మాజీ ఉప సర్పంచ్ ఖాజా ఖురేషి, మహబూబ్,మహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ సిరాజోద్దీన్, మహమ్మద్ రహీమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## రేపే అకౌంట్లలోకి పీఎం కిసాన్ నిధులు..!!



**సత్యమేవజయతే తెలంగాణ** హైదరాబాద్ : పీఎం కిసాన్ 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం 24 ఫిబ్రవరి నాడు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయనుంది. బిహార్లోని భాగల్పూర్లో జరిగే కార్యక్రమంలో పీఎం నరేంద్ర మోడీ నిధులు విడుదల చేస్తారు.

దేశంలోని 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేయనున్నారు. కాగా తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 70 లక్షలకుపైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. రూ.1,460 కోట్లకుపైగా నిధులు విడుదల కానున్నాయి.

### విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు





**సత్యమేవజయతేనారాయణఖేడ్**శంకరంపేట్ మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామం లో శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవము శ్రీ శివ పంచాయతన నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు తదనంతరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేతో పాటు నారగౌడ్, పెరుమాళ్ గౌడ్ మరియు గొట్టిముక్కుల గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## రైతు బీమా ఓచర్ ను అందచేసిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన కర్రె లచ్చవ్వ ఇటీవల మరణించినందున వారికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతు బీమా పథకం ద్వారా వచ్చిన 5 లక్షల రూపాయల ఓచర్ ను వారి కుమారులు సాయిలుకి అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆ తర్వాత మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రంలోని పట్టాదారు పాసుబుక్కు కలిగిన ఏ ఒక్క రైతు కూడా వివిధ కారణాలతో చనిపోయినచో వారి కుటుంబానికి బాసటగా నిలవడానికి వారిని ఆదుకోవడానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం రైతుబీమా దీని ద్వారా మా నారాయణఖేడ్ నియోజకవర్గం లో అనేక మంది రైతులకు వారి కుటుంబాలకు బాసటగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూతురు మహారెడ్డి శ్రేయ రెడ్డి, మాజీ సర్పంచ్ బాపు సెట్, మండల రైతు బంధు అధ్యక్షులు దుర్గారెడ్డి, పిఏసియస్ చైర్మన్ సంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ సంగయ్య, ఈశ్వర్, శ్రీనివాస్ రెడ్డి,సంగయ్య, వెంకయ్య తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఈ బాహా సే ఇండియా 2025 బగ్గీల ఫైనల్ పోటీలు

**సత్యమేవ జయతే/నర్సాపూర్**ఈ బాహా సే ఇండియా 2025 యొక్క నాల్గవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా శ్రీ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్ట రెడ్డి, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి,(%ట+జఎజు%) హైదరాబాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారతదేశంలో మంచి యువ జనాభా ఉంది మరియు వారు ఎలక్ట్రిక్ ఆటోమోటివ్ %డ% సెమీకండక్టర్ తయారీలో ఆవిష్కరణకు ఉన్నాయని యువ ప్రతిభకు భారతదేశంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలియపరిచారు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఆచరణాత్మకంగా అందేలా చేయూతనిస్తాయని చెప్పారు.

గౌరవ అతిథి శ్రీ సుఖ్మల్ జైన్, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాహా విష్టితఃను వివరించారు. గౌరవ అతిథి, మిస్టర్ సుఖ్మల్ జైన్ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ %దీూజూ% మా అసోసియేషన్ ద్వారా తదుపరి తరం ఆవిష్కర్తలకు చేయూత నిస్తామని చెప్పారు

రవిచంద్రన్ రాజగోపాల్, వైస్ చైర్మన్, శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తమ కళాశాలల్లో ఇటువంటి పోటీలకు నాంది పలుకుతూ దక్షిణ భారత్ దేశంలో రెండో సారి నిర్వహించే అవకాశం మాకు దక్కినందుకు గర్వగా ఇటువంటివాటిని ఎల్లపుడు విద్యార్థులకు తరగతి గది అవతల పాట్యంశలను నేర్చుకొనేందుకు కృషి చేస్తామని చెప్పారు. బి వి రాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ టెక్నాలజీ లకు మరు పేరుగా ఇంజనీరింగ్ విద్యానందు ఎల్లపుడు ముందు ఉంటుందని చెప్పినారు

శ్రీ బాల్రాజ్ సుబ్రమణియం, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, బాహా సే ఇండియా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాహా ఎలా విద్యార్థులకు ఉపయోగపడుతున్నది చెప్పారు

శ్రీ రామనాథన్ %వా%, మేనేజింగ్ డైరెక్టర్, ఆటోమోటివ్ టెస్ట్ సిస్టమ్స్ వారు మాట్లాడుతూ టెక్నాలజీ అప్లికేషన్స్ గురుంచి చెప్పారు 2007లో ప్రారంభమైనప్పటి నుండి, బాహా సే ఇండియా సింగిల్-కేటగిరీ ఈవెంట్ నుండి బహుళ-కేటగిరీకి పెరిగింది. ఈ బాహా సే ఇండియా యొక్క 10 అద్భుతమైన సంవత్సరాలు ఈ సంవత్సరం సాక్షిగా ప్రత్యేకమైనవి బాహా సే ఇండియా ఈవెంట్ చరిత్రలో జట్ల గరిష్ట భాగస్వామ్యం. థీమ్ “ఫ్యూజన్ 4 ఫ్యూచర్” సాంకేతికత, వైవిధ్యం, స్థిరత్వం మరియు కనెక్టివిటీ యొక్క ప్రధాన స్తంభాలపై నిలుస్తుంది. %ఎదీూజీూ (×జ% ఇంజిన్), %వదీూజీూ% (ఎలక్ట్రిక్), %ష్ట్రదీూజీూ (ఎజచీ+%) మరియు %ఖదీూజీూ% (స్వయంప్రతిపత్తి). ఈ సీజన్ నిజంగా ఈ విలువలను ప్రతిబింబిస్తుంది, నాలుగు-రోజుల ఈవెంట్ ప్రదర్శనగా నిలిచింది.

అన్ని జట్ల విద్యార్థులను, పూర్వ విద్యార్థుల కమిటీలను, సాంకేతిక బృందలను, న్యాయమూర్తులను కలసి ఈవెంట్ గురుంచి వాటి ప్రముఖతను ఉద్యోగ అవకాశాలు ప్రస్తుత ఆటోమోటివ్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ గురుంచి తన అనుభవాలను విద్యార్థులతో కలసి పంచుకొని అభినందనలు తెలిపారు. అనంతరం డైనమిక్ ఈవెంట్లను ప్రారంబించారు. 85 జట్ల నమోదుతో ప్రారంభమైన ఈ బాహా సే ఇండియా 2025 యొక్క నాలుగు రోజుల ఉత్కంఠభరితమైన, ఉత్తేజకరమైన ప్రయాణం చివరి రోజు ఆదివారంతో ముగిసింది. భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ మొబిలిటీలో మరో మైలురాయిని గుర్తు చేస్తూ ఈరోజు ఉత్కంఠభరితమైన బగ్గీల పోటీలకు వేదికగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కాలేజీ అయినా బి వీ రాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వేదికగా నిలిచిందిజట్లలో చాలా మంది ఎదురుచూస్తున్న ఎండ్యూరెన్స్ ఈవెంట్ ఈ రోజు యొక్క ముఖ్యాంశం. 51 బృందాలు సాంకేతిక తనిఖీని విజయవంతంగా










క్లియర్ చేశాయి, వాటిలో 44 జట్లు మునుపటి కఠినమైన సవాళ్లను ఎదుర్కొని ఈవెంట్ యొక్క చివరి దశకు అర్హత సాధించాయి. పోటీలో 44 జట్లకు 4వ రోజున 4-గంటల ఎండ్యూరెన్స్ నిర్వహించారుద్రోణాచార్య అవార్డు %వీ×ు% అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్కి చెందిన భీమాగౌడ్ పాటిల్, పూణేలోని కారు నంబర్ %జు%47 దక్కినది.

## వివిధ వివాహ వేడుకలలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన వివాహ వేడుకలలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వారితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాధవరావు పాటిల్ మాజీ ఎంపీపీ. ఈశ్వరప్ప. వెంకట్ నాయక్ మాజీ సర్పంచ్ లు కాశీనాథ్ పాటిల్ మాజీ ఎంపిటిసి. లక్ష్మణ్ రాథోడ్, శివాజీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ట్రేడర్స్ ఓపెనింగ్ వేడుకలో పాల్గొన్న జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్ నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల వాసర్ గ్రామవాసి అఫ్రోజ్ ట్రేడర్స్ ఓపెనింగ్ వేడుకలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్ వారితో పాటు యువ నాయకులు సాగర్ షెట్కార్ అఫ్రోజ్ కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహిర్ అలీ,మైనోద్దిన్ తదితరులు పాల్గొన్నారు

## ఆ విషయాలు గుర్తుకు తెచ్చుకుని బండి సంజయ్ఎమోషనల్



**సత్యమేవ జయతే – వరంగల్** వరంగల్ : రేవంత్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బండి సంజయ్ కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజల పక్షాన, ఉపాధ్యాయుల కోసం ఏనాడైనా ఉద్యమాలు చేశారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తాము ప్రజల కోసం ఉద్యమాలు చేశాం, లాఠీ దెబ్బలు తిన్నామని గుర్తుచేశారు. అయినా బీజేపీకి ప్రజలు ఓట్లు వేయలేదు... ఎన్నికల్లో గెలిపించలేదని చెప్పారు. పేద ప్రజల సమస్యల కోసం ఎందుకు పని చేయాలని బీజేపీ కార్యకర్తలు తమను ప్రశ్నిస్తున్నారని బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ సారి బీజేపీ బలపర్చిన వారికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేస్తే ఏమి వచ్చిందని నిలదీశారు. ఇవాళ(ఆదివారం) బండి సంజయ్ వరంగల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం రేషన్ కార్డు, ఇల్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. మరి ఎందుకు కాంగ్రెస్కు ఓటు వేస్తున్నారని అడిగారు. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారికే ఓటు వేయాలని.. కొమ్ముకాస్తున్న వారికి ఓటు వేయద్దని అన్నారు. ఓటమి భయంతో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం కోసం వస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మాయ మాటలు విని మోసపోవద్దని బండి సంజయ్ తెలిపారు.

### ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదు: ఎంపీ ధర్మపూరి అర్వింద్



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్: ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అర్వింద్ విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓట్లు అడిగే అర్హత లేదని చెప్పారు. మంత్రులు ఏసీ గదులకు పరిమితం అయ్యారని ఆరోపించారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. మహిళలు చీపుర్లు పట్టుకుని రెడీగా ఉన్నారని హెచ్చరించారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలపర్చాలని ఎంపీ ధర్మపూరి అర్వింద్ కోరారు.

## వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు





**సత్యమేవజయతేనారాయణఖేడ్నారాయణఖేడ్** నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో జరిగిన వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహా రెడ్డి శ్రేయ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సాయి రెడ్డి,మాజీ సర్పంచ్లు బాపు సెట్,మాణిక్ రెడ్డి, విట్టల్ రావు,మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, మాజీ అధ్యక్షులు నారాయణరావు, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,నాయకులు సుభాష్, సుధాకర్, యాదుళ్ళ, శ్రీకాంత్ రెడ్డి, మచ్చేందర్,సురేష్, చంద్రకాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బాల బాలికలకు బహుమతులు అందచేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహా రెడ్డి శ్రేయ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సాయి రెడ్డి,మాజీ సర్పంచ్లు బాపు సెట్,మాణిక్ రెడ్డి, విట్టల్ రావు,మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, మాజీ అధ్యక్షులు నారాయణరావు, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,నాయకులు సుభాష్, సుధాకర్, యాదుళ్ళ, శ్రీకాంత్ రెడ్డి, మచ్చేందర్,సురేష్, చంద్రకాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బానిస మనస్తత్వాలు.. కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్!!

### బానిస మనస్తత్వాలు.. కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్!!




**సత్యమేవజయతేతెలంగాణ** మధ్యప్రదేశ్ లోని భాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు మహా కుంభమేళాపై విపక్షాల విమర్శలువిదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారన్న మోదీకుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుందని వెల్లడి మహా కుంభమేళాపై విపక్షాలు చేస్తున్న విమర్శల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. బానిస మనస్తత్వాలు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారని మండిపడ్డారు. మన నమ్మకాలు, మన దేవాలయాలను, మన సంస్కృతిని, మన సిద్ధాంతాలపై దాడి చేస్తుంటారని అన్నారు.విదేశీ మద్దతు ఉన్న కొందరు నేతలు హిందూ మతాన్ని వెక్కిరిస్తుంటారని,తప్పుబడుతుంటారని... దేశాన్ని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తుంటారని మోదీ ధ్వజమెత్తారు. ప్రజల మధ్య చీలికలు తీసుకురావడమే వారి పని... మన దేశాన్ని కుంగదీసేందుకు అనేక విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయంటే... ఇలాంటి వారు అండగా ఉండడం వల్లే అంటూ మోదీ విమర్శించారు. మహా కుంభమేళా వంటి భారీ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేయడంలో ఆశ్చర్యమేమీ లేదని... ఐక్యతా చిహ్నంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మోదీ వివరించారు.

## ప్రియుడితో మైనర్ బాలికల శృంగారం తప్పుకాదు! హైకోర్టు



ముంబై హైకోర్టు మైనర్ బాలికలతో లైంగిక సంబంధాలపై సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రియుడితో ఇష్టంతో సంబంధం పెట్టుకోవడం నేరం కాదని అభిప్రాయపడింది. 2019లో నమోదైన పోక్సో కేసు విచారణలో ఈ వ్యాఖ్యలు చేస్తూ నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. ఈ వ్యాఖ్యలపై కొంత మంది నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది.%మైనర్ బాలికలు వాళ్ల ఇష్టప్రకారం శృంగారం చేస్తే అది తప్పు కాదంటూ ముంబై హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రియుడితో ఇష్టంగా రతిలో పాల్గొనడం తప్పు కాదని తేల్చిచెప్పింది. 2019లో ఓ వ్యక్తిపై పోక్సో చట్టం కింద నమోదైన కేసు విచారణలో భాగంగా న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 24 ఏళ్ల యువకుడు మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన ఆరోపణలపై అరెస్ట్ అయ్యాడు. అతనికి ముంబై హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం చర్చనీయాంశమైంది. బాధితురాలు మైనర్ అయినప్పటికీ పరస్పరం ఇష్టంతో శృంగారంలో పాల్గొన్నప్పుడు నిందితుడికి బెయిల్ ఇవ్వొచ్చని న్యాయమూర్తి జస్టిస్ మిళింద్ స్పష్టం చేశారు.

2019లో కేసు నమోదు అయినప్పుడు బాధిత బాలిక వయసు 14 ఏళ్లు, యువకుడికి 19 ఏళ్లు. ఇద్దరు ప్రేమించుకున్నారు, ఈ క్రమంలోనే ఆ బాలిక యువకుడితో మూడు రోజులు గడిపింది. ఈ క్రమంలో ఆమె పేరెంట్స్ యువకుడిపై లైంగిక దాడి కేసు పెట్టగా పోలీసులు అరెస్ట్ చేసి ఐదేళ్లు జైల్లో పెట్టారు. ఈ కేసు విచారణ శనివారం జరగగా.. బాలిక మైనర్ అయినప్పటికీ అన్నీ తెలిసే చేసినప్పుడు నేరంగా ఎలా పరిగణిస్తామంటూ హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం హైకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు పిల్లలపై చెడు ప్రభావం చూపుతాయని కొంతమంది తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్యాసింజర్లను మోసం చేస్తున్న ఎయిర్ ఇండియా!

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఎయిర్ ఇండియా విమానంలో విరిగిన సీటును కేటాయించినందుకు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భోపాల్ నుండి ఢిల్లీకి ప్రయాణించే సమయంలో ఈ ఘటన జరిగింది. ఎయిర్ ఇండియా ప్రయాణికులను మోసం చేస్తోందని ఆరోపించారు. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా క్షమాపణలు చెప్పినప్పటికీ, చౌహాన్ ఆగ్రహం తగ్గలేదు.టాటా గ్రూప్‌కు చెందిన విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రయాణికులను ఎయిర్ ఇండియా మోసం చేస్తుందంటూ సంచలన ఆరోపణలు కూడా చేశారు. ఇటీవలె శివరాజ్ సింగ్ చౌహాన్ భోపాల్ నుంచి న్యూఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానం ఏఐ436లో ప్రయాణించారు. ఈ ప్రయాణంలో తనకు విరిగిపోయిన సీటును కేటాయించారని చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియాను టాటా గ్రూప్ కొనుగోలు చేసిన తర్వాత ఎయిర్ ఇండియాను వాళ్లు మెరుగుపరుస్తారని అనుకున్నానని, కానీ, అది ఒక అపోహలా మిగిలిపోయిందని అన్నారు.తనకు కలిగిన అసౌకర్యం గురించి చౌహాన ఎక్స్ వేదికగా పెద్ద పోస్ట్ పెట్టారు. "భోపాల్ నుంచి న్యూఢిల్లీకి ఏఐ436 అనే విమానంలో వెళ్లాను. నాకు 8సీ నంబర్ సీటును కేటాయించారు. కానీ, ఆ సీటు విరిగిపోయి, మాసిపోయి ఉంది. దీనిపై విమానంలో ఉన్న సిబ్బంది అడిగితే.. ఈ విరిగిపోయిన సీటు గురించి సంస్థ దృష్టికి తీసుకెళ్లామని, ఈ సీటు కోసం టికెట్టు అమ్మొద్దని కూడా చెప్పామని వారు బదులిచ్చారు. అలాగే విమానంలో మరికొన్ని సీట్లు కూడా ఇలాగే విరిగి ఉన్నట్లు వాళ్లు తెలిపారు. అయితే.. తోటి ప్రయాణికులు నాకు వాళ్ల సీటును ఆఫర్ చేశారు. కానీ, వాళ్లకెందుకు ఇబ్బంది కలిగించడం అని నేను వద్దని చెప్పా.. ఆ విరిగిపోయిన సీట్లోనే గంటన్నరపాటు ప్రయాణించాను.అయినా ప్రయాణికుల నుంచి పూర్తిగా డబ్బులు తీసుకుంటూ ఇలాంటి సీట్లు ఎలా కేటాయిస్తారు? ఇది ఒకరకంగా ప్రయాణికులను మోసం చేయడమే అవుతుంది' అని చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎయిర్ ఇండియా సంస్థ ఎక్స్ వేదికగా స్పందించింది. "మీకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరుతున్నాం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటాం" అంటూ సంజాయిషీ ఇచ్చింది. అలాగే కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఈ విషయమై ఫోన్లో మాట్లాడారు. అలాగే సంబంధిత అధికారులను ఈ విషయంపై విచారణ జరపాల్సిందిగా ఆదేశించారు.కాగా, ఇటీవలె కాలంలో ఎయిర్ ఇండియాపై పలు ఫిర్యాదులు వచ్చాయి. గతంలో ఒకరిద్దరు ప్రయాణికులు కూడా ఎయిర్ ఇండియాలో అసౌకర్యాల గురించి సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశారు. అయితే విమానంలో సీటు బాగాలేదని అసహనం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రిపై కొంతమంది సోషల్ మీడియా వేదికగా ప్రతి విమర్శలు చేస్తున్నారు. విమానం సీటు బాగాలేదని ఆ సంస్థ తెగ నిందించారు, మరి ఇండియన్ రైల్వేస్‌లో అసౌకర్యాల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇలాగే స్పందించవచ్చు కాదా, జనరల్ బోగీల్లో ప్రయాణికులు కిక్కిరిసిపోతున్నారు వారి కోసం అన్ని రైళ్లలో జనరల్ బోగిలు పెంచమని ప్రభుత్వాన్ని కోరవచ్చు కాదా అంటూ కేంద్ర మంత్రిని అడుగుతున్నారు.




నిన్న అమెరికాలో జరిగిన ఒక సమావేశంలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ప్రసంగిస్తూ గతంలో 90 లలో బిల్ క్లింటన్ మరియు టోనీ బ్లేయర్ ప్రపంచ వామపక్ష నెట్వర్క్ సృష్టించినప్పుడు వారిని రాజకీయ నాయకులు అని పిలిచారు కానీ నేడు ట్రంప్, మెలోని ,మైలి లేదా నరేంద్ర మోడీ గారు మాట్లాడే క్రమంలో ప్రపంచ వామపక్ష వాదులందరూ కూడా వీరంతా ప్రజాస్వామ్యానికి ముప్పు అని ఈరోజు మాట్లాడుతున్నారు. .
కానీ ప్రపంచ ప్రజలందరికీ అర్థం అయ్యింది అందుకే ఈరోజు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష వాదులందరికీ వ్యతిరేకంగా ఈరోజు రైట్ వింగ్ నాయకులకు ఓట్లు వేస్తున్నారు..
ఈరోజు ప్రపంచ రైట్ వింగ్ నాయకులు అందరూ ఏకతాటిపైకి వస్తున్నారు అని ఈ సందర్భంగా ఆమె మాట్లాడటం జరిగింది. .

నేను వ్యక్తిగతంగా మొత్తుకుంటూనే ఉన్నాను ప్రపంచవ్యాప్తంగా ఏమి జరుగుతుందో ఒక్కసారి గమనించండి అని. .
ఒక్కొక్క దేశంలో జరిగే సంఘటనలను ఎక్కడికి అక్కడ స్థానిక సమస్యలు అని కాకుండా అన్ని దేశాలలో జరిగే సంఘటనలను వరుస క్రమంలో పెట్టి చూస్తే మీకే అర్థమవుతుంది అని మొదటి నుండి మొత్తుకుంటున్నాను..
తాజాగా రెండు రోజుల క్రితం కూడా నా మిత్రులతో పిచ్చాపాటి మాట్లాడుతూ ఈరోజు
భారత్‌జి
అమెరికా
ఇజ్రాయిల్
ఫ్రాన్స్‌జి
యూరోపియన్ యూనియన్ దేశాలు
అన్నీ కూడా తెర వెనుకాల ఏకతాటిపై నడుస్తున్నాయి. .
అని నేను నా వ్యక్తిగత అభిప్రాయాన్ని నా మిత్రుల సమక్షంలో మాట్లాడడం జరిగింది. .
గతంలో కూడా నేను వాట్సాప్ సమూహంలో రాసే క్రమంలో రష్యా, ఇజ్రాయిల్ లేదా అమెరికా , ఫ్రాన్స్ , ఇంగ్లాండ్ కొన్ని యూరోపియన్ యూనియన్ దేశాలు ఏదైనా అంతర్జాతీయంగా దాడులు కానీ తీవ్రవాద వ్యతిరేక చర్యలు కానీ లేదా ఏదైనా చిన్న చిన్న యుద్ధాలు కానీ చేసేముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారితో సంప్రదిస్తారు అని నేను తెలియజేయడం కూడా జరిగింది. .
ఈరోజు అదే నిజమైంది. .
ఇటలీ ప్రధాని జార్జియా మెలోని అమెరికా కేంద్రంగా నిన్న ప్రపంచానికి తెలియజేశారు. .
ఇక్కడ నా అభిప్రాయం ముఖ్యం కాదు. .
ఈరోజు ప్రపంచం అట్టుడికి పోతుంది. .
ఈరోజు రైట్ వింగ్ నాయకులు అందరూ ఏకతాటి పైకి రాకుంటే భవిష్యత్తు ప్రపంచం గందరగోళంగా మారుతుంది. .
ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ఈరోజు ట్రంప్ గత అమెరికా రాజకీయాలను పక్కకు పెట్టి రష్యా అధ్యక్షుడు తో జతకట్టి గుంట నక్క లాంటి జలెన్స్కి ను పక్కకు పెట్టాడు..
అలాగే అమెరికా నుండి భారతీయులను దానితో పాటు వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులను అమెరికా నుండి సంకెళ్లు వేసి మరీ పంపిస్తున్న కూడా అది నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారము నరేంద్ర మోడీ గారితో ముందే చర్చలు జరిపిన తరువాతనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అని నేను గతంలోనే మాట్లాడడం జరిగింది వివిధ సందర్భాలలో. .

ఎందుకంటే ప్రస్తుతానికి భారతదేశంలో దాదాపుగా 10 కోట్ల మంది అక్రమ విదేశీ వలసదారులు మన భారత దేశంలో అక్రమంగా ప్రవేశించి కొన్ని స్థానిక రాజకీయ పార్టీ నాయకుల ద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి స్థానికంగా ఆధార్, ఓటర్ ఐడి, రేషన్ కార్డులను పొంది ఈ దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. .

వారిని బయటికి పంపిద్దాము అని కేంద్రము చర్యలు తీసుకుంటే స్థానిక రాజకీయ నాయకులు లేదా ప్రతిపక్ష నాయకులు ఆ అంశాన్ని రాజకీయం చేసి ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు..
ఇవన్నీ సామాన్య ప్రజలకు అర్థం కాదు. .

ఈరోజు అమెరికా వాడు ఒకపక్క భారతీయ అక్రమ వలసదారులను అమెరికా నుండి తన్ని తరిమేస్తుంటే. .
అప్పుడు అర్థం అవుతుంది. .
దాని చూసైనా అవును ఇది సరైన పద్ధతే కాబట్టి మన దేశంలో ఉన్న అక్రమ వలసదారులను కూడా మనము వారి దేశాలకు పంపించడం సరైనదే అని అర్థమవుతుంది. .
అందుకే అంటారు పొరుగింటి గోంగూర పుల్లకూర అని. .
మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశ శ్రేయస్సు కోరి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటే అవి మనకు రుచించవు. .
అదే అమెరికా వాడు అవే నిర్ణయాలు తీసుకుంటే అప్పుడు మనము వాటిని ఒప్పుకుంటాము అవి మనకు నచ్చుతాయి. ..

## 49 కోట్లతో తాండూరు హైదరాబాద్ రోడ్డును ప్రారం భించిన తాండూరు ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి..



**సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్** జిల్లా తాండూరు ప్రజలు 10 సంవత్సరల నుండి వికారాబాద్ తాండూరు రోడ్డు పనులకు ఆదివారం ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి ప్రారభించారు. పెద్దేముల్ మండలం మందనతపురం సమీపం లో రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంబిచారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయం లో నిధులు మంజూరు చేసింది కానీ పనులు చేపటలేదు కాంగ్రెస్ పార్టీ అధికారం లో వచ్చిన వెంటనే రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో తాండూరు హైదరాబాద్ రోడ్డు ను ప్రజలకు అందుబాటులో తీసుకువచేందుకు కృషి చేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్య క్రమం లో డి సీసీ బి జిల్లా వైఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్ కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య పాల్గొన్నారు

సత్యమేవ జయతే సోమవారం 24 ఫిబ్రవరి 2025

# కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**సత్యమేవ జయతే – ఆదిలాబాద్** ఆదిలాబాద్ : కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదిలాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి వచ్చేది మాత్రం గాడిద గుడ్డేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోనియా గాంధీ సంతకంతో ఇంటింటి ప్రచారం చేసి ఓట్లు వేయించుకొని ప్రజల్ని ఆ పార్టీ నేతలు మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని చెప్పారు. గత రెండు ప్రభుత్వాలు రూ. 9 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని విమర్శించారు. మన తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే.. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఒక సారి గెలిచిన రాష్ట్రంలో మళ్లీ ఆ పార్టీ గెలవడం లేదని ఎద్దేవా చశారు. నిజమైన మార్పు తెలంగాణలో రాలేదని విమర్శించారు. తెలంగాణలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 27వ తేదీన జరగనున్నాయి. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు రంగంలోకి దిగలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుంద్దంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంటే.. కాదు కాదు.. బీఆర్ఎస్ పార్టీ.. కాంగ్రెస్ పార్టీ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుందంటూ బీజేపీ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకొంటున్నారు. అలాంటి వేళ ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

# శివ స్వాముల ఆధ్వర్యంలో మహా ర్యాలీ





**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నారాయణఖేడ్ పట్టణంలో ఆదివారం నాడు తాలూకా శివ స్వాములు సంఘటిత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ నారాయణఖేడ్ పట్టణంలోని దుర్గాభవాని ఆలయం నుండి పురవీధుల గుండా కాశీనాథ్ మందిర్ వరకు మహా సంఘటితంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో వివిధ ఆశ్రమాలకు చెందిన పీఠాధిపతులు మరియు అన్ని మండలాలకు చెందిన శివ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎలాంటి రాత పరీక్ష లేకుండానే కేవలం ఇంటర్వ్యూ ఆధారంగా బ్యాంకు ఉద్యోగం పొందే ఛాన్స్




బ్యాంక్ ఆఫ్ బరోడా రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. సంబంధిత జాబ్‌కు సంబంధిత స్పెషలైజేషన్‌లో డిగ్రీ ఉంటే చాలు. ఈ బ్యాంకులో ఉద్యోగం పొందొచ్చు..%బ్యాంక్ ఆఫ్ బరోడా దేశ వ్యాప్తంగా ఉన్న పలు బ్రాంచుల్లో రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 518 ఉద్యోగాలు భర్తీ చేస్తారు. సీనియర్ మేనేజర్, మేనేజర్–డెవలపర్ ఫుల్‌స్టాక్, ఆఫీస్–డెవలపర్, సీనియర్ మేనేజర్, ఆఫీసర్–క్లౌడ్ ఇంజినీర్, ఆఫీసర్–ఏఐ ఇంజినీర్, మేనేజర్–ఏఐ ఇంజినీర్, సీనియర్ మేనేజర్ ఏఐ ఇంజినీర్, ఆఫీసర్ ఏపీఐ డెవలపర్, మనేజర్ ఏపీఐ డెవలపర్, మేనేజర్– నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, సీనియర్ మేనేజర్ డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్ మొదలైన పోస్టులు భర్తీ చేయనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో మార్చి 11, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టును బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంసీఏ, సీఏ, సీఎఫ్ఏ, ఎంబీఏలో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. అలాగే సంబంధిత విభాగంలో నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా పని అనుభవం కూడా ఉండాలి. పోస్ట్ గ్రేడ్–ఎంఎంజీ/ఎస్–3 పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వయసు 27 నుంచి 37 ఏళ్లలోపు ఉండాలి. అలాగే ఎంఎంజీ/ఎస్–2 పోస్టులకు 24 నుంచి 34 ఏళ్లు, జేఎంజీ/ఎస్–1 పోస్టులకు 22 నుంచి 32 ఏళ్లు, ఎస్ఎంజీ/ఎస్–4 పోస్టులకు కు 33 నుంచి 43 ఏళ్ల వరకు గరిష్ఠ వయోపరిమితి ఉండాలి. దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.600, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు రూ. 100 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది.ఎలాంటి రాత పరీక్ష లేకుండానే కేవలం ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు పోస్ట్ గ్రేడ్– జేఎంజీ/ఎస్–1 పోస్టులకు రూ.48,480, ఎంఎంజీ/ఎస్–2 పోస్టులకు రూ.64,820, ఎంఎంజీ/ఎస్–3 పోస్టులకు రూ.85,920, ఎస్ఎంజీ/ఎస్–4 పోస్టులకు రూ.1,02,300 చొప్పున జీతంగా చెల్లిస్తారు. ఇతర వివరాలు ఈ కింది అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు.

# ఫీకల్ కోలిఫాం: కుంభమేళాలో స్నానమాచరిస్తున్న నీటిలో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉందా, దీనిపై వివాదమేంటి?

మరికొద్దిరోజుల్లో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా ముగియనుంది. త్రివేణీ సంగమం నీటిలో ఇప్పటికే కోట్లాది మంది స్నానమాచరించారు. అయితే, ఆ ప్రాంతంలో గంగా–యమునా నీటి స్వచ్ఛతకు సంబంధించి వెలువడిన రెండు రిపోర్టులు ఇప్పుడు చర్చనీయంగా మారాయి.జనవరి 13 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతోంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన సమాచారం ప్రకారం, ఇప్పటివరకు సుమారు 58 కోట్ల మంది ప్రజలు కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించారు.

వాస్తవానికి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి) ఫిబ్రవరి 3నే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)కి ఒక రిపోర్టు సమర్పించింది. గంగా–యమునా నీటిలో నిర్దేశిత ప్రమాణాల కంటే అనేక రెట్లు ఫీకల్ కోలిఫాం బ్యాక్టీరియా ఉందని అందులో పేర్కొంది.

అయితే, ఫిబ్రవరి 18న సీపీసీబీ రిపోర్టును తోసిపుచ్చుతూ ఉత్తరప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (యూపీపీసీబీ) నీటి నాణ్యతపై ఎన్జీటీకి కొత్త రిపోర్టు ఇచ్చింది. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎన్జీటీ.. యూపీపీసీబీ నుంచి మరో నివేదికను కోరింది.

ఈ అంశంపై తదుపరి విచారణ ఫిబ్రవరి 28న జరగనుంది. అయితే, కుంభమేళా ఫిబ్రవరి 26న ముగుస్తుంది.

కుంభమేళా సందర్భంగా శృంగవేర్‌పూర్ ఘాట్, లార్డ్ కర్జన్ బ్రిడ్జ, నాగవాసుకి టెంపుల్, దీహా ఘాట్, నైనీ బ్రిడ్జ్, సంగమ ప్రాంతంలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నీటి నమూనాలను సేకరించింది.ఇందులో 2025 జనవరి 13న గంగానది దీహా ఘాట్, యమునా పాత నైనీ వంతెన దగ్గర సేకరించిన నమూనాలో 100 ఎంఎల్ నీటిలో 33,000 ఎంపీఎన్ ఫీకల్ కోలిఫాం బ్యాక్టీరియా గుర్తించారు. ఇక, శృంగవేర్‌పూర్ ఘాట్ నుంచి వచ్చిన నమూనాలో 23,000 ఎంపీఎన్ ఫీకల్ కోలిఫాం బ్యాక్టీరియా ఉన్నట్లు తేలింది.

ఎక్కువమంది స్నానాలు చేసే ప్రదేశం సంగమం. ఇక్కడ ఉదయం, సాయంత్రం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. 100 మి.లీ నీటిలో ఫీకల్ కోలిఫాం బ్యాక్టీరియా 13,000 ఎంపీఎన్ ఉన్నట్లు గుర్తించారు. సంగం వద్ద నీరు తాగడానికి, స్నానానికి పనికిరాదని పరీక్షలో తేలింది.కుంభ్‌లో పెద్ద సంఖ్యలో ప్రజలు స్నానాలు చేస్తారని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. దీని వల్ల మనుషుల శరీరం, బట్టల నుంచి మురికి బయటకు వస్తుందని, ఇది నీటిలో మల బ్యాక్టీరియా సాంద్రతను పెంచుతుందని తెలిపింది.

వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, కోలిఫాం బ్యాక్టీరియా అనేది మానవులు, జంతువుల పేగులు, మలంలో కనిపించే బ్యాక్టీరియా సమూహం.

ఈ బ్యాక్టీరియా శరీరంలో ఉంటే హానికరం కాదు కానీ, నీటిలో కలిసిన తర్వాత ప్రమాదకరంగా మారుతుంది. టోటల్ కోలిఫాంలో ఫీకల్ కోలిఫాం ఒక రకం. అదేవిధంగా ఫీకల్ కోలిఫాంకు ఉప సమూహం ఇ.కోలి(ఎస్చెరిచియా కోలి).టోటల్ కోలిఫాం మట్టిలో లేదా ఇతర వనరులలో పెరుగుతుంది. అయితే ఫీకల్ కోలిఫాం, ఇ.కోలి బ్యాక్టీరియాలు మనిషి లేదా జంతువుల మలం నుంచి వస్తాయి.ఇ.కోలి ప్రతి జాతి ప్రమాదకరమైనది కాదు కానీ, ఇ.కోలి



0157:%ఎ%7 రకం హానికరమైనదిగా పరిగణిస్తుంటారు.కుంభమేళాతో కోనసీమలో ఆ రైతులు ఎందుకు ఆనందంగా ఉన్నారు? ఆ తర్వాత పరిస్థితిపై ఆందోళన ఏంటి?

6 ఫిబ్రవరి 2025

మహాకుంభ మేళా : 'సంగమ్ నోస్' అంటే ఏమిటి, యోగి ఆదిత్యనాథ్ అక్కడికి వెళ్లొద్దని ఎందుకు చెప్పారు?

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి రిపోర్టును ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా తోసిపుచ్చింది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫిబ్రవరి 19న అసెంబ్లీలో ఈ రిపోర్టును వ్యతిరేకించారు.

త్రివేణి సంగమం నీరు స్నానానికే కాదు, తాగడానికి కూడా పనికొస్తుందని అన్నారు. నీటి నాణ్యతను యూపీ కాలుష్య నియంత్రణ మండలి నిరంతరం పర్యవేక్షిస్తుందని సీఎం చెప్పారు.

ప్రయాగ్‌రాజ్‌లో ఫీకల్ కోలిఫాం బ్యాక్టీరియా స్థాయి ప్రస్తుతం 100 ఎంఎల్‌కు 2,500 యూనిట్ల కంటే తక్కువగా ఉందన్నారు. మహా కుంభ్ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు.'సంగమం నీటిని బీజేపీ తాగడానికి, స్నానానికి ఉపయోగిస్తే.. గంగా జలం పరిశుభ్రంగా ఉందని మేం అంగీకరిస్తాం' అని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అన్నారు.కాలుష్య ప్రమాణాల ప్రకారం.. ఫీకల్ కోలిఫాం స్థాయి 100 మి.లీకి 2,500 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలి, ఇది ఎక్కువగా ఉన్నట్లు పరీక్షల్లో గుర్తించారు.కాగా, దీనికి విరుద్ధంగా యూపీపీసీబీ ప్రయాగ్‌రాజ్ ప్రాంతీయ అధికారి సురేష్ చంద్ర శుక్లా ఫిబ్రవరి 18న ఎన్జీటీకి 549 పేజీల రిపోర్టును అందించారు.

నీటి ప్రమాణాలు ప్రామాణిక నాణ్యతతో ఉన్నాయని రిపోర్టులో పేర్కొన్నారు. ఇందులో యూపీపీసీబీ, జల్ నిగమ్, జియో ట్యూబ్, మోతీలాల్ నెహ్రూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధన రిపోర్టులు కూడా పొందుపరిచారు."కుంభ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కుటుంబంలోని ప్రతి ఒక్కరూ అస్వస్థతకు గురవుతున్నారు. ఆరోగ్యం ఇంకా మెరుగుపడలేదు" అని సిమ్రన్ అన్నారు. అందరికీ గొంతు ఇన్ఫెక్షన్ వచ్చిందని, మందులు వాడుతున్నామని చెప్పారు.

ఫిబ్రవరి 17న తన కుటుంబంలోని 19 మంది సభ్యులతో కలిసి కుంభ్ స్నానం చేశానని అయోధ్య నివాసి అంకిత్ పాండే చెప్పారు. "ప్రయాగ్‌రాజ్ నుంచి వచ్చిన తర్వాత దాదాపు ప్రతి ఒక్కరూ జలుబు, దగ్గు, తేలికపాటి జ్వరం సమస్యతో బాధపడ్డారు. వైద్యుల సలహా మేరకు మందులు తీసుకున్నారు. ఇప్పుడు ఆరోగ్యం మెరుగుపడింది" అని అన్నారు అంకిత్.

ఈ పరిస్థితిపై న్యూఢిల్లీలోని మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీ మాజీ డైరెక్టర్ డాక్టర్ పన్నాలాల్ మాట్లాడుతూ.. "ఇంత పెద్ద సంఖ్యలో జనం వచ్చారు కాబట్టి తప్పించుకోవడం (వ్యాధుల నుంచి) చాలాకష్టం. వచ్చినవారిలో కనీసం 20 శాతం మంది ఈ బ్యాక్టీరియా బారినపడతారు. సమస్య కొందరిలో ఎక్కువగా.. మరికొందరిలో తక్కువగా ఉండొచ్చు" అని చెప్పారు.

ఫీకల్ కోలిఫాం కారణంగా బాధితులు రక్త విరేచనాలు, వాంతులు, ఇతర వ్యాధులకు గురవుతున్నారని డాక్టర్ పన్నాలాల్ చెప్పారు. దీనితో పాటు తేలికపాటి జ్వరం, జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశముందని అన్నారు.

# పాము కుబుసం ఎందుకు విడుస్తుంది?

పొదలు, చిన్నచిన్న రంధ్రాలు, రాళ్ల మధ్య, ఇంటి గోడలకు ఉండే కన్నాల వద్ద పాము కుబుసాలు అప్పుడప్పుడు కనిపిస్తుంటాయి.

కుబుసాన్ని పట్టుకుంటే విషం అంటుకుంటుందనే వాదనలు వింటుంటాం. ఇంకొందరు కుబుసం విడిచే సమయంలో చూస్తే పాములు పగబడతాయంటారు.ఇందులో నిజమెంత? ప్రపంచంలో ఉన్న అన్ని రకాల పాములు కుబుసం విడుస్తాయా? ఎన్ని రోజులకు ఒకసారి పాము కుబుసం విడుస్తుంది? పాము కుబుసం విడవటం మర్చిపోతుందా? అలా జరిగితే అర్థం ఏంటి? అసలు పాము కుబుసం ఎందుకు విడుస్తుందో తెలుసా?వీటికి సమాధానాలు తెలుసుకునేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం జువాలజీ విభాగం ప్రొఫెసర్ సి. మంజులత, అలాగే ఈస్టర్న్ ఘాట్ వైల్డ్ లైఫ్ సొసైటీ కన్జర్వేషన్ బయోలజిస్ట్‌గా పని చేస్తున్న మూర్తి కంఠిమహంతిలతో బీబీసీ మాట్లాడిందికుబుసం(పాము శరీరంపై పొర) విడవడమనేది పాముల్లో జరిగే అత్యంత సహజమైన ప్రక్రియ అని ప్రొఫెసర్ సి. మంజులత చెప్పారు. దీనికి సంబంధించిన మరింత సమాచారాన్ని ఆమె వివరించారు.ఇది మనుషుల్లో కూడా జరుగుతుంది. అయితే మనం రోజూ స్నానం చేస్తుండటంతో అది మనం గుర్తించలేం. కానీ పాములకు పాత పొర కింద కొత్త పొర ఏర్పడిన తర్వాత పాత పొరని వదిలేసే ప్రక్రియే కుబుసం విడవటం. పాములు తమ కుబుసాన్ని ఏకమొత్తంగా ఒకేసారి విడుస్తాయి.

మన శరీరం సైజు పెరిగితే పాత బట్టలను ఎలాగైతే వదిలేసి మనకు తగ్గ సైజు బట్టలు కుట్టించుకుంటామో... అలాగే పాములు కూడా తమ చర్మంపై పొర బిగుతుగా మారిపోయి దాని కింద కొత్త పొర ఏర్పడినప్పుడు పాత పొరని వదిలేస్తాయి.

కుబుసం విడవటం కోసం పాము తన తలను గరుకు ప్రదేశంలో రుద్దుకుంటుంది. అప్పుడు అక్కడ పొరపై ఒక చీలిక ఏర్పడుతుంది. దాని నుంచి పాత పొరను వదిలించుకుంటూ పాము బయటకు వచ్చేస్తుంది. దీన్నే కుబుసం విడవడం అంటారు.పాము జీవించి ఉన్నంత వరకూ దాని శరీరం కొంచెం కొంచెంగా పెరుగుతూ ఉంటుంది. పాము శరీరం పెరుగుతూ ఉంటే... సహజంగానే దాని చర్మం సాగుతూ బిగుతుగా అవుతుంది. ఇది మనుషుల్లో కూడా జరుగుతుంది. అలా బిగుతుగా మారిన చర్మం లేదా పైపొరనే పాము వదిలించుకుంటుంది.

పాము కుబుసాన్ని ఏక మొత్తంగా విడిచిపెట్టడంతో ఇది పాములాగే కనిపిస్తుంది.ప్రపంచంలో ప్రస్తుతం 3 వేలకు పైగా ఉన్న పాము జాతులు కుబుసాన్ని విడుస్తాయని, కుబుసం విడవని పాములు ఉండవని మంజులత చెప్పారు.కుబుసం విడవడమంటే సూక్ష్మజీవులు, మలినాలతో బిగుతుగా మారిన చర్మంపై పొరని వదిలించుకోవడమే. పాములు ఒక నిర్ధిష్ట కాలానికి ఒకేసారి ఏక మొత్తంగా కుబుసాన్ని విడుస్తాయి. పాత చర్మంపై ఉన్న సూక్ష్మజీవుల నుంచి కాపాడుకోడానికి పాములకు కుబుసం విడిచే ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని ప్రొఫెసర్ చెప్పారు.'కుబుసం విడుస్తుందంటే ఆ పాము పై పొర కింద కొత్త పొర ఏర్పడినట్లే అర్థం ' అని మూర్తి కంఠిమహంతి చెప్పారు.పాము కుబుసం వదిలే సమయంలో దాని పరిస్థితిని మూర్తి వివరిస్తూ.. తన చర్మంపై కొత్త పొర ఏర్పడిందనే విషయం పాముకి ఎప్పుడైతే అర్థం అవుతుందో... అది వెంటనే పాత పొరని వదిలించుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెడుతుంది. అప్పటికే దాని కళ్లు సరిగా కనిపించవు. ఎందుకంటే దాని కళ్లపై కూడా పొర ఏర్పడటమే కారణం. పైగా కళ్లు నీలంగా మారిపోతాయి. అటువంటి సమయంలో పాములు వెంటనే కుబుసం వదలడానికి సిద్ధమవుతాయి.కుబుసం వదిలే సమయంలో పాము కష్టంలో ఉన్నట్లే అర్థం. కుబుసం విడిచిపెట్టిన తర్వాత ఒక్కసారిగా రిలాక్స్ అయిపోతుంది. దాంతో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఫ్రెష్‌గా కనిపిస్తుంది. ఎందుకంటే పాము కుబుసం విడిచిపెట్టే సమయంలో అసౌకర్యంగా ఉండి ఎటువంటి ఆహారం తీసుకోదు.





దాంతో ఆకలి తీర్చుకునేందుకు చాలా ఉత్సాహంతో తిరుగుతూ ఉంటుంది అని చెప్పారు.

కుబుసం విడిచే సమయంలో ఆ సమీపంలో అలికిడి వినిపిస్తే పాము దాడి చేసేందుకు ప్రయత్నిస్తుందని మూర్తి కంఠిమహంతి చెప్పారు.

కుబుసం విడిచిపెట్టే సమయంలో పాముని చూస్తే అది పగపట్టి, కాటేస్తుందనే కొందరి నమ్మకాలపై మూర్తి స్పష్టతనిచ్చారు.

"శరీరంపై కుబుసం ఉన్నపుడు పాము అసౌకర్యంగా ఉంటుంది. దీంతో ఎవరూ దాడి చేయకుండా చీకటిగా ఉన్న చోటే ఉంటుంది. ఆ సమయంలో దానికి ఇబ్బంది కలిగించేలా అలికిడి చేసినా, దానిని కదిపినా అది చాలా అసౌకర్యానికి గురై, దాడి చేస్తుంది. పైగా కుబుసం విడిచిపెట్టే సమయంలో కంటి వద్ద కుబుసం సరిగా విడవకపోతే అది మరింత ఇబ్బంది. దాంతో కుబుసం విడిచే సమయంలో ఆ సమీపంలో అలికిడి వినిపిస్తే దాడి చేసేందుకు సహజంగానే ప్రయత్నిస్తాయి. దీనినే అందరు పగ పట్టాయి అంటుంటారు" అని మూర్తి కంఠిమహంతి చెప్పారు.

ప్రపంచంలో అన్ని పాము జాతులు కుబుసం విడుస్తాయి. రెండు, మూడు వారాల వయసున్న పాములు, ఇంకా పిల్లలుగానే ఉన్నవి నెలలో మూడు నాలుగు సార్లు కుబుసం విడుస్తాయని మూర్తి కంఠిమహంతి తెలిపారు. ఇక వయసు ఎక్కువైన పాములు ఏడాదికి ఒకటి, రెండు సార్లు కుబుసం విడుస్తాయన్నారు.

"'పాములు కుబుసం ఎంత తరుచుగా విడుస్తాయనే దానికి నిర్ధిష్టమైన లెక్క ఉండదు. పాము తీసుకున్న ఆహారం, అది ఉన్న ప్రదేశం, అక్కడ ఉష్ణోగ్రత, తేమశాతంపై కూడా అది ఆధారపడి ఉంటుంది. అలాగే పాము జాతి కూడా ప్రధాన అంశమే" అని మూర్తి కంఠిమహంతి చెప్పారు.కంటి పై పొర నుంచి తోక చివరి భాగం వరకు మొత్తం పొరని ఏక కాలంలో విడిచే ఏకైన జీవజాతి పాములేనని చెప్పారు.

"పాముకి పై పొర ఎప్పుడైతే అసౌకర్యంగా మారుతుందో.. దానిని పాము భరించలేని పరిస్థితి వస్తుంది. ఒక సెన్సార్స్ వంటి వ్యవస్థ ఆ పొరని వదిలించుకోమని పాముకి సిగ్నల్స్ ఇస్తుంది. దాంతో పాము తన పై పొరని వదిలించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటుంది" మూర్తి కంఠిమహంతి తెలిపారు.

మూర్తి కంఠిమహంతి మాట్లాడుతూ.. ఈ కుబుసం విడవడమనేది సహజ ప్రక్రియ. అది అవ్వకపోతే పాము అనారోగ్యం పాలైనట్లే భావించాలి. అప్పుడు అది యాక్టివ్‌గా ఉండదు. చర్మ వ్యాధులకు కూడా లోనవుతుంది. ఆహారం సరిగా తీసుకోలేదు. అలా ఒక సమస్య తర్వాత మరొకటి చేరి పాము మరణానికి కూడా దారి తీస్తుందన్నారు.ఆ సమయంలో మనం దానికి ఏదైనా సహాయం చేద్దామన్నా.. అవి పూర్తి అసౌకర్యంగా ఉండి, వాటి దగ్గరకు వెళ్లిన వారిపై దాడి చేసే అవకాశం ఉందని మూర్తి కంఠిమహంతి బీబీసీతో చెప్పారు.

పాము విడిచిన కుబుసం విషంతో సమానమనే ప్రచారం కూడా ఉంది. దీనిపై ప్రొఫెసర్ మంజులత స్పష్టతనిచ్చారు.

"కుబుసాన్ని తాకితే ఏమీ కాదు. కుబుసం అనేది ప్రాణం లేని కణ జాలం. దానిపై పాము విషం ఉండదు. కాబట్టి కుబుసంపై అపోహాలు వద్దు" అని మంజులత చెప్పారు.

అయితే కుబుసం వదిలిన ప్రాంతానికి సమీపంలో పాము ఉండే ప్రమాదం ఉంటుందని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

"కుబుసం వదిలిన చోటు దానికి ఆవాసం లాంటిది. అందుకే కుబుసం విడిచిన తర్వాత కూడా అది అక్కడే ఉండొచ్చు. మనకు కుబుసం కనిపిస్తే.. అక్కడ పొగ పెట్టడం ద్వారా పాముని మరొక చోటుకు పంపేయవచ్చు" అని ప్రొఫెసర్ మంజులత చెప్పారు.

# పాముకు పాలు పోస్తే ఇంతే మరి.. 19 మంది పాక్ సైనికులను చంపి.. 17 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్న తాలిబన్లు





పాకిస్తాన్ -ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డ్యూరాండ్ లైన్ దగ్గర బాంబుల మోత మోగుతోంది. పాకిస్తాన్ వైమానిక దాడులు చేసి 40కిపైగా ఆఫ్ఘన్ పోస్టులను స్వాధీనం చేసుకోగా.. తాలిబన్లు 19 మంది పాకిస్తాన్ సైనికులను చంపేసి 17 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్నారు %ఖుఎఆర్ఖఅ జం ఖుశ్రీఅఖుఅ%: పాముకు పాలు పోస్తే ఇంతే మరి.. 19 మంది పాక్ సైనికులను చంపి.. 17 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్న తాలిబన్లుపాము విషం చిమ్ముతుంది.. అది దాని నేచర్ అని తెలిసి కూడా పెంచుకుంటే ఏమవుతుంది.. పెంచిన వారినే కాటేస్తుంది.. ఇదే విధంగా ఉంది ప్రస్తుతం మన దాయాది దేశం పాకిస్తాన్ పని. తాను పెంచి పోషించిన తాలిబన్లు తమపైనే కత్తులు దూస్తారని అసలు ఊచించి ఉండదు. ఆఫ్ఘనిస్తాన్ లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పడగొట్టి తాలిబన్లు అధికారం చేపట్టినప్పుడు కూడా మొదటిగా ప్రభుత్వాన్ని గుర్తించింది పాకిస్తాన్.. అయితే ఇప్పుడు ఇరు దేశాల సంబంధాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ కయ్యానికి కాలుదువ్వాయి. పాక్-ఆఫ్ఘన్ సరిహద్దురేఖ డ్యూరాండ్ దగ్గర రెండు దేశాలు పరస్పరం బాంబులతో విరుచుకుపడుతున్నాయి. పాకిస్తాన్.. రష్యా, అమెరికా స్టయిల్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై వైమానిక దాడులు చేసింది. ప్రతిగా తాలిబన్లు వారి ఓన్ స్టయిల్‌లో పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకొచ్చి దాడులు జరిపారు. కారుబాంబులతో పాక్ పోస్టులను పేల్చివేశారు. డిసెంబర్ 22 న తాలిబన్లకు మద్దతుగా ఉన్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ సంస్థ వజీరిస్థాన్‌లో దాడి చేసింది. 16 మంది పాక్ సైనికులు చంపివేసింది. దీంతో ఆగ్రహించిన పాకిస్థాన్ డిసెంబర్ 24న ఆఫ్ఘనిస్థాన్‌లోని పక్తికా ప్రావిన్స్‌లో వైమానిక దాడులు చేసింది. ఆరు తాలిబన్ పోస్టులను ధ్వంసం చేసి 40 పోస్టులను స్వాధీనం చేసుకుంది. పాకిస్థాన్ వైమానిక దాడిలో 51 మంది చనిపోయారు. మృతిచెందినవారిలో 20 మంది తాలిబన్లతో పాటు శరణార్థులుగా ఉన్న చిన్నారులు, మహిళలు ఉన్నారు.

పాక్ దాడిపై మండిపడ్డ ఆఫ్ఘనిస్తాన్.. దక్షిణ వజీరిస్థాన్‌లోని పాకిస్తాన్ ఆర్మీ పోస్టును ధ్వంసం చేసింది. పాకిస్థాన్ ఆర్మీకి చెందిన 17 పోస్టులను తాలిబన్లు స్వాధీనం చేసుకుంది. వజీరిస్థాన్‌లోని పలు గ్రామాలను తాలిబన్లు ఆక్రమించుకున్నారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ ఆర్మీ పోస్టును కారు బాంబుతో పేల్చివేశారు తాలిబన్లు. మొత్తం 19 మంది పాక్ సైనికులను హతమార్చారు. బలూచిస్థాన్‌లోని పాక్ ఆర్మీ పోస్టులపైనా ఎటాక్ చేశారు. పాకిస్తాన్‌కు చెందిన బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్, తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ సంస్థలు ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్లకు మద్దతు ప్రకటించాయి. పాక్ ప్రభుత్వాన్ని పడకొట్టి ఆ దేశంలో షరియా చట్టాన్ని అమలు చేయాలన్నదే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ సంస్థ లక్ష్యం. ప్రత్యేక బలుచిస్తాన్ దేశాన్ని ఏర్పాటు చేయాలన్నది బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ లక్ష్యం. ఆఫ్ఘన్ తాలిబన్లకు తోడు పాక్‌కు వ్యతిరేకంగా ఒకేసారి రెండు సంస్థలు విరుచుకుపడటం.. పాకిస్తాన్‌కు మింగుడు పడటంలేదు.

# హత్యకేసులో చైనా టీనేజర్‌కు జీవితఖైదు విధించిన కోర్టు...అసలేం జరిగిందంటే..



చైనాలో క్లాస్‌మేట్ మరణానికి కారణమైన ఇద్దరు టీనేజర్లకు కోర్టు శిక్ష విధిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. వారిలో ఒకరికి జీవితఖైదు విధించింది. ఈ కేసులో నిందితుల అసలు పేర్లు కాకుండా ఇంటిపేర్లు మాత్రమే బయటకు వచ్చాయి. చైనాలోని హెబీ ప్రావిన్సుకు చెందిన జాంగ్, లీ అనే ఇద్దరు టీనేజర్లను ఈ కేసులో దోషులుగా పేర్కొన్నారు. మార్చిలో నేరం చేసినప్పుడు వారి వయస్సు 13 ఏళ్లుగా గుర్తించారు. తమ క్లాస్‌మేట్ వాంగ్‌ను చంపి, అతని డబ్బును పంచుకోవాలని వారిద్దరూ పథకం పన్నారు. వాంగ్‌ను పారలాంటి ఆయుధంతో దాడి చేసి చంపిన తర్వాత, పాడుబడిన ఒక కూరగాయల తోటలో అతడిని పాతిపెట్టారని సోమవారం కోర్టు వెల్లడించింది. ఈ ఘటనలో వారు చాలా క్రూరమైన పద్ధతులను అనుసరించారని, వారు నేరం చేసిన పరిస్థితులు చాలా నీచమైనవని కోర్టు వ్యాఖ్యానించింది. నిందితులిద్దరిలో ఒకరికి జీవిత ఖైదు, మరొకరికి 12 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెలువరించింది. ఈ కేసు మొదటిసారి వెలుగులోకి వచ్చినప్పుడు ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. తోటి విద్యార్థుల్లో ముగ్గురు చాలా కాలం పాటు వాంగ్‌ను వేధించారని మార్చిలో వాంగ్ కుటుంబీకులు, వారి లాయర్ ఆరోపించారు. జాంగ్, లీ అనే ఇద్దరి కారణంగా వాంగ్ ఇబ్బందులు ఎదుర్కొన్నారని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ ఘటనకు సంబంధించి 'మా' అనే విద్యార్థి పేరు కూడా వినిపించింది. అయితే, అతనికి ఎలాంటి క్రిమినల్ శిక్ష విధించలేదు. మార్చి 3వ తేదీన వాంగ్‌ను స్కూటర్ మీద కూరగాయల తోటకు జాంగ్ తీసుకొచ్చారు. మరో స్కూటర్ మీద లీ, మా ఆ ప్రాంతానికి చేరుకున్నారు. వాంగ్‌ను చంపడానికి జాంగ్ రచించిన ప్లాన్ గురించి 'మా' అనే విద్యార్థికి 'లీ' చెప్పారు. నలుగురు ఆ తోటకు చేరుకోగానే జాంగ్ ఒక పారతో వాంగ్‌ను చావబాదడం మొదలుపెట్టారు. లీ అతనికి సహాయపడ్డారు. వారిద్దరు దాడి చేయడం చూసిన మా అక్కడి నుంచి పారిపోయారు. జాంగ్, లీ కలిసి బాధితుడిని పాతిపెట్టారు. తరువాత జాంగ్, వాంగ్ ఫోన్‌ను తెరిచి వీచాట్ అకౌంట్‌లోని డబ్బును తన అకౌంట్‌తో పాటు లీ అకౌంట్‌కు పంపించాడు. ఫోన్‌లోని సిమ్ కార్డు తీసేసి దాన్ని ధ్వంసం చేయాలని 'మా'కు చెప్పాడు. తర్వాత లీ, మా, జాంగ్‌లను పోలీసులు విచారించారు. మా, పోలీసులను ఘటనాస్థలానికి తీసుకెళ్లాడు. ఈ నేరంలో ప్రధాన దోషి జాంగ్ అని కోర్టు తేల్చింది. వాంగ్‌ను హత్య చేయడానికి ప్లాన్ చేసిన జాంగ్ మిగతా ఇద్దరిని ఇందులోకి లాగాడని, వాంగ్ మరణానికి అతనే మూల కారణమని కోర్టు స్పష్టం చేసింది.

అదే సమయంలో లీ కూడా ఈ నేరంలో పాల్గొని, డబ్బు తీసుకున్నాడని కోర్టు తెలిపింది. నేరాలకు పాల్పడిన మైనర్లకు వర్తించే 'కరెక్షన్ అండ్ ఎడ్యుకేషన్' పద్ధతిని 'మా' అనుసరించాలని అధికారులు చెప్పారు. సోమవారం కోర్టు ఈ టీనేజర్లకు విధించిన శిక్ష పట్ల సోషల్ మీడియాలో ప్రశంసలు వచ్చాయి. కొంతమంది మాత్రం ఈ శిక్షలు చాలా తేలికైనవని వ్యాఖ్యానిస్తున్నారు. "12 ఏళ్ల జైలు శిక్ష పడిన వ్యక్తి, విడుదలై బయటకు వచ్చే సమయానికి యువకుడిగానే ఉంటాడు. అతను బయటకు వచ్చి సమాజం మీద ప్రతీకారంతో రగిలిపోవద్దని ఆశిస్తున్నా" అని వీబోలో ఒకరు వ్యాఖ్యానించారు. మరికొందరు వాంగ్ మరణానికి సంతాపం తెలిపారు. "ఒక పేరెంట్‌గా ఆ పిల్లాడిని తలుచుకొని బాధపడుతున్నా" అని ఒకరు రాయగా, "ఇది చాలా బాధాకరం" అని మరొకరు వీబోలో రాశారు.

# యెమెన్‌లో మరణ శిక్ష పడిన భారతీయ నర్సు నిమిషప్రియను రక్షించవచ్చా, బ్లడ్ మనీ అంటే ఏమిటి?



నిమిష ప్రియ ఓ భారతీయ నర్సు. యెమెన్‌లో తన వ్యాపార భాగస్వామిని చంపారనే ఆరోపణలపై ఆ దేశ సుప్రీం జ్యూడిషియల్ కౌన్సిల్ ఆమెకు మరణ శిక్ష విధించింది. యెమెన్ అధ్యక్షుడు రషద్ ముహమ్మద్ అల్-అలిమి కూడా ఈ మరణ శిక్షకు ఆమోదం తెలిపారు. ఆమె మరణ శిక్షకు ఆమోదం తెలపడంతో కోచిలో నివసిస్తున్న నిమిష కుటుంబం ఆందోళన చెందుతోంది. బాధిత కుటుంబంతో చర్చలు జరిపి, నిమిషను క్షమించమని కోరే అవకాశం ఉందని ఆమె తరఫున న్యాయవాది అన్నారు. యెమెన్ షరియా చట్టాన్ని అనుసరించే దేశం. ఫొటో క్యాప్షన్, బాధిత కుటుంబానికి బ్లడ్ మనీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని నిమిషప్రియ న్యాయవాది చెబుతున్నారు. "షరియా చట్టాన్ని అనుసరించే దేశాల్లో ఒకవేళ బాధిత కుటుంబం నుంచి దోషులు క్షమాభిక్ష పొంది, ఆ కుటుంబానికి 'బ్లడ్ మనీ'(పరిహారం) చెల్లిస్తే, ఆయా ప్రభుత్వాలు మరణ శిక్షను రద్దు చేయచ్చు. బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపి బ్లడ్ మనీని కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని నిమిష కుటుంబం తరఫున న్యాయవాది సుభాష్ చంద్రన్ అన్నారు. "మేము బాధిత కుటుంబంతో చర్చలు జరపడం ముఖ్యం. కానీ, భారత ప్రభుత్వ సహకారం లేకుండా అది సాధ్యం కాదు. సొంతంగా భాధిత కుంటుంబాన్ని మేము ఆశ్రయించే అవకాశం లేదు" అని ఆయన అన్నారు. యెమెన్‌లో హూతీ రెబెల్స్ మధ్యలో అంతర్యుద్ధం మొదలైన అనంతరం, ఏప్రిల్ 2015లో రాజధాని సనాలో ఉన్న దౌత్య కార్యాలయాన్ని భారత ప్రభుత్వం అక్కడి నుంచి తరలించింది. "మేం ఇప్పటికే 40,000 డాలర్లు (38 లక్షల రూపాయలు) చెల్లించాం. భాదిత కుటుంబ తరపు న్యాయవాదికి ఈ మొత్తాన్ని 2 విడతల్లో చెల్లించాం. మొదట 20,000 డాలర్లు (19 లక్షల రూపాయలు) ఆ తర్వాత, గత శుక్రవారమే మరో 20,000 డాలర్లు చెల్లించాం" అని నిమిష తరఫు న్యాయవాది చంద్రన్ అన్నారు. "మొదటి సారి డబ్బును జిబౌటీలో ఇచ్చాం. ఆ తర్వాత, రాయబార కార్యాలయాన్ని సౌదీ అరేబియాలోని రియాద్‌కు మార్చారు. రెండోసారి డబ్బును అక్కడ చెల్లించాం" అని చెప్పారు. కానీ ఈ రోజు నిమిష ప్రియ తల్లి 57 ఏళ్ల ప్రేమ కుమారి తన కూతురు క్షమాభిక్ష పొంది తిరిగి తన దగ్గరకు రావాలని ఎదురు చూస్తున్నారు. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడారు. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లారు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్ట్‌నర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్దీ అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. దిల్లీ హైకోర్టులో దాఖలైన పిటిషన్ ప్రకారం నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్దీ కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్దీ దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు. నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్దీ మీద ఉన్నాయి." అంతర్యుద్ధం మొదలైనప్పుడు, భారత ప్రభుత్వం యెమెన్‌కు రాకపోకలు నిలిపేసింది. అప్పటి నుంచి మాహ్దీ ప్రవర్తనలో మార్పు రావడం మొదలైంది. నిమిష యెమెన్‌లో క్లినిక్ తెరిచేందుకు అక్కడక్కడ కొన్ని అప్పులు చేశారు. కాబట్టి ఆ దేశాన్ని విడిచి రాలేకపోయింది. కానీ, మాహ్దీ మా ఇంటికి వచ్చినప్పుడు మా అందరితో మంచిగా కలిసిపోయాడు. ఆయనకి భార్య పిల్లలు ఉన్నారు" అని నిమిష భర్త థామస్ బీబీసీతో చెప్పారు.

మాహ్దీకు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లారు. నిమిష భర్త ఇప్పుడు కోచిలో ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. "మా అమ్మాయి డిసెంబర్ 27న 13వ పుట్టిన రోజు జరుపుకుంది. అమ్మతో మీరెవరైనా మాట్లాడారా? అని అడుగుతుంది. పాపకు రెండేళ్లు ఉన్నపటి నుంచి వాళ్ల అమ్మని చూడలేదు. చేయని నేరానికి అమ్మ జైలులో ఉందమ్మా అని చిన్నప్పుడు నచ్చచెప్పాం. నేను ఆటో నడుపుతున్నప్పుడు ఆమెను చూసుకునేవాళ్లు లేక పాపను హాస్టల్‌లో చేర్పించాం" అని థామస్ చెప్పారు. నిమిషతో పాప మాట్లాడుతుంది. అమ్మ ఎప్పుడు వస్తుంది అనేదే ఆమె మొదటి ప్రశ్న. వాళ్ళమ్మకి ఫోన్ చేయడం మరిచిపోతే నాపై కోప్పడుతుంది. తల్లి ప్రేమను నా కూతురు పొందలేకపోతోంది. పాపకి తల్లి ప్రేమ అవసరం" అని ఆయన అన్నారు. "నిన్న మధ్యాహ్నమే నా భార్యతో మాట్లాడాను. కొద్దిసేపటి తరువాత సాయంత్రం, యెమెన్ అధ్యక్షుడు మరణ శిక్ష ఆమోదం తెలిపినట్లు వార్త తెలిసింది." అని చెప్పారు. "నిమిష ఫోన్ చేసిన ప్రతిసారీ, పాప ఏం చేస్తుంది? ఎలా ఉంది? అని అడుగుతుంది. ఆమె జైలులో ఉంది. బయట పరిస్థితులేవీ ఆమెకు తెలియవు" అని థామస్ అన్నారు. బాధిత కుటుంబానికి ఇచ్చిన 'బ్లడ్ మనీ' 'సేవ్ నిమిష ఇంటర్నేషనల్ కౌన్సిల్' ద్వారా సమకూర్చినవి. యెమెన్ చట్టాల వల్ల థామస్ కానీ, సేవ్ నిమిష ఇంటర్నేషనల్ కౌన్సిల్ కానీ బాధిత కుటుంబాన్ని నేరుగా ఆశ్రయించలేవు. "అంతర్యుద్ధం వల్ల బాధిత కుటుంబాన్ని కలుసుకోలేకపోయాం. అక్కడ చట్టం ప్రకారం, ఎవరిదైనా ప్రాణం పోతే, దోషికి మరణ శిక్ష తప్పదు

# గాల్లో ప్రత్యక్షమయ్యే భార్య, లండన్ నుంచి బెంగళూరుకు 40 నిమిషాలే: 30 ఏళ్ల కిందట ఊహించినవి ఎన్నో.. ఏవి నిజమయ్యాయి?





1995లో బీబీసీ ప్రసారం చేసిన 'టుమారోస్ వరల్డ్' ప్రోగ్రామ్ అప్పటికి 30 ఏళ్ల తర్వాత.. అంటే 2025లో ప్రపంచం ఎలా ఉంటుందనేది అంచనా వేసి చూపించింది. ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ స్టీఫెన్ హాకింగ్‌తో ఈ కార్యక్రమాన్ని చిత్రీకరించింది. '2025 నాటికి ప్రపంచంలో చాలా పెద్ద మార్పులను మనం ఆశించొచ్చు' అని స్టీఫెన్ హాకింగ్ అప్పట్లో అన్నారు. హెూలోగ్రామ్ సర్జరీ నుంచి స్పేస్ జంక్ జెల్ వరకు ప్రపంచంలో పెనుమార్పులను ఆ కార్యక్రమంలో ఊహించారు. అప్పుడు ఊహించినవాటిలో ఎన్ని నిజమయ్యాయి? ఏవి ఊహించలేకపోయారు? వ్యాపార సంస్థలు, బ్యాంకులు 2000 నాటికి ఇంటర్నెట్‌ను నియంత్రణలోకి తెచ్చుకుంటాయని.. ఇవి మిగతావాళ్లకు యాక్సెస్ లేకుండా సూపర్‌నెట్‌ను ఏర్పాటుచేసుకుంటాయని అంచనా వేశారు. వరల్డ్ వైడ్ వెబ్ హ్యాకింగ్, వైరస్, అల్లర్లకు కారణమవుతుందని ఊహించారు. ఇప్పటికీ ఇంటర్నెట్ ఉంది. మరింతగా అందుబాటులోకి వచ్చింది. అల్లర్లు లాంటివి లేవు కానీ హ్యాకర్ల చర్యలు చాలా మందికి ఇబ్బందులు కలిగించాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కార్యక్రమంలో ఊహించలేకపోయిన విషయం ఏంటంటే ప్రభుత్వాల తరఫున కూడా హ్యాకర్లు పనిచేస్తారని. ఉత్తరకొరియాలో ఇలాగే జరుగుతోంది. బీబీసీ లాజరస్ హీస్ట్ పాడ్‌కాస్ట్‌లో నిపుణులు ఈ విషయం చెప్పారు. ప్రభుత్వాలకు, కంపెనీలకు సైబర్ భద్రత అనేది చాలా ముఖ్యమైనదిగా మారింది. స్పేస్ మైనింగ్ లాభదాయక పరిశ్రమగా అవతరిస్తుందని ఆ కార్యక్రమం అంచనావేసింది. విలువైన లోహాల కోసం భూమికి సమీపంలోని గ్రహశకలాలపై తవ్వకాలు జరుపుతారని ఆ కార్యక్రమంలో అంచనా వేశారు.

అంతరిక్ష వ్యర్థాలు(స్పేస్ జంక్) తీవ్రమైన సమస్యగా మారుతుందని, వ్యోమగాములకు సురక్షితం కాని ప్రదేశంగా ఉంటుందని కూడా ఆ కార్యక్రమం అంచనావేసింది. అంతరిక్ష వ్యర్థాలను తగ్గించడానికి భారీ ఫోమ్ జెల్ ఉపయోగిస్తారని ఊహించింది. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే సూపర్ ఫోమ్ జెల్ వంటిదేదీ లేదు. స్పేస్ జంక్ అనేది ఇంకా తీవ్రమైన సమస్యగానే ఉంది. స్పేస్ మైనింగ్ పరిశ్రమ ఇంకా లేదు.. భవిష్యత్తులో సాధ్యం కావచ్చేమో ఇంకా తెలియదు. భవిష్యత్తును అంచనా వేసే ఫ్యూచరిస్ట్ టామ్ చీజ్‌రైట్ ఈ విషయంలో ఆశావాది. భూమికి ఆవల మైనింగ్ జరిగే అవకాశం ఉందన్నది ఆయన అభిప్రాయం. "మనం ఊహించలేనంత మార్పు వస్తుంది. సాంకేతికత పూర్తిగా మన నియంత్రణలో ఉంది" అని ఆయన చెప్పారు. ఒక్కో సర్జన్ ఎన్ని విజయవంతమైన ఆపరేషన్లు చేశారనే జాబితాను బ్రిటన్‌లోని అన్ని ఆసుపత్రులు ప్రచురించాలన్న చట్టం 2004 నాటికి వస్తుందని 'టుమారోస్ వరల్డ్' అంచనావేసింది. ఆ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న డాక్టర్లు బాగా ఆదరణ పొందుతారని, వారికి జీతం బాగా ఉంటుందని, రోగుల దగ్గరకు వెళ్లడం వారికి అర్థం లేని వ్యవహారంలా అనిపిస్తుందని కార్యక్రమం అంచనావేసింది. పేషెంట్ హెూలోగ్రామ్‌లను వారికి పంపితే సర్జన్ 'స్పేసియల్ గ్లోవ్స్' సహాయంతో సర్జరీ చేస్తారని ఆ కార్యక్రమం అంచనావేసింది.

సర్జన్ ఎక్కడో ఉంటూ 'స్పేసియల్ గ్లోవ్స్'తో సర్జరీ చేస్తారు.. ఈ విధానంలో సర్జన్ చేతి కదలికలను రోగి దగ్గర ఉండే రోబో అనుకరిస్తూ శస్త్రచికిత్స పూర్తిచేస్తుందిఅచ్చంగా ఇలా జరగడం లేదు కానీ శస్త్రచికిత్సల్లో రోబోలు సాయపడుతున్నాయి. భవిష్యత్తులో మనుషులు వీఆర్ హెడ్ సెట్ పెట్టుకుని కనిపిస్తారని 'టుమారోస్ వరల్డ్' కార్యక్రమం అంచనావేసింది. అందులో భాగంగా భవిష్యత్తులో మనుషులు ఎలా ఉంటారన్నది కూడా చూపించారు. అలా చూపించిన వ్యక్తి, ఆయన భార్య, కుమార్తెతో ప్రస్తుత కాలంలోని(2025) లండన్‌లో ఉన్నట్లుగా చూపించారు. మరో అంచనాలో.. ఒక మహిళ తేలుతూ స్మార్ట్ స్పీకర్ నుంచి వస్తుంది. అలా వచ్చి ఆ పురుషుడితో 'ఇండో డిస్నీ'కి సెలవులకు వెళ్లి ఏడాదైందని చెప్తుంది. మళ్లీ హాలిడేపై వెళ్లాలని.. బెంగళూరు వెళ్దామని అంటుంది. బెంగళూరుకు వెళ్లడానికి 40 నిమిషాల సమయమే పడుతుందంటారు ఈ ఊహ సాధ్యం కాలేదు. స్మార్ట్ స్పీకర్లు, వీఆర్ హెడ్‌సెట్ టెక్నాలజీ వచ్చినప్పటికీ స్పీకర్‌లోంచి తల బయటకు రావడం.. 40 నిమిషాలలో లండన్ నుంచి బెంగళూరు చేరుకునేంత అల్ట్రా ఫాస్ట్ ప్రయాణాలు వంటివి ఇంకా లేవు.

భవిష్యత్తులో బ్యాంకింగ్ ఎలా ఉంటుందనేదానిపై 'టుమారోస్ వరల్డ్' అంచనావేసింది. ఆ కార్యక్రమంలో ఒక మహిళ బ్యాంకుకు వెళ్తారు. అక్కడ సిబ్బందిలో మనుషులెవరూ ఉండరు.. ఆమె తన చేతిలో అమర్చిన చిప్‌ను స్కాన్ చేస్తే 100 యూరోలు వస్తాయి. శరీరంలో అమర్చుకున్న చిప్ స్కాన్ చేసి డబ్బు చెల్లించడం కూడా సాధ్యమైనప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు. ఫింగర్ ప్రింట్, ఫేస్ స్కానింగ్ వంటి ఇతర సాంకేతికతల వినియోగం బాగా పెరిగింది30 ఏళ్ల క్రితం టుమారోస్ వరల్డ్ కార్యక్రమానికి ప్రెజెంటర్లుగా ఉన్నవారిలో గార్డెనర్స్ వరల్డ్ స్టార్ మాంటీ డాన్ ఒకరు. జన్యు ఇంజినీరింగ్, బహుళ అంతస్థుల్లో వ్యవసాయం చేసే సౌకర్యాలుండడం ద్వారా భారీగా బ్రిటిష్ అటవీ భూముల పునరుద్ధరణ జరుగుతుందని ఆయన విభాగం అంచనావేసింది. దీనివల్ల బ్రౌన్ బేర్ సహా చాలా జంతువుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేశారు. ఇప్పుడాయన బీబీసీ న్యూస్‌తో మాట్లాడుతూ అప్పటి అంచనాలను 'అమాయకమైనవి' అన్నారు. అదే సమయంలో వచ్చే 30 ఏళ్లకు సంబంధించి కొన్ని కొత్త అంచనాలు వేశారాయన. 2055 నాటికి ప్రజలు తమ ఆహారాన్ని సొంతంగా పండించుకుంటారని అంచనావేశారు. 'మనిషి ప్రపంచాన్ని మెరుగైనదిగా మార్చడంపై దృష్టిపెట్టడం టుమారోస్ వరల్డ్ నిర్వచనం. కానీ జరిగింది ఏంటంటే పరిస్థితులను మనిషి మరింతగా దిగజార్చాడు. ముఖ్యంగా పర్యావరణం విషయంలో ఇదే జరిగింది. మనం ప్రకృతిని మార్చాలనో, నియంత్రించాలనో అనుకోకుండా ప్రకృతితో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది" అని ఆయనన్నారు. టుమారోస్ వరల్డ్ కార్యక్రమంలో వివేన్ పేరీ మరో ప్రెజెంటర్. ఔషధాల గురించి ఆమె అంచనావేశారు. అప్పట్లో ఉన్న పరిమిత విజువల్ ఎఫెక్ట్స్‌తో ఆ కార్యక్రమాన్ని చిత్రీకరించినట్లు ఆమె గుర్తు చేసుకున్నారు. 2013 నుంచి ఆమె 'జీనోమిక్స్ ఇంగ్లండ్'లో పనిచేస్తున్నారు. జన్యుక్రమం గురించి 1995 'టుమారోస్ వరల్డ్' కార్యక్రమంలో వేసిన అంచనాల్లో కొన్ని నిజమయ్యాయని చెప్పారు. జన్యు పరమైన కారణాలను గుర్తించి, చికిత్స అందించే పరిశోధన అధ్యయనంలో ఆమె పనిచేస్తున్నారు. 1995 కార్యక్రమం చాలా పెద్ద పెద్ద ఆలోచనలతో రూపొందిందన్నది ఫ్యూచరిస్ట్ ట్రేసీ అభిప్రాయం. అయితే గత 30 ఏళ్లలో జరిగిన రెండు అతిపెద్ద విషయాలను అందులో ప్రస్తావించలేదు. అవి సాంకేతిక విప్లవం వ్యాప్తి, సోషల్ మీడియా.

2055 నాటికి చాలా మంది ప్రజలు మేథోపరంగా అనుసంధానంలో ఉంటారని ఇప్పుడు ట్రేసీ అంచనావేస్తున్నారు. మనుషులు మెదళ్లు, సాంకేతికత సర్వర్ల ద్వారా అనుసంధానంలో ఉంటారని, ఆలోచలను పంచుకుంటారని ఊహిస్తున్నారు. "మేథోమథనం అంటే అక్షరాలా ఆలోచించడం ద్వారానే ఆలోచనలు పంచుకోవచ్చు"మెటీరియల్స్ సైన్స్, బయోఇంజినీరింగ్ వచ్చే 30 ఏళ్లల్లో అత్యంత ప్రభావం కలిగించబోయే రెండు విషయాలని టామ్ చీజ్‌రైట్ భావిస్తున్నారు. చాలా బలమైన, తేలికైన, సన్నని పరికరాల సృష్టి ప్రపంచాన్ని మార్చబోతోందని అంచనావేశారు. కఠినమైన నియంత్రణ ఉండే బయో ఇంజినీరింగ్ ఔషధాల్లో మార్పు తేవడానికి, మనిషి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లు డీకార్బొనైజేషన్, స్వచ్ఛమైన నీళ్లు, ఆహారం వంటి సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. దీనికి మన సమాధానాలు ఏమైనప్పటికీ 30 ఏళ్ల కిందట టుమారోస్ వరల్డ్ గురించి ప్రొఫెసర్ హాకింగ్ చెప్పింది వినడం తెలివైన పని. "వీటిల్లో కొన్ని మార్పులు చాలా ఉత్సాహంగా ఉంటాయి. కొన్ని ప్రమాదఘంటికలు మోగిస్తాయి. కచ్చితంగా ఇప్పుడున్నదానికి భిన్నంగా ఉంటుందనేది నిజం. బహుశా మనం ఆశించినట్టు కూడా ఉండకపోవచ్చు" అని 1995లో హాకింగ్ అన్నారు.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.



**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ౌా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!

విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఋ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.



**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు

# రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణం గా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింధ్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

## వానాకాలంలో పశువుల్లో

# తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

## అబద్ధం




బహుశా ఇప్పుడు అబద్ధం అర్థం మార్చేసుకుంది
ఎవరూ తమ పిల్లలకు హరిశ్చంద్ర పేరు పెట్టడంలేదు
ఒకప్పుడు కనీసం కనబడేదైనా నిజమనిపించేది
మాటలు, చేతలు, దృశ్యాలు
అన్నింటినీ అబద్ధం కమ్మేసింది
వాడో వాగ్దానాన్ని గాల్లో విసురుతాడు
అది గాల్లో ఉండగానే వెనక్కి లాక్కొని వాడే మింగుతాడు
వీడో నిర్మాణాన్నీ కళ్ళముందు రూపుగడతాడు
కలలే కదా!
ధ్వంసమవ్వడానికి సమయమవసరం లేదు
మనుషుల మధ్య
బంధాలవ్వాల్సిన మాటలు
బాధ్యతలవ్వాల్సిన మాటలు
నమ్మకాలవ్వాల్సిన మాటలు
పలచబడి తేలిపోతున్నాయి
మాట బయటకు రాకుండానే
అక్షరాలు కత్తెర్లకు బలవుతున్నాయి
పదాలు అర్థాలను వలిచేసుకొని
విపరీతార్థాల నగత్వంతో ఊరేగుతున్నాయి
మాటకు పూసిన పైపూత
క్షణాల్లో కరిగిపోయినా
నిజం చెప్పులేసుకోవడం
ఓ జీవితకాలం ఆలస్యమవుతోంది
ముక్కలు ముక్కలుగా అతుకులేసుకున్న దృశ్యాలు
నిజాలమీద నిప్పులు పోసి
చలికాసుకుంటున్నాయి
మేకప్పుల కప్పులతో మూసుకుపోయిన శరీరాలు
ఎవరికీ తమ లోపలి దేహాల్ని చూపడంలేదు
నిజం నీడల్లో సేదదీరాల్సిన నువ్వు
అబద్ధపు గాడ్పులే వాసంత సమీరాలనుకోవడమే
అతి పెద్ద విషాదం
ఎవరినైనా నమ్మించడం పెద్ద విషయమేమీ కాదు
కొనసాగించడమే అత్యంత క్లిష్టతరం
ఒక్కసారి నమ్మకం కోల్పోయాక
కట్టుకున్న అబద్ధపు మేడలన్నీ కుప్పకులాల్సిందే !

## గాలి వాన



ఎన్నో కన్నీళ్లు, ఎంతో శ్రమ
ఎరువుగా వేసి పెంచుకున్న కుసుమం
ఒక్క లీకు పురుగుతో
పూయకుండానే నేల రాలింది
పరిమళం మట్టిపొరల్లో బొందపెట్టబడింది
చుట్టూ చెదపురుగులే చేరిపోయి
వ్యవస్థ కాండాన్ని కసిదీరా పీల్చేస్తుంటే
కలలు గిడసబారక ఏం జేస్తాయి?
ప్రతిదీ డబ్బుతోనే కొనగలమనే
అహంకారం వాడిదైతే
ప్రతిదీ అమ్మకానికే పెట్టగలం
అన్న అమాయకత్వం
ఆత్మాభిమానంలేని గొర్రెలదైతే
గెలుపులన్నీ ప్రాణపసలేని
తోలు తిత్తులుగాను
పరీక్షలన్నీ జీవితాల్ని తలకిందులు చేసే
చిత్తు కాగితాల్లానూ మిగిలిపోతాయి
మనుషులెప్పుడో మాయమైపోయి
నోట్ల కట్టల కిందపడి
మరణిస్తున్న నీతి సూత్రాలు
దారప్పోగుల్లా తెగిపోతున్న భవిష్యత్తు కలలు
కొనీ కొనీ వాడు కొండంత
పెరిగిపోతూనే వుంటాడు
అమ్ముకునీ అమ్ముకునీ
నీ ఒంట్లో అవయవాలు కూడా
మిగలని బేరానికి బలై
నువ్వే భూస్థాపితమైపోతావు
ప్రతిదీ అమ్మకపు సరుకైనచోట
జీవితాశల పున్నాగ పూలూ
లీకుల ఈదురుగాలికి
నేలరాలిపోతుంటాయి
ప్రతిదీ కొనగలమనే
ధీమా పరుచుకున్నచోట
మన వ్యక్తిత్వాలతో పాటు
మన ఒంట్లోని అవయవాలు కూడా
అంగడి సరుకులై
మన బతుకులే నిత్యం
ఓడిపోతూ వుంటాయి
అయినా, ఆఖరి ఆశల పూలనూ
నిలువరించగలిగే
ఇంకా కొన్ని పిడికిళ్లు
గాలిలోకి లేచే వున్నాయి
వందగొడ్లను తిన్న రాబందు కూడా
క్షణాల్లో రాలిపోయే గాలివానొకటి
రూపుకడుతూనే వుంది

# ప్రపంచ రంగస్థలం









%నాటకం సార్వజనీనం, సర్వకాలీనం. ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన కళల్లో నాటక కళ ఒకటి. ఒక దేశం ప్రేరణా, ప్రమేయం లేకుండా ఈ నాటక కళ వివిధ దేశాల్లో విడివిడిగా ఎదిగింది. దాదాపుగా ఒకే కాలంలో పాశ్చాత్య దేశాల్లోనూ, మనదేశంలోనూ నాటక ప్రక్రియ మొదలయ్యింది. కాలాన్ని బట్టీ, ప్రదేశాన్ని బట్టీ, సంస్కృతిని బట్టీ నాటకం రూపం మారుతుందేగానీ అంతర్లీనంగా దాని మూల సూత్రం మాత్రం అందరికీ ఒక్కటే ఉంటుంది. అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియగా విలసిల్లుతుంది. ప్రస్తుతమున్న నాటకం కాలక్రమేణా రూపం మార్చుకుంటూ విశ్వజనీనమైంది. దాని గుర్తుగానే ప్రపంచ రంగస్థల దినోత్సవం పుట్టింది. ఈ వేడుకలలో భాగంగా అన్ని దేశాల్లో జరుగుతున్న నాటకాలు, ప్రదర్శనలు ప్రక్రియల ప్రమాణాలపై పరిశీలనలు జరుపుకుంటారు. సీనియర్ రచయితలు నటులకు, నటీమణులకు సత్కారాలు చేస్తారు.

క్రీ.పూ. ఆరో శతాబ్దానికి ముందే ఈజిప్టులో ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవని తెలుస్తుంది. క్రీ.పూ.900–800లో రాసిన గ్రీకు నాటకాలలో హౌమర్ రాసిన ఇలియడ్, ఒడెస్సీ గ్రీకుల మహా గ్రంథాలు, కావ్యాలు ఆధారంగా తీసుకున్నవే అంటారు. గ్రీకు నాటకం పుట్టిందీ, వికసించిందీ ఏథెన్స్‌లోనే. ఇక ఈజిప్టులోని ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవి. వాటిని అబిడోస్ పేషన్ ప్లేస్ అని అన్నారు. ఈజిప్ట ప్రజల ఆరాధ్యుడిగా, జనన మరణాలకు అధిపతిగా ఒరిసిస్‌ను భావించేవారు. పేషన్ నాటకాలు ఈ ఒరిసిస్ గౌరవార్థం జరిగే ఉత్సవాలలో ప్రదర్శించేవారు.

### గ్రీకులే ఆద్యులు..

క్రమంగా గ్రీకులు దేవుళ్ళకు, దేవతలకు మానవరూపం కల్పించుకొనేవారు. వారి చుట్టూ ఎన్నోకథలల్లి అనేకపేర్లతో వారు ఉత్సవాలను, క్రతువులను నిర్వహిస్తుండేవారు. ఆయా క్రతువుల్లో మేక చర్మాన్ని ధరించి, చిందులు వేస్తూ స్తుతి గీతాలను గానం చేస్తూ కథలను వినిపించే వారు. ప్రత్యేకత ఏమంటే..

### అవన్నీ విషాదాంత కథలే..

నాటక విమర్శకుడు శ్రీనివాస చక్రవర్తి వీటిని భజన బృందాలు అనీ, వారిని కోరస్ అని పిలిచేవారని అన్నారు. ఈ బృందం గానం చేసే గీతాలను డిథిరాంట్స్ అనేవారు. ఈ బృంద నాయకుడు కొరిఫెకస్. ఇతడు మన నాటకాలలో సూత్రధారుడు వంటివాడు. క్రమేణా ఎస్కిలస్, సోఫోక్లిస్, యూరిపిడిస్ అనే ముగ్గురు గ్రీకు విషాదాంత నాటక రచయితలుగా పేరొందారు. ఎస్కిలస్ ఎనభై నాటకాలు రాసినా ప్రస్తుతం ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయట. సోఫోక్లిస్ వందకు పైగా నాటకాలు రాశాడన్నారు. కానీ ఈయనవి కూడా ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయి. నాటక పోటీల్లో సోఫోక్లిస్ ఎస్కిలస్‌ను ఓడించాడు. ఈ పోటీల్లో 18 సార్లు గెలుపొందాడు. సోఫోక్లిస్ వారసుడిగా యురిపిడస్‌ను చెప్తారు. అయినా ప్రవృత్తిరీత్యా సోఫోక్లిస్‌కి పూర్తిగా విరుద్ధ స్వభావం కలవాడు. యురిపిడస్ 92 నాటకాలు రచించగా నాటకపోటీల్లో ఐదుసార్లు బహుమతులు గెలుచుకున్నాడు. ఈ రకంగా గ్రీకులో పుట్టిన నాటకం అన్ని దేశాలలోనూ వ్యాపించి, శాఖోపశాఖలుగా విస్తరిల్లి మానవ జీవితాలలో ఒక భాగంగా రూపు దిద్దుకుంది.

### రోమన్‌లో వినోద క్రీడగా..

రోమ్ గ్రీసు దేశాన్ని జయించి, పరిపాలన హస్తగతం చేసుకోవటంతో గ్రీకు సంస్కృతి తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గ్రీకు నాటకాల రచనా శైలిని అనుకరిస్తూ రోమన్ పురాణాలు, చారిత్రక ఘట్టాలను ఇతివృత్తంగా స్వీకరించి, నాటక రచనలు చేశారు. రోమన్ రిపబ్లిక్ అవతరించిన తర్వాత ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వినోద క్రీడలలో నాటక ప్రదర్శన కూడా ఒకటి. అప్పట్లో రోమన్‌ల భాష లాటిన్. ఆయా నాటకాలు లాటిన్ భాషలోనే రాసేవారు. రోమన్ నాటక రచయితల్లో లివియస్ ఆంద్రోనికస్ పితామహుని లాంటివాడు. ఈయన అనేక గ్రీకు నాటకాలను లాటిన్‌లోకి అనువదించాడు. తరువాత మార్కస్ పాక్యులియస్, సేవియస్, ప్లాటస్, చెప్పుకోదగిన వారు. ప్లాటస్ సుమారు 130 నాటకాలు రాసినట్లు తెలుస్తోంది. వీరిలో (రోమన్ నాటక రచయితల్లో) సెనెకాను చివరి వాడిగా చెప్పుకోవచ్చు. ఈయన నీరో చక్రవర్తికి గురువు. నీరో ఆజ్ఞ శిరసావహించి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతటితో రోమన్‌నాటక రంగం అంతరించింది.

### ఫ్రెంచిలో.. విషాద నాటకాలు..

లాటిన్ భాష నుంచి ఫ్రెంచ్ భాష ఆవిర్భవించింది. ఫ్రాన్స్ దేశంలోనూ నాటక కళ బాగా అభివృద్ధి చెందింది. ఫ్రెంచ్ నాటక రచయితల్లో పియరీ కార్నియవ్, జీన్‌రేసిన్, మోలియర్, వాల్టేర్, రూసో, ఎమిలీజోలా, మేటర్‌విరు, శామ్యూల్ బెకెట్, యూజినీ ఇయనెస్కో, జీన్‌పాల్ సాత్రే, ఆల్బర్ట్‌కామూ వంటి ప్రఖ్యాత రచయితలు ఫ్రెంచ్ నాటకరంగాన్ని సుసంపన్నం చేశారు. జీన్‌రేసిన్ ఫ్రెంచి నాటకాలు గ్రీకు, రోమన్ విషాద నాటకాలకు ధీటైనవని నిరూపించి, అనంతర రచయితలకు మార్గదర్శకుడ య్యారు. ఈయన రాసిన విషాదాంత నాటకాల్లో ఆంద్రోమాన్, బెరినైన్, ఫెద్రా ప్రసిద్ధమైన నాటకాలు. ఈయన రాసిన ఫెద్రా అనే నాటకం మన చిత్రాంగి, సారంగధరుల నాటకాన్ని పోలిన టువంటిది. గ్రీకు నాటకం హిప్పోలిటస్ అనే నాటకం ఈ నాటకానికి ఆధారం. మన ఆంధ్రనాటక పితామహుడు ధర్మవరం రామకృష్ణామాచార్యులు రాసిన విషాద సారంగధరం ఈసమయంలో గుర్తుకురాక తప్పదు. సవితి కొడుకును ప్రేమించిన ఫెద్రా అనే యువతి కథ ఇది. మొలియర్ ప్రపంచ ప్రసిద్ధ హాస్య నాటకకర్తగా పేరు గడించాడు. ఎమిలీజోలా 'నేచురలిజం'ను అనుసరించి, నాటకాలు రాశారు. తరువాత కాలక్రమంలో జర్మన్, అమెరికా, బ్రిటన్, చైనా, జపాన్, రష్యా దేశాలతో పాటు పోలెండ్, ఐర్లాండ్, దేశాల్లో నాటక రంగం పురోభివృద్ధి చెందింది.

### జర్మనీలో జాతీయ నాటకశాల..

జర్మనీలో 17వ శతాబ్ది ఉత్తరార్థం వరకు సాంస్కృతిక కార్యకలాపాలకు వేదిక ఏర్పడలేదు. అయినా గ్రీకు, రోమన్ సాంప్రదాయాల పద్ధతిలో నాటకాలు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జర్మనీ దేశపు ప్రసిద్ధ నాటక రచయితల్లో గొట్టోల్డ్ ఎఫ్రయిమ్ లెస్సింగ్ ప్రథముడిగా చెప్పుకోవచ్చు. ఈయన తర్వాత క్రిస్టోఫ్ మార్టిన్ వీలాండ్ చక్కటి భాషలో షేక్స్‌పియర్ రాసిన 22 నాటకాలను జర్మనీలోకి అనువదించాడు. జర్మనీలో 1755లో గోతాలో మొదటి జాతీయ నాటకశాల నిర్మించబడింది. తరువాత అన్ని ముఖ్య పట్టణాల్లో నాటకశాలలు వెలిశాయి. జర్మనీలో గెటే షిల్లర్, ఇఫ్‌లాండ్ మొదలైనవారు జర్మనీ నాటక రంగానికి ఇతోధిక సేవ చేశారు. గెటే నాటకాల్లో ప్రసిద్ధమైనది 'డాక్టర్ ఫాస్ట్'. సృష్టి రహస్యాన్ని ఛేదించడానికి తన ఆత్మను సాటన్‌కు అప్పగించడమే ఈ నాటకంలోని ప్రధానాంశం. నవ సమాజాన్ని దృష్టిలో వుంచుకొని 1907లో స్థాపించిన మ్యూనిచ్ ఆర్ట్ థియేటర్‌లో రంగస్థల నిర్మాణాల్లో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. రీన్‌హార్ట్ జర్మనీలో మరొక ప్రసిద్ధ నటుడు. నాటక ప్రదర్శనలో అన్ని శాఖల మీద పట్టు వుండాలన్నది రీన్‌హార్ట్ విశ్వాసం.

### అమెరికాలో.. ఆర్థర్ మిల్లర్‌తోనే ప్రఖ్యాతి..

అమెరికాకు స్వాతంత్ర్యం లభించిన తరువాతనే నాటక రంగంలో ఆశారేఖలు ప్రసరించాయి. అమెరికా నాటక రంగానికి ప్రఖ్యాతి తెచ్చిన వారిలో ఆర్థర్‌మిల్లర్, సమకాలిక సమస్యలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన రచయిత. 'ది డెత్ ఆఫ్ ఎ సేల్స్‌మెన్' ఈయనకు సుస్థిర స్థానం సంపాదించి పెట్టింది. కొత్త ఒరవడిని సృష్టించినవారిలో ఎల్మర్‌రైస్, నీల్‌సైమన్ ప్రముఖులు. రైస్ రాసిన 'ఆన్‌ట్రయిల్', సైమన్ మధ్యతరగతి మనస్తత్వాన్ని చిత్రీకరించిన 'ఆడ్‌కపుల్, చాప్టర్‌టు' ఆయనకు పేరు తెచ్చాయి.

### బ్రిటన్‌లో.. షేక్స్‌పియర్ నాటకాలు

బ్రిటన్‌లో నాటక రంగానికి సేవ చేసినవారిలో ప్రథముడు షేక్స్‌పియర్. ఆయన సృష్టించిన పాత్రలు నేటికీ జనసామాన్యంలో శాశ్వతంగా నిలిచిపోయాయి. ఆయన సమకాలీకులు బెన్ జాన్సన్, ఫ్లెచర్. వీరు కూడా నాటక రంగానికి ఎనలేని సేవ చేశారు. బెన్‌జాన్సన్ రాసిన 'వాల్‌పోన్, ది ఆల్ కెమిస్ట్' మొదలైన నాటకాల్లో సుప్రసిద్ధులు. ఈయనను ప్రభుత్వం ఆస్థాన కవిగా నియమించి, ఉపకారవేతనం ఇచ్చింది. సోమర్ సెట్ మామ్ కూడా 19వ శతాబ్దం చివరలో నాటక రచనకు పూనుకున్నాడు. 'లేడీ ఫ్రెడరిక్, మిసెస్‌డాట్' వంటి ఆహ్లాదకర నాటకాలు రచించాడు. 1908లో మామ్ రాసిన నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు. 'ది ఎక్స్‌ప్లోరర్, ది సర్కిల్, ది కాన్‌స్టాంట్ వైఫ్' మొదలైన మామ్ నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు.ఆంగ్ల నాటక రంగంలో ప్రయోగాత్మక నాటకాలు రాసిన వారిలో హెరాల్డ్‌ప్రింటర్ ప్రముఖులు. ఈయన సుమారు 15 నాటకాలు రచించారు. ప్రింటర్ నాటకాలు అబ్సర్డ్ శైలికి చెందినవి. 'ది హౌమ్ కమింగ్, సైలెన్స్, బిట్రేయిల్' మొదలైనవి ముఖ్యమైనవి. ప్రింటర్‌కు 2005లో నోబెల్ బహుమతి లభించింది.

### చైనీస్ లిటిల్ థియేటర్ ఉద్యమం..

చైనాలో 1280 నుంచి నాటక రంగం అభివృద్ధి చెందింది. ఈనాటికీ చైనాలో 14వ శతాబ్దపు సాంప్రదాయ పద్ధతుల్లోనే నాటకాల్ని ప్రదర్శిస్తున్నారు. అలానే నడుస్తున్నాయి కూడా. 19వ శతాబ్దం రెండో భాగంలో 'పెకింగ్ ఒపెరా' అనే నూతన సంగీత బాణీలో నాటక ప్రదర్శనలు ఆరంభమయ్యాయి. అది ఇప్పటికీ ప్రజాదరణ పొందుతోంది. లిటిల్ థియేటర్ ఉద్యమం 1981 తర్వాత చైనాలో ప్రారంభమైంది. ఇది మన వీధి నాటకాల వంటిది. చైనాలో జింగ్ జియాంగ్, శామ్యూల్ బెకెట్, బెర్టోల్ట్ బ్రెక్ట్ మొదలైనవారు ప్రముఖులు. జియాంగ్ రచనల్లో బెకెట్, బ్రెక్ట్ రచనా పోకడలు కనిపిస్తాయి. అధికార పార్టీ ఈయన రచనలను నిషేధించింది. జియాంగ్ రాసిన 'ది అదర్ ఫోర్' నాటకాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2000లో నోబెల్ బహుమతికి ఎంపిక చేసినా ఆయన నిరాకరించారు.

### జపాన్‌లో మూడురకాల ప్రదర్శనలు..

జపాన్‌లో జిగాకు, బుగాకు, సరుగాకు అనే మూడు రకాల కళా ప్రదర్శనలు చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. ఇప్పుడు బుగాకు పద్ధతి ప్రదర్శనా రూపమే 'ణో' (ఎన్.ఓ.హెచ్) నాటక ప్రక్రియకు ఆధారం. ఇప్పుడు 'ణో' నాటకాలే ప్రదర్శిస్తున్నారు. 20వ శతాబ్దంలో జపాన్ రంగస్థలంలోకి పాశ్చాత్య నాటకాలు ప్రవేశించాయి. జపాన్‌లోని ఫ్రీ థియేటర్ సొసైటీ షేక్స్‌పియర్, ఇబ్సన్, బెర్నార్డ్ షా మొదలైనవారి నాటకాలను అనువదించి ప్రదర్శిస్తోంది.

### అంతిమంగా స్పృశించేది నాటకమే..

'నాటకాంతం హి సాహిత్యం' అన్నాడు మహాకవి కాళిదాసు. అంటే అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పృశించవలసిన అంకం నాటకమని అర్థం. కవిత్వం, వ్యాసం, కథ.. ఇలా అన్ని సాహిత్య ప్రక్రియలను స్పృశించిన తరువాత మాత్రమే నాటకాన్ని రచించాలన్నాడు. అప్పుడు మాత్రమే నాటక రచనకు నిండుదనం చేకూరుతుందని ఆయన భావన. ప్రపంచ సాహిత్యంలో "మాళవికాగ్నిమిత్రం", "అభిజ్ఞాన శాకుంతలం" వంటి నాటకాల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోయిన కాళిదాసు అభిప్రాయం నూటికి నూరుపాళ్ళూ నిజమని ఆధునిక రచయితలు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారు. నాటకానికి అంత శక్తి ఉంది. కాబట్టే, "నాటకం రసాత్మకం కావ్యం" అన్నాడు.

నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువుపట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకొంటూ రంగప్రవేశం చేస్తాయి. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను 'చిందు భాగవతము, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట' అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని అర్థం చేసుకొవచ్చు.

### తెలుగు రాష్ట్రాల్లో..

ప్రముఖ హాస్య రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం 1889లో నాటక రచన ఆరంభం చేశారు. వీరి నాటకాలలో "గయోపాఖ్యానం" సుప్రసిద్ధమైనది. 1891లో "నాగానంద" ఆంధ్రీకరణతో తెలుగు నాటకరంగంలో అడుగుపెట్టిన వేదం వెంకటరాయశాస్త్రి రచించిన "ప్రతాపరుద్రీయం" బహుళ ఖ్యాతి పొందింది. కల్పనా శక్తి రచయితకు సాహిత్య రంగంలో ఎంతటి ఉన్నత స్థానాన్ని అందిస్తుందో ఈ నాటకమే ఉదాహరణ. ఈ నాటకంలో వీరి కల్పిత పాత్రైన యుగంధర మంత్రి చారిత్రక పురుషుడుగా ఆంధ్ర సారస్వతంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు. అట్లే పేరిగాడు, విద్యానాథుడు, చెకుము కు శాస్త్రి, ఎల్లి మొదలగు పాత్రలు వీరి రచనా చమత్కారం వలన చిరస్మర ణీయమైన పాత్రలుగా రూపొందారు. సుమారు 138 సంవత్సరాల చరిత్ర కలిగిన సురభి కళాకారులు నేటికీ ఎక్కడ నాటకం ఉందంటే అక్కడికి పెట్టేబేడా సర్దుకుని పొట్ట చేతబట్టుకుని వెళ్లి నాటకం ఆడుతున్నారు. ఎక్కడో ఒక మూలనైనా రంగస్థల కళలను ఆదరించే మారాజులు లేకపోతారా అని వారి ధీమా.

### వ్యవహారిక భాషలో సంచలనం..

1887లో ప్రకటితమైన గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892, ఆగస్టులో విజయనగరంలోని జగన్నాథ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది.

"ప్రతాపరుద్రీయం", "కన్యాశుల్కం" రెండు రాత్రుల రూపకాలు కాగా 1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీనివాసరావుగారు. వీరు అధికంగా చారిత్రక నాటకాలు రచించడంచేత "చారిత్రక నాటక పితామహుడు"గా పేరొందారు. అదేవిధంగా పానుగంటి లక్ష్మీ నరసింహారావు రచించిన తొలి నాటకం "నర్మదా పురుకుత్సీయము" 1900లో ప్రకటితమైంది.

ముప్పైకి పైగా స్వతంత్ర నాటకాలు రచించిన వీరికి షేక్స్పియర్ ఆదర్శం. వీరి వచన రచన వ్యావహారికానికి దగ్గరగా ఉండే సరళ గ్రాంధికం. వీరి రచనలలో లోకోక్తులు, పలుకుబడులు అధికం. వీరి నాటకాలలో "రాధాకృష్ణ", "పాదుకాపట్టాభిషేకం", "కంఠాభరణము" ప్రసిద్ధమైనవి. "కంఠాభరణము" తెలుగులో పరిపూర్ణమైన స్వతంత్ర స్వతంత్ర ప్రహసనము. 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగురాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలకూ వ్యాపించాయి.

### పెన్షన్ ఇచ్చి గౌరవించాలి..

సినిమాకి ముందు నాటకాలకు విపరీతమైన ఆదరణ ఉండేది. విలియం షేక్స్పియర్ వంటి ఆంగ్ల కవులు విషాదానికి, హాస్యం జోడించి రచనలు చేశారు. ప్రస్తుతం నాటకాలు ఒకవైపు ప్రేక్షకుల ఆదరణ లేక, మరోవైపు ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేక ఉనికిని కోల్పోతున్నాయి. కళాకారులు కూడా ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు నాటకాలను ప్రోత్సహించాలి. కళాకారులకు తగిన గౌరవం ఇవ్వాలి. వారికి అధిక మొత్తంలో పెన్షన్ ఇవ్వాలి.

# అడవుల్లో షికారు





వన్యప్రాణుల్ని దగ్గర్నుంచి చూడాలంటే జూకి వెళ్లాలి. కానీ ఎన్‌క్లోజర్‌లలోకంటే అడవిలో స్వేచ్ఛగా విహరించే జంతువుల్ని చూస్తే ఆ మజానే వేరు. ఇలాంటి అనుభవాన్ని సొంతం చేసుకోవాలంటే ఈ ఫారెస్ట్ డెస్టినేషన్ ప్లాన్ చేయాలి.

పెరియార్ వైల్డ్‌లైఫ్ శాంక్చురీ

777 కి.మీ విస్తీర్ణం ఉన్న ఈ శాంక్చురీ కేరళలో ఉంది. దీన్లో అడవి దున్నలు, సాంబార్ డీర్, అడవి పందులు, వెయ్యి దాకా ఏనుగులు, 35 నుంచి 40 పులులు ఉన్నాయి. మౌంటెన్ సీనరీ, జంగిల్ వాక్‌కు అనుకూలమైన ఈ శాంక్చురీ జంతు ప్రేమికులకు కన్నుల పండగే! దీని నడిబొడ్డున ఉన్న కృత్రిమ సరస్సు శాంక్చురీ మొత్తానికి ప్రధాన ఆకర్షణ. 1895లో బ్రిటిషర్లు వన్యప్రాణుల దాహార్తి తీర్చటం కోసమే ఈ కొలనును ఏర్పాటు చేశారు. ఉదయం ఈ కొలను దగ్గరకు చేరుకుంటే దాదాపు అన్ని రకాల వ న్య ౖపా ణ ు ల న ు చూడొచ్చు. ఇందుకోసం ఇక్కడ బోట్ క్రూజ్‌లు అందుబాటులో ఉంటాయి. బోట్ మీద అప్పర్ డెక్ మీదకు చేరుకుంటే ఈ జంతువుల్ని స్పష్టంగా చూసే వీలుంటుంది. ప్రయాణ సమయానికి గంట ముందే పడవ దగ్గరికి చేరుకుంటే నచ్చిన సీట్లో కూర్చోవచ్చు. ఉదయం 7 గంటల క్రూజ్ అన్ని రకాల అనుకూలమైనది. ఇలా కుదరకపోతే సొంతంగా బోట్ అద్దెకు తీసుకునే వెసులుబాటు కూడా ఉంది. అడవిలో నీళ్లు లేనప్పుడు మాత్రమే జంతువులు ఈ సరస్సు దగ్గరకు వస్తాయి. కాబట్టి వర్షాకాలంలో కాకుండా వేసవిలోనే ఈ ట్రిప్ ప్లాన్ చేసుకోండి.

ఇలా చేరుకోవచ్చు: పెరియార్‌కు దగ్గరున్న ఎయిర్‌పోర్ట్‌లు తమిళనాడులోని కొచ్చి లేదా మధురై. రైల్లోనైతే కొట్టాయం వరకూ వెళ్లొచ్చు. రోడ్డు ద్వారానైతే మధురై, కుమిలి, ఎర్నాకుళంల నుంచి నేరుగా బస్సులుంటాయి. విశాఖపట్నం నుంచి కొచ్చికి విమానాలున్నాయి. రానుపోను ఛార్జీ 11 వేలు. అక్కడికి చేరుకుని టాక్సీలో శాంక్చురీ ఉన్న టెక్కడి చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచైతే కొచ్చికి నేరుగా విమానంలో చేరుకుని అక్కడినుంచి 154 కి.మీ దూరంలో ఉన్న టెక్కడికి క్యాబ్‌లో వెళ్లిపోవచ్చు. వైజాగ్, హైదరాబాద్‌ల నుంచి ట్రైన్ అయితే కొట్టాయం వరకు చే ర ు క ు ని అక్కడినుంచి క్యాబ్ ద్వారా టెక్కడికి వెళ్లాలి. ఛార్జీలు 600 నుంచి 800 రూ.

ముదుమలై సఫారీ

తమిళనాడులోని మైసూరు, ఊటీల మధ్యలో ఉన్న ముదుమలై నేషనల్ పార్క్ వన్యప్రాణులకు నిలయం. విస్తారమైన ఈ చిక్కని అడవిలో ఏనుగులు, అడవిదున్నలు మొదలు పులులు కూడా ఉంటాయి. ఈ నేషనల్ పార్క్‌లో సఫారీలే ప్రత్యేక ఆకర్షణ. అడవిగుండా తెప్పకాండు జంక్షన్ దాటి పది కి.మీ ప్రయాణిస్తే సఫారీ ఆఫీస్ చేరుకోవచ్చు. ఇక్కడ జీప్, వ్యాన్, ఎలిఫెంట్ సఫారీల్లో నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చు. ప్రతి ఉదయం, సాయంత్రం వ్యాన్ సఫారీ ఉంటుంది. సఫారీ 30 నిమిషాలపాటు సాగుతుంది. ఇక జీప్ సఫారీ అడవి లోపలికి వెళ్లకపోయినా ప్రధాన ప్రదేశాలను చుట్టి వస్తుంది. ప్రైవేటు జీప్ ఆపరేటర్లు నడిపే వీటిని తెప్పకాడు సఫారీ ఆఫీసు దగ్గరే ఎక్కాలి. ఏనుగు సఫారీని ఇక్కడి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నడుపుతుంది. టిక్కెట్లు ఊటీలోని ఫారెస్ట్ ఆఫీసలోనే కొనాలి. సఫారీ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎలిఫెంట్ ఇంటరాక్టివ్ క్యాంప్‌లో ఏనుగులకు ఆహారం పెట్టడం, వాటి చేత చిన్న చిన్న పనులు చేయించటంలాంటివి చూడొచ్చు. ముదుమలై ట్రైబల్స్ తయారుచేసిన ఉత్పత్తులు ముదుమలై టైగర్ రిజర్వ్ సావనీర్ షాప్‌లో కొనుక్కోవచ్చు.

ఇలా చేరుకోవచ్చు: హైదరాబాద్ నుంచి కోయంబత్తూరుకు విమానంలో వెళ్లి అక్కడినుంచి క్యాబ్ ద్వారా ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 4 వేలు. ట్రైన్‌లో కూడా ఇదే దారి. ఖర్చు 2500. విశాఖపట్నం నుంచి వెళ్లాల్సివస్తే ట్రైన్‌లో నేరుగా కోయంబత్తూరు వెళ్లి అక్కడినుంచి క్యాబ్‌లో ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 2000.

కన్హా నేషనల్ పార్క్

మధ్యప్రదేశ్‌లోని కన్హ నేషనల్ పార్క్‌లో పులులు, చిరుతపులులు, జింకలు, అడవిదున్నలు, 300 రకాల పక్షులు చూడొచ్చు. ఈ అడవిలో ప్రవేశించటానికి మూడు దార్లుంటాయి. వీటిలో ఫేమస్ గేట్ ఖతియా. ఇది ఖతియా గ్రామంలో ఉంటుంది. మిగతా రెండు ముక్కి, సరాహి. కన్హా సఫారీలో విహరించాలంటే ప్రయాణానికి 120 రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో టిక్కెట్స్ రిజర్వ్ చేసుకోవాలి. వీటిలో కేవలం 10 శాతం టిక్కెట్లను ఓపెనింగ్‌కి 10 నిమిషాలముందు సఫారీ గేటు దగ్గర విక్రయిస్తారు. అడవిలో మరింత లోపలికి వెళ్లాలనుకుంటే దానికి అదనంగా చెల్లించాలి. ఉదయం 6 నుంచి 11 గంటలవరకూ, మధ్యాహ్నం 3 నుంచి 6 వరకూ రెండు సఫారీ స్లాట్స్ ఉంటాయి. వీటిలో ఉదయం సఫారీ ఎంచుకుంటే పులుల్ని చూసే వీలుంటుంది.

ఇలా చేరుకోవాలి: హైదరాబాద్ నుంచి నాగపూర్, జబల్‌పూర్, రాయ్‌పూర్...వీటిలో ఏదో ఓ చోటికి చేరుకుని అక్కడినుంచి టాక్సీలో పార్క్‌కు చేరుకోవచ్చు. విమాన ఛార్జీ 3 వేలు. విశాఖపట్నం నుంచి కూడా ఇదే దారిన వెళ్లాలి. విమాన చార్జీ 3 వేలు. ట్రైన్‌లో వెళ్లాలంటే దగ్గరున్న గోండియా జంక్షన్‌కు చేరుకుని అక్కడినుంచి పార్క్‌కు చేరుకోవచ్చు.

సత్పుర నేషనల్ పార్క్

ఈ పార్క్ మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్‌లో ఉంది. లోతైన లోయలు, ఎత్తైన కొండ చరియలు, వాటర్‌ఫాల్స్, సాల్ చెట్లతో నిండిన చిక్కని అడవి ఈ నేషనల్ పార్క్ ప్రత్యేకతలు. ఇక ఈ అడవిలోని జంతువులను చూడటానికి ఇక్కడ రకరకాల సఫారీలు ఉంటాయి. కేవలం పులుల కోసమే ప్రత్యేకించిన ఎలిఫెంట్ సఫారీలో ఏనుగుల మీదకి ఎక్కి పులులను ఎంతో దగ్గర్నుంచి చూసి ఫొటోలు తీసుకోవచ్చు. ఇలా కాదనుకుంటే సొంతంగా గంట రెండు గంటలపాటు ఏనుగులను అద్దెకు తీసుకుని అడవిలో విహరించొచ్చు. బోట్, కనోయి లేదా కయాక్‌ల మీద నది ఒడ్డున ప్రయాణిస్తూ పక్షుల్ని చూడొచ్చు. హోటల్‌వాళ్లు ఏర్పాటుచేసే జీప్ సఫారీలు కూడా ఎంచుకోవచ్చు.

ఇలా చేరుకోవాలి: ఈ పార్క్‌కు దగ్గరగా భోపాల్, జబల్‌పూర్, నాగపూర్‌ల్లో విమానాశ్రయాలున్నాయి. కాబట్టి అక్కడికి విమానం ద్వారా చేరుకుని టాక్సీ ద్వారా పార్క్‌కు చేరుకోవచ్చు. ఇక్కడికి దగ్గర్లోని రైల్వే స్టేషన్లు ఇటార్సి, పిపారియా, సోహగ్‌పూర్‌లో ఉన్నాయి. ఇక్కడికి చేరుకుని టాక్సిలో పార్క్‌కు వెళ్లొచ్చు. విమానంలో వెళ్లాలంటే విశాఖపట్నం నుంచి ముందుగా హైదరాబాద్ లేదా ఢిల్లీ చేరుకుని అక్కడినుంచి భోపాల్‌కు మరో విమానంలో వెళ్లాలి. మొత్తం ప్రయాణానికి 10 వేలు ఖర్చువుతుంది. భోపాల్ నుంచి పార్క్‌కు నేరుగా ట్రైన్లున్నాయి. ఛార్జీ 600. హైదరాబాద్ నుంచైతే భోపాల్‌కు విమాన ఖర్చు 4 వేలు, ట్రైన్ ఖర్చు 1400. బస్‌లో వెళ్లాలంటే నాగ్‌పూర్ అక్కడినుంచి భోపాల్ చేరుకోవచ్చు. మొత్తం ఖర్చు 1400.

# లంకలో రామాయణ యానం

రావణుడు సీతను ఎత్తుకెళ్లి దాచిన ప్రదేశం. హనుమంతుడు దహనం చేసిన నగరం. లక్ష్మణుని కోసం ఆంజనేయుడు తెచ్చిన సంజీవని పర్వతం ఉన్న ప్రదేశం. రాముడు రావణుణ్ణి సంహరించిన స్థలం. అదే.. శ్రీలంక. రామాయణానికి సంబంధించిన ఎన్నో ఆనవాళ్లను ఇప్పటికీ పదిలంగా దాచుకున్న శ్రీలంకను తప్పక సందర్శించాల్సిందే. ఆ వివరాలు ఇవి.

సీతమ్మను వెతుకుతూ లంకను చేరిన హనుమంతుడు ఆ నగర సౌందర్యాన్ని చూసి అబ్బురపడ్డాడట. ఇది లంకా పట్టణమేనా? పొరపాటున స్వర్గలోకానికి వచ్చానా? అని అనుకున్నాడట. హనుమంతుణ్ణి సైతం మైమరపింప చేసిన లంకానగర శోభ శ్రీలంకలో ఇప్పటికీ కనిపిస్తూనే ఉంటుంది.

గుర్లపోత : రావణుడికి సంబంధించిన అయిదు విమానాశ్రయాలను లంకలో చూడొచ్చు. గుర్లపోతలో విమాన మరమ్మత్తు కర్మాగారం కూడా ఉంది. వాల్మీకి రామాయణంలోనూ ఈ గుర్లపోత ప్రస్తావన ఉంది. రావణుడి విమానం పెద్ద నెమలి ఆకారంలో ఉండేదట. దీనిని సింహళ భాషలో గుర్లపోత అంటారు. అంటే పక్షివాహనం అని అర్థం. విమానాన్ని సింహళ భాషలో దండు మోనరా అంటారు. అంటే ఎగిరే నెమలి అని అర్థం.



సీతా కొటువ : సీతమ్మ కోట అని పిలుస్తారు. సీత ఇక్కడే ఉండేదని చెప్తారు.

అశోకవనం : అశోకవాటిక అని పిలిచే ఈ వనంలోనే సీతాదేవిని రావణుడు బంధించి ఉంచాడు. ఇక్కడి ప్రక ృతి శోభకు సీతమ్మ మురిసి, తనకు త్వరగా వశమవుతుందని ఆశించాడు. ఈ ప్రదేశంలో ఎవరు ప్రతిష్ఠించారో తెలియని వేల ఏళ్ల నాటి సీతారామచంద్రుల విగ్రహాలు మనకు కనిపిస్తాయి. తప్పక చూడాల్సిన ప్రదేశం ఇది.

సీత ఎలియా : సీత ఎలియా అంటే రావణుడు సీతమ్మను ఇక్కడికి రథంలో తెచ్చేందుకు వాడిన దారి అని అర్థం. సీతాదేవి కన్నీటితో ఏర్పడిన నీటికుండ అని ఇక్కడి ప్రజల విశ్వాసం పక్కనున్న వాగులో సీతమ్మ సాన్నం చేసేదని చెప్తారు. ఈ నీటి కుండాన్ని ఆనుకుని హనుమంతుని అడుగులను ఇక్కడ చూడొచ్చు. వీటిలో కొన్ని అడుగులు పెద్దవి, కొన్ని చిన్నవి ఉంటాయి. హనుమంతుడు తన ఆకారాన్ని మార్చుకోగలడు అన్నదానికి ఇవి సంకేతంగా కనిపిస్తాయి.



ఉస్సంగోడ : ఇది రావణుడి విమానాశ్రయం. ఇక్కడికి సమీపంలోని మొక్కల్లో నల్లమట్టి ఉంటుంది. ఇది మామూలు నల్లరేగడి మట్టో లేక మరొకటో కాదు. బాగా కాలిపోయి ఉన్నట్లు కనిపించే మట్టి ఇది. ఈ మట్టి ఇలా ఎందుకు ఉందో ఇప్పటి వరకు ఏ శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. హనుమంతుడి లంకాదహనం కారణంగా మట్టి ఈ విధంగా మారిందని చెబుతుంటారు.

ఇస్త్రిపుర : అంటే స్త్రీలు సంచరించే ప్రాంతం అని అర్థం. హనుమంతుడు లంకకు వచ్చి బీభత్సం చేసిన తరువాత రావణుడు ముందు జాగ్రత్త చర్యగా రావణుడు సీతాదేవిని అశోకవాటిక నుంచి ఇస్త్రిపురకు తరలించాడట. ఇక్కడి నుంచి కూడా రావణగోడా అనే ప్రాంతానికి సీతను తరలించినట్టు చెప్తారు. అది ఇస్త్రిపురకు మరోవైపున ఉంది.

గాయత్రి పీఠం (లంకాధీశ్వరార్ ఆలయం) : మేఘనాధుడు(ఇంద్రజిత్తు) తపస్సు చేసి శివుడిని మెప్పించిన స్థలం. ఇక్కడి శివలింగం నర్మదానది నుంచి వచ్చిందట. ఇది ఇక్కడి మొదటి గాయత్రి పీఠం.

పాతాళలోక : ఇది మైరావణుడి రాజ్యం. రామలక్ష్మణులను అపహరించిన మైరావణుడు వారిని ఈ ప్రదేశంలోనే దాచాడు. హనుమంతుడు వచ్చి మైరావణునితో పోరాడి రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. ఈ ప్రదేశం అత్యంత అద్భుతంగా ఉంటుంది.

సంజీవని పర్వతం : ఇది రితిగలలో ఉంది. మేఘనాధుడి నాగాస్త్రానికి మూర్ఛపోయిన లక్ష్మణుడికి స్పృహ తెప్పించడానికి హనుమంతుడు సంజీవని మూలిక తెచ్చేందుకు వెళ్తాడు. అయితే సంజీవని మూలిక ఏదో తెలియక మొత్తం కొండనే పెకిలించుకుని వస్తాడు. అది అయిదు ముక్కలై రుమసల, ఇంగాల్, రితిగల, తొలుకొండ, ఇంగిరిపితియ అనే ఐదు చోట్ల పడిందట. ఈ పర్వతాన్ని రామసోలా అని ఇక్కడి ప్రజలు పి లు స్తా రు. ఈ పర్వతం ఒక విచిత్రమైన పర్వతం. ఇది ఆంజనేయుడు తీసుకువచ్చిన సుమేరు పర్వతమే అనడానికి అనేక కారణాలున్నాయి. ఇలాంటి పర్వతభాగం శ్రీలంకలో మరెక్కడా కనిపించదు. మనకు ఇది మామూలు కొండ. కానీ శ్రీలంక ప్రజలకు ఆసుపత్రిగా ఉపయోగపడుతుంది. ఈ పర్వతంలో దొరికే మొక్కలన్నీ ఔషధ మొక్కలే కావటం గమనార్హం. ఈ ఔషధ మొక్కలు పెరగాలంటే ప్రత్యేకమైన మట్టి కావలసి ఉంటుంది. ఈ కొండపై మనకు కనిపించే మట్టి హిమాలయాల్లో మాత్రమే సాధారణంగా కనిపిస్తుంది.

కెలీనియా : రావణుడి తమ్ముడు విభీషణుడి రాజభవనం ఉన్న ప్రాంతం. ప్రస్తుతం బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్న శ్రీలంకలో కెలీనియా చాలా ముఖ్యమైన ప్రదేశం. బుద్ధ భగవానుడు ఈ ప్రాంతానికి వచ్చినట్టు చరిత్ర చెబుతుంది. బౌద్ధులు శ్రీలంకకు వస్తే కెలీనియా చూడకుండా వెళ్లరు. ఆ పక్కనే విభీషణుడి భవనాన్నీ సందర్శిస్తారు. లంక పార్లమెంటులో విభీషణుడి చిత్రపటం సైతం ఉంటుంది.

దునువిల : ఈ ప్రదేశాన్ని కూడా తప్పక చూడాలి. ఇదొక సరోవరం. దునువిల అంటే బాణాన్ని ప్రయోగించిన సరోవరం అని అర్థం. రాముడు రావణుడిపై ఇక్కడే బ్రహ్మాస్త్రం ప్రయోగించాడని చెప్తారు. దీనిపక్కనే ఒక ఎత్తైన కొండ ఉంటుంది. ఇక్కడి నుంచే రామసైన్యాన్ని మొదటిసారి చూశారట.

కటరగమ : యుద్ధం చివరి రోజున ఇంద్రుడి కోరికపై కార్తికేయుడు యుద్ధరంగానికి వచ్చాడట. అందుకు గుర్తుగా ఇక్కడ కార్తికేయుడి ఆలయం కనిపిస్తుంది.

ఎహంగల : అంటే బెడ్‌రాక్ (విశ్రామరాయి) అని అర్థం. ఇక్కడే రావణుడి దేహాన్ని ప్రజలు చివరిసారి నివాళి అర్పించేందుకు ఉంచారట. ఈ కొండ 3 మైళ్ల దూరం నుంచి, మూడు పక్కల నుంచి స్పష్టంగా కనిపిస్తుందట.

దివురుంపోల : దీనర్థం ఒట్టు వేసిన ప్రదేశం. ఇక్కడే సీతమ్మ అగ్నిపరీక్షకు గురై నిలిచిందట. శ్రీలంక న్యాయవ్యవస్థ కూడా ఇక్కడి ఆలయాన్ని గౌరవించి ఇక్కడ వివాదాలకు తీర్పు చెప్పటాన్ని సమ్మతిస్తుందట.

మునీశ్వరం : రాముడు పుష్పకవిమానంలో తిరిగి వెళ్తుండగా రావణుడిని చంపిన బ్రహ్మహత్యాపాతకం వెంట పడసాగింది. అయితే ఈ మునీశ్వరం అనే ప్రాంతానికి రాగానే ఆ దోషం రాముడికి కనిపించలేదట. వెంటనే శివుణ్ణి ప్రార్థించి దోష నివ ృత్తికి ఉపాయం కోరగా శివుడు మానవారి, తిరుక్కోణేశ్వరం, తిరుకేదేశ్వరం, రామేశ్వరంలో శివలింగాలు ప్రతిష్ఠించమని ఆదేశించాడట.

తిరుక్కోణేశ్వరం : ఇక్కడ అగస్త్య మహాముని శివుడి ఆజ్ఞతో ఆలయం నిర్మించాడట. రాముడు ఇక్కడి లింగాన్ని ఆరాధించినట్లు చెప్తారు. ఈ ఆలయాన్ని దర్శించాల్సిందే.

కన్నియ : తన తల్లి అంత్యక్రియల తరువాత స్నానాదులకు మంచి నీరు కరువైందట. అప్పుడు రావణుడు తన త్రిశూలంతో ఏడుసార్లు నేలను గట్టిగా కొట్టాడట. దీంతో ఏడు ప్రాంతాలలోని నీటి ధార ఉబికి వచ్చింది. సముద్రానికి దగ్గరలో మంచినీటి బావులు ఇవి. ఈ ఏడింటిలో నీటి ఉష్ణోగ్రతలు ఏడు రకాలుగా ఉంటాయి. ప్రత్యక్షంగా వాటిని చూడొచ్చు.

సొరంగ మార్గాలు : రావణుడి నిర్మాణ నైపుణ్యాన్ని చాటి చెప్తూ ఇక్కడ అనేక భూగ ృహాలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి.

ఇవి మానవ నిర్మితాలని తెలుస్తుంటుంది. ఆనాటి నైపుణ్యం తెలియాలంటే ఈ సొరంగాలను తప్పక చూడాల్సిందే.

ఎలా చేరుకోవచ్చు ? : హైదరాబాద్, విశాఖపట్నం నుంచి కొలంబొకు విమానసర్వీసులున్నాయి. వీసా తీసుకోవడం తప్పనిసరి. రానుపోను విమాన చార్జీలు 15 వేల రూపాయలు అవుతాయి .

# నోవోటెల్ ఇమాజికా కొత్త సెలవు విడిది



దైనందిన జీవితం నుంచి బయటపడి కోరుకున్నట్లుగా గడిపేందుకు అనువైన ఒక చక్కని ప్రదేశమే థీమ్ పార్క్ ఇమేజికా. ఒక నే పథ్య పార్క్, ఒక వాటర్ పార్క్, స్నో పార్క్ ఒక హోటల్ ఇలా అన్నింటినీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా ఇమేజికా మీకు ఒకేచోట అందిస్తుంది. అత్యాధునికమైన హోటళ్లల్లో తలమానికం లాంటిది నోవోటెల్ ఇమేజికా. విభిన్నమైనవన్నీ ఒకే చోట కేంద్రీక ృతమై ఉన్నాయి. ఈ సెలవు విడిదిని మరింత ఉత్సాహంగా మార్చేందుకు గాను, త్వరలోనే ఆసియాలోనే అతి పెద్దదైన స్నో పార్క్ కూడా ఇమేజికాలో ప్రారంభం కానుంది. ఈ విషయమై "భారతదేశంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సెలవులు గడిపే అనుభూతిని కలిగించే ప్రదేశాన్ని ఏర్పాటుచేయడం, ఒక కమ్మని కల సాకారమైనట్లు అనిపిస్తోంది. ఇతర దే శాలకు వెళ్లే పనిలేకుండా దేశంలోనే విడిది కోరుకునే వారికి అత్యుత్తమమైన కేంద్రమిది. మా అతిథులనుంచి వచ్చిన స్పందనలతో మీటింగ్‌లు, ఇన్సెంటివ్‌లు, కాన్ఫరెన్స్‌లు, ఎగ్జిబిషన్లతో పాటు పెళ్లిళ్లు, కుటుంబ సెలవు పర్యటనలకు అనుకూలంగా ఇమేజికాను రూపొందిస్తున్నాం" అన్నారు యాడ్‌ల్యాబ్స్‌కు చెందిన పూజా శెట్టిదేవరా. ఇమేజికాలో నడిచే విలాసవంతమైన నాటకంలో ఎవరైనా భాగం కావచ్చు. అలీబాబా డెన్‌లో దొంగలను కాల్చేయవచ్చు. భారతీయ డైనోసార్ అయిన రాజాసారస్ నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. మేజిక్ రంగుల రాట్నంలో తిరగవచ్చు. సరస్సులో కనిపించే జీవాలతో ఆడుకోవచ్చు నీటి తుపాకులతో మీ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కాల్చవచ్చు. ఇలా మిమ్మల్ని అబ్బురపరిచే ఎన్నెన్నో ఆటలు, నేపథ్యాల సమాహారమే ఈ నోవోటెల్ ఇమేజికా. కల్పిత సముద్రాల్లో అట్టడుగు ప్రాంతాల్లోకి డ్రైవ్ చేసి, డార్క్ ప్రిన్స్ రహస్యాలను ఛేదించవచ్చు. గోల్డ్ రష్, నైట్రో, స్క్రీమ్ మెషీన్, డీప్ స్పేస్, డేర్ 2 డ్రాప్ వంటివి మిమ్మల్ని గుక్క తిప్పుకోనీకుండా ఉత్కంఠతలూగిస్తాయి. ఈ పార్కుల్లో వినోదం, నవ్వులు, సాహసం, విందు, షాపింగ్, ఆతి?థ్యం అన్నీ ఉన్న అద్భుత మైన విడిది ప్రాంతమిది. ఇమేజికా, ఆక్వామేజికాల్లో ప్రవేశానికి టికెట్ ధరలు వరుసగా రూ. 1599, 899. సెలవు విడిదిని, నేపథ్య పార్కులను భారత దేశంలో తిరిగి నిర్వచించే స్థాయిలో ఎదుగుతున్న ఈ పార్కు మీ కుటుంభానికి అత్యధిక వినోదాన్ని తప్పనిసరిగా అందిస్తుంది.



# గురితప్పిన కత్తి



**విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు.. తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని తల్లితో కలిసి వెళ్తూ, దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. ఆ యువతిని కాపాడినందుకు ఆమె తండ్రి ఇచ్చే బహుమానాన్ని నిగమశర్మ అనే బ్రాహ్మణునికి వచ్చేలా చేశాడు. ఆ తర్వాత, రత్నకూట నగరానికి చేరుకున్నాడు. అక్కడ రాజు ఇవ్వజూపిన బంగారానికి ఆశపడి, దేవభట్టు అనే బ్రాహ్మణ దంపతులు తమ కుమారుణ్నే బలివ్వబోయారు."అన్నా! చూశావా ఈ దారుణం. నా తండ్రి చివరికి నన్ను బలివ్వడానికి సిద్ధపడ్డాడు" అన్నాడు గుణసాగరుడు గోలుగోలున ఏడుస్తూ. విజయభాస్కరుడు అతణ్ని ఓదార్చాడు. దేవభట్టు ముందుకు వెళ్లి.. "అయ్యవారూ! నేను మీ కుమారునికి అభయమిచ్చాను. అతనికి బదులుగా నన్ను రాజుగారి దగ్గరికి తీసుకు వెళ్లండి. మీ కుమారుడినని చెప్పండి. నన్ను బలి ఇచ్చి, ఆ బంగారు విగ్రహాన్ని పొందండి" అన్నాడు.దేవభట్టుకు ఆశ్చర్యం, ఆనందం ముప్పిరిగొన్నాయి. అతడి భార్య ఈ పనికి ముందు ఒప్పుకోలేదు. కానీ, విజయభాస్కరుని పట్టుదల వల్ల ఆమెకూడా సరేనన్నది.**

చివరిలో విజయభాస్కరుడు ఒక షరతు పెట్టాడు. దానిప్రకారం.. 'రాబోయే బహుమతిలో సగభాగం గుణసాగరునికి ఇవ్వాలి. అతణ్ని కూడా మిగిలిన పిల్లలతో సమానంగా చూడాలి'. అందుకు దేవభట్టు దంపతులు ఒప్పుకొన్నారు. ఆ మరునాడు తల్లికి తెలియకుండా దేవభట్టు దంపతుల వెంట వెళ్లాడు విజయభాస్కరుడు. వాళ్లు ముగ్గురినీ తీసుకుని మర్రిచెట్టు వద్దకు వెళ్లాడు చంద్రావలోకుడు. అక్కడ విజయభాస్కరుణ్ని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లూ చేతులను దేవభట్టు దంపతులు పట్టుకున్నారు. మరోక్షణంలో కత్తివేటు పడబోతున్నదనగా.. "ఆగు" అన్న అరుపు వినిపించింది. అప్పుడు ఆ బ్రహ్మరాక్షసుడు.. "రాజా! చూశావా.. ఆ దంపతులిద్దరి కన్నుల్లో చుక్కనీరు లేదు. పైగా వాళ్ల ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. నాకేదో అనుమానంగా ఉంది. ఈ కుర్రాడు వాళ్ల కొడుకేనా? సరిగ్గా కనుక్కో" అన్నాడు హుంకరిస్తూ. చంద్రావలోకుడు కత్తి ఝుళిపించాడు. దేవభట్టు దంపతులు గడగడ వణికిపోయారు. అప్పుడు విజయభాస్కరుడు కల్పించుకుని.. "అయ్యా! నన్ను కొడుకుగా భావించమని నేనే వాళ్లతో చెప్పాను. నేను స్వచ్ఛందంగానే బలి కావడానికి వచ్చాను. ఇందులో వారి తప్పేమీ లేదు" అని చెప్పాడు. "బలి కావడానికి స్వచ్ఛందంగా వచ్చావా? ఎవడవురా నువ్వు" అన్నాడు బ్రహ్మరాక్షసుడు విస్తుపోతూ. "నేను విక్రమార్క మహారాజుగారి మనవడిని. నాపేరు విజయభాస్కరుడు" చెప్పాడతను.

ఆ మాటలు వింటూనే బ్రహ్మరాక్షసుడు కూర్చున్న చోటునుంచి గబుక్కున లేచాడు. విజయభాస్కరుని ముందు సాగిలపడ్డాడు.

"దేవా! బేతాళుడు మా ఏలిక. ఆయనకు ప్రభువు విక్రమార్కులవారు. వారి మనుమలంటే.. మీరు మాకు పూజనీయులు. నా తప్పిదాన్ని మన్నించండి. ఈ చంద్రావలోకుడి వల్లే నాకు మీ దర్శనం కలిగింది. ప్రభూ! నాకు మీ పాదస్పర్శను అనుగ్రహించండి. దానివల్ల శాపవిమోచనం పొందుతాను" అని వేడుకున్నాడు. విజయభాస్కరుని పాదాలను తాకగానే బ్రహ్మరాక్షసుడు తేజోరూపాన్ని ధరించి, అక్కడినుంచి వెళ్లిపోయాడు.

అప్పుడు చంద్రావలోకుణ్ని ఉద్దేశించి.. "రాజా! మీరు చెప్పిన ప్రకారం ఆ బంగారు విగ్రహాన్ని ఈ దంపతులకు ఇప్పించండి" అన్నాడు భాస్కరుడు. చంద్రావలోకుడు ఆనందంగా అంగీకరించాడు.

"కుమారా! నువ్వు మాకు మహోపకారం చేశావు. నాతోపాటు నా రాజ్యానికి వస్తే నిన్ను సోదరునిలా చూసుకుంటాను" అన్నాడు.

కానీ, ఆ ప్రతిపాదనకు విజయభాస్కరుడు అంగీకరించలేదు. దేవభట్టు ఇంటికి వెళ్లి, తన తల్లిని తీసుకుని ఆ రాజ్యంనుంచి నిష్క్రమించాడు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత శోభావతి అనే పట్టణానికి చేరుకున్నాడు.

ఆ పట్టణాన్ని ఏలే యశస్కరుడు సహృదయుడు అని తెలుసుకుని, ఒకనాడు కొలువు కూటానికి వెళ్లాడు విజయభాస్కరుడు. అతని రూపురేఖలను గమనించిన ఆ రాజు.. "కుమారా! ఎవరు నువ్వు? నీది ఏ దేశం? నీ తల్లిదండ్రులెవ్వరు? ఏపని మీద ఇక్కడికి వచ్చావు?" అని ఔదార్యంతో ప్రశ్నించాడు.

అందుకు సమాధానంగా..

"నా పేరు విజయభాస్కరుడు. నేను క్షత్రియుణ్ని. ఒక కారణం చేత తండ్రికి దూరమై, నా తల్లితో కలిసి ఈ పట్టణానికి వచ్చాను. ప్రస్తుతం ఉద్యోగం కోరి మీ కొలువుకు వచ్చాను. నెలకు నూరు వరహాలు వేతనంగా ఇచ్చి, నీచపు పనులకు వినియోగించకుండా ఉంటే మీ కొలువులో ఉండగలను" అని విజయభాస్కరుడు చెప్పాడు.

"సరే.. నువ్వు కోరినంత వేతనం ఇస్తాను. నీకేం ఉద్యోగం ఇవ్వాలో తరువాత ఆలోచిద్దాం" అని అప్పటికి యశస్కరుడు కొలువు చాలించాడు.

ఆనాటినుంచి రాజోద్యోగులకు ఉచితమైన వేషాన్ని ధరించి, ప్రతిరోజూ కొలువుకు వెళ్లేవాడు విజయభాస్కరుడు. అతనికి ఏ పనీ చెప్పకుండా తన ఎదురుగా కూర్చోబెట్టుకునేవాడు యశస్కరుడు.

అలా కొంతకాలం గమనించిన తరువాత, విజయభాస్కరుని గుణశీలాలను గురించి యశస్కరుడు ఒక అంచనాకు వచ్చాడు. అంతఃపుర రక్షణాధికారిగా నియమిస్తూ ప్రకటన పత్రాన్నిచ్చాడు. విజయభాస్కరుడు బాధ్యతలు చేపట్టాడు. ఆనాటినుంచి అంతఃపురంలో భద్రత కట్టుదిట్టం అయింది. కొద్దిరోజులు అంతా బాగానే గడిచింది.

యశస్కరునికి ముగ్గురు రాణులు ఉన్నారు. మూడురోజులకు ఒకరి వద్ద చొప్పున రాజు తన భార్యలతో గడుపుతుంటాడు. విజయభాస్కరుని రాక తరువాత అంతఃపురంలో పోతుటీగకు కూడా ప్రవేశం లేకుండా పోయింది. స్త్రీలకు సైతం రాకపోకలు సాగించాలంటే అనుమతి తప్పనిసరి అయింది.

యశస్కరుని చిన్నభార్య పేరు మంజువాణి. ఆమెకు సుముఖుడనే మంత్రితో సంబంధం ఉండేది. భర్త తన వద్దకు రానిరోజుల్లో సుముఖుణ్ని రహస్యంగా తనవద్దకు రప్పించుకునేది. కానీ, విజయభాస్కరుని వల్ల మంజువాణి ప్రేమ కలాపాలకు ఆటంకం ఏర్పడింది.దాంతో ఒకరోజు సుముఖుడు స్త్రీవేషం ధరించి, కొన్ని నకిలీ పత్రాలు తయారుచేసి.. అతికష్టం మీద మంజువాణి వద్దకు వెళ్లాడు. తెల్లవారుజామున మళ్లీ స్త్రీవేషంలోనే తిరిగి బయటికి వెళ్లడానికి ప్రయత్నించబోతే.. "తెల్లవారే వరకు బయటికి వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదు" అని విజయభాస్కరుడు అడ్డుకున్నాడు.

అప్పుడు మంజువాణి కలగచేసుకోవాల్సి వచ్చింది. స్వయంగా తానే విజయభాస్కరుడు ఉండేచోటుకు తరలివచ్చి, మంత్రిని ఎలాగో బయటికి పంపగలిగింది. కానీ, విజయభాస్కరుడి రూపలావణ్యాలను చూసేసరికి ఆమెకు కన్ను చెదిరిపోయింది. ఆ రోజంతా ఆమెకు మనసు మనసులో లేదు. రాత్రివేళ పనేమీ లేకపోయినా విజయభాస్కరుడు ఉన్నచోటుకు వెళ్లి, ఏదో ఒకటి కల్పించుకుని మాట్లాడటం మొదలుపెట్టింది. రెండర్థాలు వచ్చే మాటలతో అతణ్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించింది. కానీ, అనుభవ లేమితో విజయభాస్కరుడు ఆమె చెప్పేది సరిగా అర్థం చేసుకోలేకపోయాడు.

"అతడికి ముల్లోకాలనూ మోహింప చేయగలిగిన సౌందర్యం ఇచ్చిన బ్రహ్మదేవుడు.. కాస్తంత రసికత్వాన్ని కూడా ఇచ్చి ఉంటే నాకీ పాట్లు లేకపోవును కదా!" అన్నది రాణి.. దాసిముందు గోడు వెళ్లబోసుకుంటూ.

"మాటలతో లాభం లేనప్పుడు క్రియలోకి దిగడమే!" అని సలహా చెప్పింది దాసి.ఆమె సలహాను అనుసరించి మరునాటి రాత్రి, విజయభాస్కరుడు కత్తి చేతబట్టుకుని పహరా కాస్తుండగా వెనుకమాటుగా వెళ్లి అతణ్ని కౌగిలించుకుంది మంజువాణి. విజయభాస్కరుడు అతిప్రయత్నం మీద ఆమె పట్టు విడిపించుకున్నాడు.

"ద్రోహురాలా! ఎంత పనిచేశావు? నిన్నేం చేసినా పాపం లేదు" అంటూ కత్తి ఎత్తి.. చంపడానికి చేతులురాక దాన్నక్కడే పడేసి విసవిసా వెళ్లిపోయాడు.

కామం తీరకపోతే క్రోధం ఆవేశిస్తుంది. అటువంటి క్రోధం మానవుణ్ని మూఢుణ్ని చేస్తుంది. మంజువాణి అనాలోచితంగానే కిందపడ్డ కత్తిని చేతిలోకి తీసుకుంది. వెళ్లిపోతున్న విజయభాస్కరునిపైకి విసిరింది.

ఆమె దురదృష్టం.. కత్తి గురి తప్పింది. వెనుకవాటున కత్తి వస్తున్నదని గమనించని విజయభాస్కరుడు ముందుకు వెళ్లిపోయాడు. మంజువాణి మందిరంలో దూరడానికి అక్కడే కాచుకుని కూర్చున్న సుముఖుడి గుండెల్లో దిగింది ఆ కత్తి. ఆ దృశ్యం చూసి, మంజువాణి మ్రాన్పడిపోయింది. ఆమె దాసి రంగప్రవేశం చేసి.. మంత్రి సుముఖుని మృతదేహాన్ని ఎత్తి కందకంలో పడదోసింది. ఆ తతంగమంతా పూర్తయ్యేసరికి తెల్లవారింది.

అప్పుడు యశస్కరుని వద్దకు వెళ్లి..

"మహారాజా! విజయభాస్కరుడు చేసిన దుష్కృత్యం చూశారా? మహారాణిగారిపై అత్యాచారం చేయబోయాడు. మాకేం చేయాలో తోచక, మంత్రి సుముఖులవారికి కబురు చేశాం. అతగాడు ఆయనతో ఘర్షణ పడుతున్నాడు. ఏం చేస్తాడో ఏమో.. మీరే కాపాడాలి" అన్నది దాసి.

యశస్కరుడు పరుగు పరుగున వచ్చాడు. అక్కడ ఎవరూ లేరు. ఇంతలో భటులు వచ్చి.. 'సుముఖుల వారి శవం కందకంలో తేలుతున్నది' అని వార్తను అందించారు. దాంతో కోపోద్రిక్తుడైన రాజు సూటిగా విజయభాస్కరుని ఇంటికి వెళ్లాడు. అప్పటికే తన తల్లితో కలిసి, ఆ రాజ్యం విడిచిపెట్టి పోవడానికి సిద్ధమవుతున్న భాస్కరుణ్ని బంధించాడు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టాడు. తన కళ్లముందే దాసి చెప్పిన సాక్ష్యాన్ని విన్న విజయభాస్కరుడు నిశ్చేష్టుడయ్యాడు.

"దీనికి నీ సమాధానం ఏమిటి? నువ్వు నేరం చేయలేదని నిరూపించుకోగలవా?" అన్నాడు యశస్కరుడు.

తను నిరపరాధినని నిరూపించే సాక్ష్యమేదీ లేదు. 'సుముఖుడు ఎలాగూ చనిపోయాడు. ఇకనుంచైనా మంజువాణి బుద్ధి తెచ్చుకుని తన ప్రవర్తన చక్కదిద్దుకుంటే అంతే చాలు!' అనుకున్నాడు విజయభాస్కరుడు. రాజు అడిగినదానికి సమాధానం చెప్పకుండా మౌనం దాల్చాడు. "ఇతడు మౌనంగా ఉండటాన్ని బట్టి నేరం చేసినట్లు తెలుస్తున్నది. ఈ తప్పునకు సరైన దండన ఉరిశిక్ష" అని తన అభిప్రాయం చెప్పాడు న్యాయ మంత్రి.

కానీ, యశస్కరునికి మనసు ఒప్పలేదు.

"ఇతడి ముఖంలో ఎక్కడా అపరాధభావం లేదు. నేరం చేసి ఉంటాడంటే అంగీకరించ లేకపోతున్నాను. ప్రత్యక్ష సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుని, ఇతడికి ద్వీపాంతరవాస శిక్ష విధిస్తున్నాను" అని తీర్పు చెప్పి, సింహాసనం నుంచి పైకి లేచాడు యశస్కరుడు. బంధితుడైన విజయభాస్కరుణ్ని భటులు సముద్రతీరానికి తీసుకుపోయి ఓడ ఎక్కించారు.

అన్నెంపున్నెం ఎరుగని తన కుమారునికి అంతటి శిక్షపడిందని తెలిసి చారుమతీదేవి కన్నీరు మున్నీరుగా విలపించసాగింది.

ఆ రాత్రికి యశస్కరునికి నిద్రపట్టలేదు. మారువేషం ధరించి పట్టణంలో తిరుగాడసాగాడు. ఒక ఇంటి అరుగుమీద కూర్చుని ఉండగా లోపలినుంచి వినిపించిన ఆ ఇంటివారి మాటలు అతణ్ని ఆలోచనలో పడేశాయి.

"ఆ పిల్లవాణ్ని శిక్షించడం అన్యాయం" అన్నది ఓ స్త్రీ గొంతు.

"అన్యాయం అంటావేమిటి? మహారాణినే చెరబట్టాలని ప్రయత్నించినవాణ్ని శిక్షించరా? రాజుగారింకా మంచివాడు కాబట్టి ఉరి తీయించలేదు" అన్నాడు భర్త.ద"ఆ మంజువాణికి సుముఖుడికి ఉన్న సంబంధం.. మీ మహారాజుకి తప్ప లోకానికంతటికీ తెలుసు. అర్ధరాత్రిపూట అత్యాచారం జరిగితే అంతఃపురంలో ఎవరూ లేనట్లు ఎక్కడో ఉన్న మంత్రిగారికి కబురు చేశారట. ఎక్కడన్నా విన్నామా ఈ విడ్డూరం?! మీకూ, మహారాజుకూ మతి లేకపోతే సరి. నాకే గనక న్యాయాధికారం ఇస్తే తేల్చి ఉండేదాన్ని వీళ్ల సంగతి" అన్నది భార్య. ..ఆ మాటలన్నీ జాగ్రత్తగా విన్న యశస్కరుడు తిరిగి అంతఃపురానికి వచ్చాడు. మరునాడు తెల్లవారుతూనే ఆ భార్యాభర్తలను, విజయభాస్కరుని పొరుగువారిని కూడా కొలువుకూటానికి రప్పించాడు.

ముందుగా పొరుగువారిని ప్రశ్నించి, విజయభాస్కరుని ప్రవర్తన గురించి తెలుసుకున్నారు. వాళ్లంతా ముక్తకంఠంతో అతడు సత్యసంధుడని, ఏ మచ్చలేని గుణశీలాలు కలవాడని చెప్పారు.ఆ తరువాత గతరాత్రి తనకు జ్ఞానోదయం కలిగించిన స్త్రీమూర్తికి నమస్కరించి.. "తల్లీ! నేను న్యాయం చేయలేని అసమర్థుడినయ్యాను. దయచేసి ఈ సమస్య తీర్చు. నీకు అన్ని అధికారాలూ అప్పగిస్తున్నాను" అన్నాడు.ఆమె ముందుగా తబ్బిబ్బు పడ్డా, రాజు ప్రోత్సాహంతో కార్యరంగంలోకి దూకింది. మంజువాణి మందిరంలో శోధించి, సుముఖుడు ఆమెకు రాసిన ప్రేమలేఖలు వెలికి తీసింది. ఆ తరువాత దాసీలను విడివిడిగా ప్రశ్నించి.. వారి సాక్ష్యాలన్నీ ఒకదానికొకటి పొంతన లేవని తేల్చింది. దాంతో యశస్కరుడు హతాశుడైపోయాడు. ద్వీపాంతరానికి పంపిన ఓడను హుటాహుటిన వెనక్కి పిలిపించండని ఆజ్ఞలు జారీ చేశాడు. కానీ, అప్పటికే పరిస్థితి చేయిజారిపోయింది.

## ఎవ్వల కర్మ ఆల్లదే.. అత్యాశకు పోయి బిచ్చపాయినెకు
## బదులు ముక్కు, శెవులు కోయించుకున్న మంత్రి



ఒక రాజ్యానికి రాజు, మంత్రి ఉండెటోల్లు. ఇద్దరు మంచోల్లే! కాకుంటే.. మంత్రే జర ఆశపోతు. పైస అత్తందంటే.. పానం బోయినా వాయె గానీ పైస గావాలనెటోడు. ఆల్ల రాజ్యంలనే ఒక బిచ్చపాయినె ఉంటుండే. చిన్నప్పుడే ఆని అవ్వ – అయ్య సచ్చిపేయిండ్లు. ఎన్క ముంగట ఎవ్వలు లేకపోయెటాల్లకు.. ఆల్లనీల్లను అడుక్కుంట బతుకుతుండె. పొద్దుగాల లేవంగనే.. ఇల్లిల్లు తిరుక్కుంట, గంట గొట్టుకుంట అడుక్కుంటుండె. ఇక ఆ రాజ్యానికి రాజు.. కవులు, పండితులు, ఆల్లు ఈల్లు ఎవ్వల్లచ్చినా.. ఉత్తి చేతులతోని వంపెటోడు గాదు. గీ ముచ్చట ఎరుకైన ఆ బిచ్చపాయినె ఎట్లనన్న రాజుతానికి వోయి దానం బట్టాలెనని అనుకున్నడు. పొద్దుగాలనే రాజు తానికి వోయి, గనగన గంట గొట్టిండు. "దానం బట్టనీకి ఎవలో అచ్చిండ్లు. ఆల్లను తోల్క రా!" అంట సిపాయికి జెప్పిండు రాజు. ఆన్ని రాజు తానికి దోల్కవోయిండు సిపాయి. అయితే.. బిచ్చపాయినెకు ఓ ఊతపదముంది. ఎవ్వలు దానం జేసినా.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అంటడు. రాజు తానగూడ గట్లనే అంట చెయ్యి జాపిండు. రాజుకు ఆని మాటలు కొత్తగ గొట్టినయి. బటులకు జెప్పి ఆనికి బొచ్చెనిండ పైసలిప్పిచ్చిండు. ఇదంత జూత్తున్న మంత్రికి ఎట్లనో అనిపిచ్చింది. 'ఉత్తి పుణ్యానికి బొచ్చెడు పైసలు దొబ్బుక వోయిండు! ఎట్లనన్న ఆయిన్ని పొతం బెట్టాలె!' అనుకున్నడు. ఆన్ని దగ్గరికి విల్సుకొని.. "రేపు మల్ల రా!" అంట జెప్పిండు. తెల్లారిగూడ రాజు తానికి అచ్చిండు బిచ్చపాయినె. ఆడు అచ్చేది దూరంకెల్లి జూశిన మంత్రి.. ఆన్ని దగ్గరికి విల్సుకున్నడు. "అరేయ్! నీ నోట్లెకెల్లి కంపు ఆసనత్తందట. నువ్వు రాజుగారి మొకం సూసుకుంట మాట్లాడకు" అంట జెప్పిండు. రాజు తానికి వేయినంక, ఈడు రాజు ఈపుకెల్లి మొకం బెట్టి.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అంట మొదలువెట్టిండు. ఎన్కకు తిర్గి మాట్లాడుట్ల రాజుకు కోపం నశాలానికి అంటింది. గదే ముచ్చట మంత్రితోని అన్నడు. మోక ఎప్పుడు దొర్కుతదా అని సూత్తున్న మంత్రి.. "అయ్యా! మీ నొట్లెకెల్లి కంపు ఆసనత్తందట. గందుకే ఈపు దిక్కు దిర్గి మాట్లాడుతుండు" అంట జెప్పిండు. ఆ మాటినంగనే ఆని మీద రాజుకు మస్తు కోపమచ్చింది. పాపమంట దానంజేత్తె.. పతీజంత తీశిండని, ఆనికి బుద్ధి జెప్పాల్నని అనుకున్నడు. ఆన్ని విలిశి.. 'ఈ కాయిదం దెచ్చినోల్ల ముక్కు, శెవులు కోయిండ్రి' అంట రాశి, మడ్తవెట్టి ఆనికి ఇచ్చిండు. "దీన్ని దీస్కవోయి తలారికియ్యి. నూరు ఎండి రూపాలిత్తడు" అంట జెప్పిండు రాజు.

ఇగ 'ఎప్పుడా !?' అని కాసుగ్గాసున్న మంత్రి.. ఆడు అవుతలికి రాంగనే ఆని తానికెల్లి కాయితం గుంజుకున్నడు. "చల్!" అంట ఆన్ని అవుతలికి ఎల్లగొట్టిండు. శేతులకచ్చిన కొత్తలు ఎటుగాకుంట వాయెనన్న బాధతోని.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అనుకుంట వేయిండు ఆ బిచ్చపాయినె. మన మంత్రి.. ఎంటనే కాయితం దీస్కోని తలారి తానికి వోయిండు. ఆ తలారాయినె కొత్తోడు. ఆ దినాన్నె కొలవుల జేరిండు.. ఆనికి మంత్రి ఎవలో దెల్వది. మంత్రి ఇచ్చిన కాయితం సదివి.. ఎంటనే ముక్కు, శెవులు గోసి శేతుల వెట్టిండు. లబోదిబో అనుకుంట మంత్రి నెత్తీనోరు గొట్టుకుంట మొత్తుకున్నడు. ఎప్పటి తీర్గనే తెల్లారి అడుక్కునేందుకు రాజు తానికి వోయిన బిచ్చపాయినె ముక్కు, శెవులు మంచిగుండె వరకు రాజు పరేశానైండు. అంతట్లకే ముక్కు, శెవులకు పట్టీలు గట్టుకొని అచ్చిన మంత్రిని సూడంగనె.. ముచ్చటంత అర్తమైంది. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అనుకుంట బిచ్చపాయినె రాజు ముంగట శెయ్యి జాపిండు. కతంత ఎరుకైన రాజు పకపక నవ్విండు.

# అమ్మే తొలి గురువు



పుస్తకాలనూ, మనుషులనూ, పరిసరాలనూ, జీవితాలనూ.. అన్నిటినీ, అందరినీ.. చదవడం మాకు నేర్పింది అమ్మే. అందుకే.. ఆమే మా తొలి గురువు. ఎవరి అమ్మ వాళ్లకు గొప్ప. అలాగే మా అమ్మలా ఏ తల్లీ ఉండదేమో అన్నంత గొప్ప.. మాకు మా అమ్మ!చిన్నప్పుడు మాకు ఆటల్లో (నే అనుకోండి) ఎవరితోనైనా చిన్నపాటి గొడవొస్తే.. వెంటనే కాకపోయినా, తరువాతైన అమ్మ దగ్గరికి పరిగెత్తి వెళ్లి చెప్పేవాళ్లం. ఫలానా శ్యామల ఇట్లా అన్నదని చెబితే.. అమ్మ ఎందుకనో వెంటనే స్పందించేది కాదు. పనంతా అయ్యాక.. "ఆఁ! ఇప్పుడు చెప్పు.. ఏమైంది?" అని అడిగేది. అప్పటికి మా కోపమో, బాధో సగం చల్లబడేది. మేం మళ్లీ.. 'శ్రీరాముని చరితమునూ తెలిపెదమమ్మా!' అన్నట్టుగా.. శ్యామల అన్న మాటలు చెప్పేవాళ్లం. అప్పుడు అమ్మ.. ప్రాసిక్యూషన్ లాయర్ లా.. "అసలు ఎక్కడ మొదలైందో చెప్పు! నువ్వు ఏమనకుండనే శ్యామల గట్లెందుకంటది? ముందు లొల్లి ఎట్ల పుట్టిందో చెప్పు!" అనడిగేది. మేం మొత్తం చెప్పాక.. మా తప్పయితే.. "గదే మరి, గట్ల చెప్పు! నువ్వన్న మాట మొదలే చెప్పవేంది? నువ్వు అట్ల అంటె.. గా పిల్ల గిట్లన్నది. నువ్వు అట్ల మాట్లాడుడు తప్పు గాదా! రేపు బడికి పోయినంక శ్యామలతోని చెప్పు.. 'నాదే తప్పయింది' అని సరేనా?" అనేది. ఒకవేళ అవతలి వాళ్లది తప్పయితే.. "సరేలే! నీదేం తప్పు లేదు. ఆ పిల్లకు అట్ల ఎందుకు అనిపించిందో! ఎందుకు అన్నదో! ఇగ ఆ సంగతి ఒదిలిపెట్టు. అట్లని మాటలు గిన బంజేసేవు.. అదింకా తప్పు!" అని చెప్పేది. మాకు శత్రువులే లేరు. ఎవరినైనా కలుపుకొని పోవడమే తప్ప.. గొడవ పెట్టుకోవడం, మాటలు మానేయడం మాకు తెలియదంటే.. అది అమ్మ పెంపకంలోని గొప్పదనమే! అమ్మ మాకు రకరకాల కథలు చెప్పేది. జంతువుల కథలు, రాజుల కథలు, దేశభక్తి కథలు, నీతి కథలు.. ఇలా ఎన్ని చెప్పినా, అందులో మాకు ఉపయోగపడే ఏదో ఒక విషయం తప్పకుండా ఉండేది. అలా లేని మూసకథలు అసలు చెప్పేదే కాదు. మా పిల్లలను కూడా కథలు చెప్పింది అమ్మ. సహజంగా అమ్మకు హాస్యం ఇష్టం. అక్బర్ బీర్బల్, తెనాలి రామకృష్ణ, మౌల్వీ నసీరుద్దీన్ కథలు బాగా చెప్పేది. ప్రతి మామూలు సందర్భంలోంచి ఎంతో కొంత హాస్యం వెతుకుతుంది. ఏ విషయమైనా ఆమె చెప్పే విధానంలోనే నవ్వు వస్తుంది. ఒకసారి మా ఇంటికి బాగా రాత్రయ్యాక బంధువులొచ్చారు. అన్నం అయితే వండుతారు గానీ.. పల్లెటూర్లో అప్పటికప్పుడు కూరలేముంటాయి? ఆపద్బంధువుల్లాగా వడియాలు, మామిడి వరుగులు, చల్ల మిరపకాయలు, చిట్లపొడి, కందిపొడి, ఊరగాయలు ఇలాంటి సందర్భాల్లో పనికి వచ్చేవి. ఉన్న కూరలు మగవాళ్లకు వేసి.. అదనంగా చింతకాయ పచ్చడి వడ్డించింది అమ్మ. వెంటనే అందులో పెద్దాయన.. "ఆహాఁ! గింత రాత్రి అయినా ఎంతమంచి భోజనం పెట్టినవే శకుంతలా! నీచేత ఏది చేసినా అమృతం! గీ చింతకాయ తొక్కు ఇంట్ల ఉంటె ఏ రంది ఉండది. కన్నతల్లి ఉన్నట్టె!" అన్నాడు లొట్టలేసుకుని తింటూ. "అట్లనే గీ కన్నతండ్రిని గూడ తిని చెప్పండి, బాగున్నదో లేదో!" అంటూ మామిడికాయ నిలువ పచ్చడిని కంచంలో వేసింది అమ్మ. కొంచెం సేపటికి ముసలాయనకు విషయం అర్థమై పకాలించి నవ్వాడు. "ఏమి జోకు ఏసినవే మనుమరాలా! పోతన వంశస్తురాలివైతివి. నీక్కూడా కవిహృదయం ఉన్నది" అని అమ్మను మెచ్చుకున్నాడు. ఎవరింటికీ.. వాళ్లు పిలవకుండా భోజనాల సమయంలో వెళ్లొద్దని అమ్మ చెప్పేది. ఎందుకంటే వాళ్లు మనల్ని తినమనకుండా ఉండలేరు. ఒకవేళ అంటే గనక.. అందుకు సరిపడా భోజనం ఉండకపోతే వాళ్లను ఇబ్బంది పెట్టినవాళ్లం అవుతాం! అదే మనింట్లో మనం ఏది తింటున్నా.. ఆ సమయంలో ఎవరైనా వస్తే, వాళ్లకు ఇవ్వకుండా తినొద్దని ఇప్పటికీ చెబుతుంది. మేం ఎవ్వరితోనూ ఒక్కమాట కూడా అనిపించుకోకుండా ఉండాలని అమ్మ కోరిక. చిన్నప్పుడు ఏ ఊరెళ్లినా, బయల్దేరే ముందే..'అక్కడ పిచ్చి వేషాలు వెయ్యం! ఎవ్వరితోనూ లొల్లి పెట్టుకోం! ఏది పెడితే అదే తింటం! గిదే కావాల్నని సతాయించం! పెద్దోళ్లు మాట్లాడుకుంటుంటె అక్కడ ఉండం!' ఇలాంటి ఎన్నో వాగ్దానాలు మా చేత చేయించేది. మేం ఆ లక్ష్మణ రేఖ కొంచెం దాటినా.. అమ్మ చూపులకే భయం వేసి సర్దుకునేవాళ్లం.'మన పిల్లల తప్పులు మనం తెలుసుకుని మందలించి, బుజ్జగించి, తెలియజెప్పి సరిచేయాలి. పిల్లల్ని ఏమీ అనొద్దు అనుకుంటే.. భవిష్యత్తులో లోకం వాళ్లను ఏదైనా అంటుంటే, అప్పుడు మనం చూస్తూ ఉండాల్సి వస్తుంది' అనేది అమ్మచెప్పే సూత్రం. మనవళ్లపైనా, మనవరాలిపైనా ఎంతప్రేమ చూపుతుందో.. అంతగానూ వాళ్లమీద జోకులేసి నవ్వడానికి అమ్మవెనుకాడదు. అమ్మకు జ్ఞాపకశక్తి చాలా ఎక్కువ! ఇప్పటికీ తొంభై ఏళ్ల వయసులో కనీసం ఎనభై అయిదేళ్ల కిందటి సంగతులు, వ్యక్తుల పేర్లు, ఊర్ల పేర్లు సహా చెబుతుంది. మాన్యులనుంచి సామాన్యులవరకు.. అందరూ, అన్నీ ఆమెకు గుర్తే! అమ్మకు చెట్లంటే ప్రాణం. నీళ్లు చేది పోసి మరీ ఎన్ని చెట్లను పెంచిందో! పుట్టిన పదిహేను రోజులకే తల్లిని పోగొట్టుకున్న అమ్మ.. తండ్రి ప్రేమకూ నోచుకోలేదు. కానీ, తన ప్రేమను నిండుగా, మెండుగా మాకందించింది.